VOL III.
No. 1.

4TH MARCH, 1966
(FRIDAY)
13TH PHALGUN, 1887 S. E.

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

## CONTENTS

| | Pages |
|---|---|
| ORAL ANSWERS TO QUESTIONS .. .. .. | 1—30 |
| SHORT-NOTICE QUESTIONS AND ANSWERS .. | 30—34 |
| WRITTEN ANSWERS TO QUESTIONS .. .. | 34—38 |
| BUSINESS OF THE HOUSE .. .. .. | 38 |
| ANNOUNCEMENT: | |
| *re*: Sri G. C. Venkanna Joining Congress Party .. | 38 |
| CALLING ATTENTION TO A MATTER OF URGENT PUBLIC IMPORTANCE : | |
| *re*: Misappropriation by the Officer-in-charge of the Fertilizer Depot at Tenali .. .. .. | 39—40 |
| GOVERNMENT RESOLUTIONS: | |
| *re*: Election of a Member to the Zonal Railway Users' Consultative Committee of the Southern Railway from 1-4-1965 to 31-3-1968.. .. .. | 40—42 |
| *re*: Election of a Member to the Zonal Railway Users' Consultative Committee of Central Railway from 1-4-1966 to 31-3-1968 .. .. .. | 42 |
| *re*: Election of a Member to the Zonal Railway Users' Consultative Committee of South-Eastern Railway from 1-4-1966 to 31-3-1968 .. .. .. | 42—44 |
| MOTIONS UNDER RULE 265 OF THE ASSEMBLY RULES: | |
| Leave of Absence to Sri P. V. G. Raju, Minister .. | 44—45 |
| Leave of Absence to Sri P. Sundarayya, M.L.A., and eighteen other M.L.A's. under detention .. | 45—46 |
| BUSINESS OF THE HOUSE .. .. | 46 |
| POINT OF INFORMATION: | |
| *re*: Sri A. P. Vajravelu Chetti, M.L.A. | 47 |
| ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR THE YEAR 1966-67 (General Discussion)—Concluded. .. | 47—104 |

PRINTED BY THE DIRECTOR OF PRINTING AND STATIONERY
AT THE GOVERNMENT SECRETARIAT PRESS
HYDERABAD, ANDHRA PRADESH
1967

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## *OFFICIAL REPORT*

---

*Twenty-Seventh day of the Sixth Session of the Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

### Friday, the 4th March 1966

The House met at Half-past Eight of the Clock.

(MR. DEPUTY SPEAKER IN THE CHAIR)

## ORAL ANSWERS TO QUESTIONS

ASSIGNMENT OF LAND IN UNRESERVED FORESTS

**602—**

* 1145 *Q.—Sri D. Kondala Rao (Put by Sri S. Vemayya) (Buchireddipalem)*.—Will the hon. Minister for Revenue be pleased to state:

(a) whether the Government are contemplating to assign lands in unreserved forests at Chintapalli Agency, Visakhapatnam district to the landless poor tribals; and

(b) if so, when?

*The Minister for Revenue (Sri N. Ramachandra Reddy)*.—

(a) No, Sir.

(b) Does not arise.

శ్రీ యస్. వేమయ్య :—అసలు అక్కడవున్న విస్తీర్ణం ఎంత; ఆలోచనలో లేకపోతే లేకపోయింది. అక్కడ సాగుకులాయకీ అయిన భూమి ఏమైనా వున్నదా; వుంటే దానిని ఇవ్వడానికి ప్రయత్నం చేసా రా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—లాండ్ కాలనైజేషన్ స్కీము ఒకటి వున్నది. అక్కడ మొదలు పెట్టాలని సబు-కలెక్టరు పంపించాడు. జువ్వగూడెం విలేజిలో, అక్కడ లాండ్ కాలనైజేషన్ స్కీము ఏర్పాటుచేసి, కో-ఆపరేటివ్ ఫార్మింగ్ పెడితే బాగుంటుందని రికమెండ్ చేశారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :—లాండ్‌లెస్‌పూర్ అయిన ట్రైబల్ పీపుల్‌కు ఇవ్వాలనే విషయమై ప్రశ్న. వారికి గాకుండా ఇప్పుడు ఈ కాలనైజేషన్ స్కీము బౌట్ సైడర్సుకు సంబంధించి ఏర్పాటు చేయాలనా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—వారికే.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అయితే 'నా' అని ఎందుకు చెబుతున్నారు ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—ఇండివిడ్యువల్స్‌కు గాకుండా, కో-ఆపరేటివ్ లెవెల్‌లో ఏర్పాటు చేయాలని అర్థం.

శ్రీ పి. రాజగోపాలనాయుడు (తవనంపల్లి) :—ఇండివిడ్యువల్స్‌కు ఇవ్వడానికి ఎందుకు అంగీకరించడం లేదు ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—కో-ఆపరేటివ్‌గా చేసుకుంటే ఎక్కువ ప్రతిఫలం వస్తుందని; గవర్నమెంటు ఎయిడ్ ఇవ్వడానికి కూడా అవకాశం వుంటుందని, తద్వారా కో-ఆపరేటివ్ ఫార్మింగ్‌ను ఎంకరేజు చేయాలని.

శ్రీ పి. రాజగోపాలనాయుడు :—ఇండివిడ్యువల్‌గా వారికి పట్టాలు ఇచ్చి, కో-ఆపరేటివ్ ఫార్మింగ్‌కు కావలసిన అగ్రికల్చరల్ ఇంప్లిమెంట్సు గనుక ఇస్తే వారు ఆవిధంగా వ్యవసాయం చేసుకోవచ్చుగదా.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—ఇండివిడ్యువల్‌గా పట్టాలు ఇచ్చిన తర్వాత, అంతా కలిసి చేసుకోవడం సాధ్యంకాదు.

శ్రీ పి. సుబ్బయ్య (యర్రగొండపాలెం) :—ఈ కో-ఆపరేటివ్స్ ఏర్పాటు చేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఎప్పటినుండి వున్నది? ఇప్పుడది ఏ స్టేజిలో వుంది ?

*Sri N. Ramachandra Reddy.*—It seems the Joint Collector has submitted a report to the Collector after an on-the-spot inspection.

శ్రీ టి.కె.ఆర్.శర్మ (కర్నూలు) :—దాని ఎక్స్టెంట్ ఎంత; అది ఎన్ని ఫామిలీస్‌ను కవర్ చేస్తుంది; ఆ డిటెయిల్స్ చెబుతారా ?

*Sri N. Ramachandra Reddy.*—Details are not available, Sir. Any way, I shall call for fresh details.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అసలు ప్రశ్నకు గాలిలో జవాబుచెప్పి, డెఫినిట్‌గా అడిగేటప్పటికి మళ్ళీ ఇన్‌ఫర్‌మేషన్ తెప్పిస్తాం అంటే ఎట్లా ? ఏరియా కొంతవుంది. అన్నారు; కో-ఆపరేటివ్ ఫార్మింగ్ ఏర్పాటు చేయబోతున్నా మన్నారు; ఎంత ఏరియావుంది ? ఏమి చేయబోతున్నారు ? అని అడిగేటప్పటికి మళ్ళీ ఇన్‌ఫర్ మేషన్ తెప్పిస్తామంటే మేమీ ప్రశ్న ఇప్పుడు వేసినందువలన లాభమేమిటి?

మీరు మాత్రం ఈ విషయంలో మాకు హెల్పు చేయకపోతే మేము చాలా హెల్ప్ లెస్ పొజిషన్‌లో పడిపోతాం, అధ్యక్షా.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—లాండ్ కాలనైజేషన్ స్కీము అక్కడ పెట్టాలని, కోఆపరేటివ్ ఫార్మింగ్ ఏర్పాటు చేయాలని, సబుకలెక్టర్ ప్రపోజల్ పెట్టాడు. దానిపై కలెక్టరు వ్రాశాడు— అక్కడ జాయింట్ కలెక్టర్ స్పాట్ ఇనస్పెక్షన్ జరిపి రిపోర్టు వ్రాయాలి అన్నారు. అవి తప్ప వేరే డిటెయిల్స్ లేవు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—సబు కలెక్టరు ప్రపోజల్ పంపాడు; జాయింట్ కలెక్టర్ చూచి వచ్చాడు. చూచివచ్చిన తరువాత తన రిపోర్టులో ఎన్ని ఎకరాలు అక్కడ వున్నవని చెప్పాడు ? అది ఎన్ని ఫామిలీస్‌కు సరిపోతుందని చెప్పాడు ? ఆ వివరాలేమీ లేకుండా రిపోర్టు వుంటుందా ? అంటే వారు ఆ రిపోర్టు చదవలేదన్నమాట.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—కలెక్టరుకు వచ్చి వుండవచ్చును. ఇక్కడికి పంపించకపోవడం It is an omission on the part of the Sub-Collector. He has not submitted details.

శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం) :—అసలు ఇక్కడ ఎంతమందికి సంబంధించి లాండ్ కాలనైజేషన్ స్కీమును ఏర్పాటు చేస్తారు; ఆ భూమి ఎంత; ఆ వివరాలేమైనా వున్నాయా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—అదే చెబుతున్నాను. It is an omission.

శ్రీ ఎన్. మోహనరావు (ఘన్‌పూర్) —చాలాచోట్ల ఇట్లా జరుగుతున్నది. వరంగల్లు ప్రాంతంలోని నరసంపేటలో వడ్డివాళ్ళకు ఇటువంటి కోఆపరేటివ్ ఫార్మింగు కొరకుగాను ఒక కాలనీ ఇచ్చారు. వారికి ఎంత సహాయం చేసినప్పటికీ, వారు ఫంక్షన్ చేయలేక పోతున్నారని డిస్ట్రిక్టు అధికార్లు చెబుతున్నారు. అందువలన, వ్యక్తులకు పట్టాలు ఇచ్చే ధోరణిలో ఎందుకు ఆలోచించ కూడదు ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—అసలీ కోఆపరేటివ్ ఫార్మింగ్‌కే స్వస్తి చెప్పమంటారా ?

శ్రీ ఎన్. మోహనరావు :—పేదల విషయంలో.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—అది ఒకచోట ఫెయిల్ అయితే కావచ్చు. అన్నిచోట్ల ఫెయిల్ అవుతుందను కోవడం న్యాయంకాదు.

శ్రీ ఎస్. వేమయ్య :—కలెక్టివ్ ఫార్మింగ్‌గాని, జాయింట్ ఫార్మింగ్‌గాని దీనికి స్వస్తి చెప్పాలని ఈమధ్య గవర్నమెంటు ఒక డెసిషన్ తీసుకున్నట్లుగా తెలుస్తున్నది. అది నిజమేనా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—నాకు తెలియదు. అది సెంట్రల్ గవర్నమెంటో, స్టేట్ గవర్నమెంటో దానిని వెరిఫై చేయాలి. I have to verify again

GRANTING OF PATTAS TO FOREST LAND

**603—**

* 1107 Q.—*Sri A. Ramachandra Reddy* [*Put by Sri Vanka Satyanarayana (Penugonda)*].—Will the hon. Minister for Revenue be pleased to state:

(a) whether it is a fact that the survey numbers 720 and 721 of forest land at Gonaboyanapalli village, Devarakonda taluk, Nalgonda district have been converted into wet lands and have been cultivated with the Dindi project water from 1954.

(*b*) whether it is a fact that the ryots who are cultivating the said lands have been applying for pattas from the year 1952 in the Tahsil Office, Devarakonda;

(c) the reason why pattas have not been issued to the landless lambadies cultivating the same though it has been mentioned in Government records that the survey numbers 720 and 721 have been under their cultivation from 1949;

(*d*) when the pattas will be issued; and

(e) whether it is a fact that steps are being taken from 1st July 1965 to evict them from the lands with the help of the chowkidars and two armed police?

*Sri N. Ramachandra Reddy*.—(a) S. No. 721 is a patta land belonging to Sri Chakravartula Raghunathachary. S. No. 720 measuring 1732-16 acres is reserved forest area, out of which an area of 89-30 acres is being encroached upon since 1949 by lambadies and some other people. The encroachers are cultivating the lands by taking water from Dindi project unauthorisedly but the area encroached has not yet been converted into wet by the land record branch.

(*b*) No, Sir.

(c) As S. No. 720 is forest area the Revenue Department is not competent to grant pattas unless the said area is disreserved by the Forest Department.

(*d*) For the reasons mentioned in clause (c) above the question of grant of pattas does not arise.

(e) No action has been taken by the Revenue Department in this regard. As the above land belongs to Forest Department, Forest authorities have made attempts to evict the encroachers on 1-7-1965.

[illegible] ([illegible]):—ఇది ఫారెస్టు లాండ్ కాదు, ఇది మొదట పోరంబోకు [illegible] 1949 [illegible] సేద్యం చేసుకుంటున్నారు. పండి ప్రాజెక్టు కాల్వకూడా ఆ [illegible] 1949 నుండేగాదు, అంతకు ముందు నుండి కూడా చేసుకుంటున్నారు. [illegible] పట్టాలు ఇస్తారు?

[illegible]:—అది [illegible] ఇన్ఫర్మేషన్. మాకు వచ్చిన ఇన్ఫర్మేషన్ [illegible]; 727 రిజర్వుడ్ ఫారెస్టులాండ్; దానిలో ఎంక్రోచ్‌మెంటు [illegible] 719 [illegible] అడుగుతున్నారేమో.

[illegible]: 719, 720, 727 పోరంబోకు లాండ్. ఈ మధ్యనే లైన్ తీస్త [illegible] 49 [illegible] సేద్యం [illegible] చేస్తున్నారు. వారు అప్పటినుండి మాగాణి చేసుకుని, సేద్యం [illegible] పట్టాలు ఇవ్వడానికి అభ్యంతరం ఏమిటి?

శ్రీ [illegible]:—పోరంబోకు లాండ్‌ను, రిజర్వుడ్ ఫారెస్టు లాండ్‌ను వారు [illegible] 719 [illegible] సంబంధించి ఎందుకు ఇవ్వలేదు? అంటే సమాధానం చెప్పవచ్చు. 720 [illegible] దానిని ముందు డిస్ ఎఫారెస్ట్ చేయాలి; పోరంబోకు ఎందుకు ఇవ్వ [illegible] నిర్ణయించి కొంత లాండ్ వాల్యూ కట్టవలసి వుంటుంది. కొంతమంది [illegible], [illegible] ఇచ్చేవారు, కట్టనివారికి ఇవ్వలేదు. వారిపై పెనాల్టీలు వేయడంలేదు.

శ్రీ పి. సుబ్బయ్య: —కొన్నిచోట్ల వాటిని ఫారెస్టు భూములు అంటారు. కాని అక్కడ చెట్లేమీ [illegible]. క్లాసిఫికేషన్‌లో మాత్రం ఫారెస్టు అని వుంటుంది. అటువంటి వాటిని తీసుకుని అసైన్ చేయించడానికి ప్రభుత్వానికున్న అభ్యంతరమేమిటి?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—చెట్లు వుంటేనే రిజర్వు ఫారెస్టు అని, చెట్లు లేకపోతే ఫారెస్టుకాదు కాదు. ఫారెస్టు డిపార్టుమెంటు వారి స్వాధీనంలోవున్న భూమి అది అని అర్థం. చెట్లు లేకపోతే వారు పెంచుతారు. Unless it is de-reserved, the Revenue Department cannot take it up. Naturally, the Forest Department, if the land is encroached upon, will try to evict them.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ):— డీ రిజర్వుచేస్తేగాని పట్టాలు ఇవ్వడానికి వీలులేదంటున్నారు. 1949 వ సంవత్సరం దగ్గరనుంచి సాగుచేస్తున్నారన్నారు. అలాంటప్పుడు ఫారెస్టు డిపార్టుమెంటునుంచి డీ రిజర్వుచేసి రెవిన్యూ డిపార్టుమెంటు తీసుకొని పట్టాలు ఇవ్వడానికి ఎందుకు ఆలోచించకూడదు. ?

*Sri N. Ramachandra Reddy.*—It is not a question directly relating to the Revenue Department. That question may be put to the Minister for Forests. However, according to the forest rules, certain percentage of the area is necessary to preserve forests I am not definite, but I believe it is about 10 per cent. If we go on de-reserving forest area it is very difficult to preserve forests.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—కొత్తగా డీ రిజర్వు చేయమని చెప్పడం లే [illegible] ఫారెస్టు లేదు. అక్కడ వున్నవారు లంబాడీలు. 1949 నుంచి నేటివరకు [illegible] విషయం మంత్రిగారికి కూడ తెలుసు. పెనాల్టీలు వేయులేదు. అటువంటప్పుడు 10 [illegible] 15 పర్సంటు భూమి ఫారెస్టుగా వుండాలి కాబట్టి ఇది ఫారెస్టుగానే వుంచే [illegible] కంటె లేని దానిని లేదని అంగీకరించి డీ రిజర్వుచేసి పట్టాలు ఇవ్వడానికి [illegible]

Sri N. *Ramachandra Reddy*—They may approach the Forest Department. There is also a District Forest Committee who may, if necessary, submit proposals to Government

శ్రీ వై. పెద్దయ్య (దేవరకొండ) —అది నా సమీపగ్రామం, వారు [illegible] కాస్తు చేస్తున్నారు. ఎవరికీ పట్టాలు ఇవ్వలేదు. ఇది కేవలం గవర్నమెంటు [illegible] ఆక్షేపణ వుండదు. గత సంవత్సరం ఫారెస్టు డిపార్టుమెంటువారు వారి [illegible] అన్యాయంచేసి 5 పుట్లవడ్లు పోలీసు పటేల్ ఇంట్లో పోశారు. [illegible] నంబరు తప్పు పడిందని నేను అనుకుంటున్నాను. పునరాలోచనచేసి పట్టాలు ఇచ్చే ఏర్పాటు [illegible]

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—నేను మనవి చేసినది గౌరవ సభ్యులు సరిగా [illegible] కుంటాను. ఇది ఫారెస్టు డిపార్టుమెంటుది కాబట్టి రెవిన్యూ డిపార్టుమెంటు [illegible] పోరంబోకు లాండ్ అయితే ఎంక్రోచ్ చేశారు, పెనాల్టీ వేయుడం లేదు కాబట్టి దానిని [illegible] మనవి చేశాను. అట్లా కొంతమందికి చేశాము కూడాను. మిగతావారికి [illegible] వారు ఫారెస్టు డిపార్టుమెంటును అప్రోచ్ అవాలి As it is a project-affected land, certain land value has to be credited by the encroachers They have not credited that money. If they credit the money, patta may be granted.

శ్రీ కె. రామచంద్రారెడ్డి (రామన్నపేట) :—మంత్రిగారు 1921 నుంచీ రిజర్వుగా [illegible] చెబుతున్నారు. దిండికాలవ ఆ భూమిలోనుంచి వస్తుంది. ఆ కాలవ తీసేటప్పుడు కూడ [illegible] భూమేనా లేక ఆ తరువాత ఫారెస్టు శాఖవారు రిజర్వుక్రింద కలుపుకున్నారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—మొదటినుంచీ వున్నది. తరువాత కలుపుకున్నట్లు [illegible] లేదు.

శ్రీ జి.సి. వెంకన్న (ఉరవకొండ) :—డిస్ట్రిక్ట్ ఫారెస్టు కమిటీ ఒకటి వుంది అన్నారు. పూర్వం వుందేమో కాని ఇప్పుడు వున్నట్లు ఫంక్షను చేస్తున్నట్లు లేదు. అసలు అవి వుండి. ఫంక్షను చేస్తున్నాయా ?

Sri N. *Ramachandra Reddy*.—The question may be put to the Minister for Forests.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు (ఏలూరు) :—మంత్రిగారు ఫారెస్టు డిపార్టుమెంటును అడగమని చెబుతున్నారు. అడగవచ్చు. అక్కడ అథారిటీ వుందని అందరికీ తెలుసు. భూమి ఫారెస్టు డిపార్టుమెంటు వారిది. ఆ అధిపతినే సహజంగా ఆ భూమినాది, ఇవ్వను అంటారు. అందుచేత రెవిన్యూ మంత్రిగారు

తమ గుడ్ఆఫీసెస్ ఉపయోగించి 49 వ సంవత్సరం నుంచీ వ్యవసాయం చేసుకుంటున్నారు కనుక ఫీజు లేకుండా వకాల్తా పుచ్చుకొని సహాయం చేస్తారా అనేది ఇక్కడ కంటెన్షన్.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :—ఇందులో గుడ్ ఆఫీసెస్ ఎందుకు ? కొన్ని రూల్సు వున్నాయి. There are certain rules. Government is functioning according to the rules. Of course, rules can be changed. That is a different matter.

శ్రీ ఎన్. ప్రసాదరావు (ఖమ్మమ్) :—ఇప్పుడు అక్కడ ఫారెస్టు లేదు. సాగులోవుంది. రైతులందరిని తొలగించి అక్కడ ఫారెస్టు పెంచాలని ప్రభుత్వ ఉద్దేశమా ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :—ఫారెస్టు డిపార్టుమెంటులో ఏమి ప్రపోజల్సు వున్నాయో నన్ను అడిగితే ఏమి చెప్పాలి ?

శ్రీ ఎన్. ప్రసాదరావు :—1949 వ సం.రం. నుంచి ఫారెస్టు లేదు. అంటే దాదాపు 16సం.ల నుంచి లేదు. ఇప్పుడు వారిని తొలగించడానికి ఎందుకు పూనుకోవాలి ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :—ఫారెస్టు వేయదలచుకున్నారా లేదా ఫారెస్టు డిపార్టుమెంటువారిని అడిగితే తెలుస్తుంది. ఎఫారెస్టేషను స్కీమువుందా, ఎవిక్టు చేయకపోతే ఆ ప్రక్కదికూడ ఆక్రమణ చేసే సందర్భాలు వున్నాయా—ఇవి వారు చెప్ప గలుగుతారు.

శ్రీ టి.కె.ఆర్. శర్మ :—ఫారెస్టు రిజర్వు పోరంబోకుగా వుండే పొలం 20–22 లో ఎంత ? ఎంతమంది ఆక్యుపై చేశారు ? వారిమీద తీసుకున్న చర్యలు ఏలాంటివి ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :—89 ఎకరాల 30 సెంట్లు ఎంక్రోచ్ చేశారని మొదటనే మనవి చేశాను.

శ్రీ ఎన్. వేమయ్య :—మంత్రిగారు దీనిని ఫారెస్టు డిపార్టుమెంటుమీదకే నెట్టేస్తున్నారు. కలెక్టరు హెడ్ ఆఫ్‌ది డిస్ట్రిక్ట్ కదా. మీటింగులు, కో ఆర్డినేషను అని చెప్పుకుంటున్నాము. జిల్లా పరిషత్తులలో మీట్ అవుతున్నాము. అక్కడ చర్చించుటకాని డీఎఫారెస్టేషను చేయడానికి రెవిన్యూ డిపార్టుమెంట్ ఎందువల్ల ప్రయత్నం చేయలేదు? ఆహార పదార్థాలు బాగా పండించాలని కలెక్టరులు డ్రైవ్ చేస్తున్నప్పుడు ఆలస్యంలేకుండా ఇటువంటివి పరిష్కారం చేస్తే ఉపయోగంగా వుంటుందికదా ? ఆలస్యం ఎందుకు ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:—డీ రిజర్వు చేయాలంటే ఇప్పుడున్న ప్రొసీజరు వారు అర్థం చేసుకుంటే ఈ ప్రశ్నలన్నీ ఉద్భవించవు. డిస్ట్రిక్ట్ ఫారెస్టు కమిటీవారు రికమెండు చేయాలి, తరువాత చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్సుకు వస్తుంది. వారు రికమెండ్ చేయాలి. తరువాత ప్రభుత్వానికి వస్తుంది. అప్పుడు కన్సెరన్డ్ మంత్రికి కూడ అధికారంలేదు. కాబినెట్‌కు రావాలి. కాబినెట్‌లో డిసైడ్ అవ్వవలసిందే తప్ప మరొకటికాదు. రెవిన్యూ డిపార్టుమెంటు ఎందుకు అడిగి చేయకూడదు అంటే ఇది ఎట్లా సాధ్యం ?

శ్రీ ఎం. రాంగోపాలరెడ్డి (మైదారం) :—భూమి దున్నుకోవడం తహసీల్ కట్టడం రెవిన్యూ డిపార్టుమెంటు సంబంధం. ఫారెస్టు శాఖావారు ఫారెస్టు పెంచాలంటారు. రెవిన్యూ మంత్రిగారు దున్నే భూమిని దున్నడం క్రిందనే వుంచితే బాగుంటుందని వారికి వ్రాస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—ఆవిధంగా వ్రాస్తుంటె ఒక్క సెంటుకూడ ఫారెస్టు ఎక్కడా మిగలదు.

PORAMBOKE LAND IN RAYAVARAM VILLAGE, KOLLAPUR TALUK

**604—**

* 1591 *Q.—Sri M. Ram Reddy (Mahboobnagar).*—Will the hon. Minister for Revenue be pleased to state:

(a) whether it is a fact that S. No. 140 (Mazi) Rayavaram village, Kollapur taluk, Mahbubnagar district measuring about 400 acres poramboke land has been assigned by the then Raja of Kollapur in the year 1946 in the names of different ryots while taking Nazarana;

(b) whether representations have been made to the Collector, Mahbubnagar and the Tahsildar, Kollapur for mutation of the said lands in the names of the cultivators and if so, what is the action taken;

(c) whether settlement podi work has been done according to possession and separate S. Nos. were given in the settlement record; and

(d) what are the reasons for not entering patta of the said lands in the names of the cultivators as the matter is pending since the last about 18 years?

*Sri N. Ramachandra Reddy.*—(a) It is a fact that an extent of Ac. 771-00 out of old S. No. 140 of Rayavaram village was assigned by the then Raja Saheb of Kollapur in the year 1353 F. to 40 ryots.

(b) Yes, Sir.

On receipt of applications from the ryots the Tahsildar, Kollapur sought instructions from the Revenue Divisional Officer, Nagarkurnool and the same are awaited.

(c) No, Sir.

(d) Though the land was granted by the Rajah Saheb, the same has not been implemented because the said land has been classified in the settlement record as Kharij khata. As the land in question belongs to Government, the Collector has

asked the Tahsildar to submit loan proposals under Circular No 14 of 1954.

### Supply of electric motors and pumpsets

**605—**

* 1453 *Q.—Sarvasri K. Mara Reddy, and P. Gunnayya [put by Sri P. Narayan Reddy (Vadamalpet).*—Will the hon. Minister for Irrigation and Agriculture be pleased to state:

(a) whether there is any proposal before the Government to supply electric motors and pumpsets to agriculturists, instead of giving cash loans; and

(b) if so, when will it be implemented?

*The Minister for Irrigation and Agriculture (Sri A. C. Subba Reddy).*—(a) and (b).—According to the existing system the agriculturists who apply for loans for purchase of electric motors and oil engines pumpsets, will be supplied the required machinery only on taccavi basis and no cash loans will be paid direct to the loanees.

శ్రీ పి. నారాయణరెడ్డి :—పంప్‌సెట్స్ సరిపోవడంలేదు. ఈ సంవత్సరం ఇంకా ఎక్కువచేసి సరఫరా ఇస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—చూద్దాము.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—పంప్ సెట్స్, ఆయిల్ ఇంజన్స్ సప్లయి చేస్తున్నాము అన్నారు. బిల్స్ ప్రొడ్యూస్ చేస్తే లోన్సు ఇస్తారా ? బిల్లులు అనేక రకాలుగా వ్రాయడం జరుగుతోంది. కానీ కొన్నటువంటి పంప్‌సెట్స్, డీసెల్ సెట్స్ వున్నాయో లేదో మంత్రిగారు డిపార్టుమెంటుద్వారా పరిశీలిస్తున్నారా ?

శ్రీ ఎ.సి. సుబ్బారెడి :—రూల్సు ప్రకారం చేయాలి.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—రూల్సు చాలా వున్నాయి. బిల్లులు ప్రొడ్యూస్ చేసినంత మాత్రాన అప్పులు ఇస్తున్నారా లేదా ? పంప్‌సెట్ మోటారు వుందో లేదో చక్‌చేసి రిపోర్టు పంపిస్తున్నారా?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—Agriculture Extension Officer చూస్తూంటాడు, బ్లాకులలోనే ఇస్తూండేవారు, ఇంతకుముందు ఈ మాదిరిగా ఇస్తూండేవారు, ఇప్పుడు ఇది change అయినది. Last year సెప్టెంబరునుంచి change అయినది. It has gone to Land Mortgage Bank, Sir. Now the system is changed. We have recommended some makes.

ఫలానా make కావాలనే agriculturist చెబితే బి.డి.వో. దానినే కొని సప్లయిచేస్తున్నాడు, ఇకమీదట డబ్బుగా ఇవ్వడంలేదు.

శ్రీ టి.కె. ఆర్. శర్మ:—కొనే సప్లై చేస్తున్నారు. అని చెబుతున్నారు. సంతోషం, పంపుసెట్లు ఆయిలు ఇంజను కలిపి ఏమూడు వేలో లయితే బ్లాకుహో రెండువేలు ఇస్తారు, దానిని తీసుకు వెడతారు. దానితో పంపుసెట్లు కొన్నాడో లేదో విచారణ అనేదే ఉండదు. గవర్నమెంటే కొని పంపుసెట్లు గవర్నమెంటుకు ఉపయోగపడేటట్లు ఖచ్చితంగా అమలు చేస్తారా ?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—ఈమాదిరి ఉండబట్టే ఈ రూల్సు change చేయడ మైనది. మూడువేలు అయితే రెండువేలు ఇస్తున్నారు, మిగతా విషయాలు I do not admit unless proved otherwise. ఈ మాదిరివి లేకుండా చేయడానికే గవర్నమెంటు రికమెండ్‌చేసిన makes లో ఏ make కావాలంటే దానిని బి.డి.వో. కొని సప్లై చేస్తున్నాడు.

శ్రీ పి. నారాయణ రెడ్డి :—బ్లాకులో రెండువేలు అని నిర్ణయించారు. అప్లికేషన్లు ఎక్కువగా వస్తే రు. 150 లు ఈ మాదిరిగా divide చేస్తున్నారు. రెండువేలు ఖచ్చితంగా ఇచ్చే టట్లు orders pass చేస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—Separate question వేయండి నాకు సంబంధంలేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాధం (మాడుగుల) :—ఏ ఏ makes గవర్నమెంటు రికమెండు చేశారో చెబుతారా ?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—ఇక్కడ లేదు. వేరే ప్రశ్నవేస్తే చెబుతాను. కొన్ని టెండర్లు పిలుస్తారు what are the varieties? అవి చూచి select చేసి ఈ variety కి ఇంత rate అని fix చేసిన తరువాత ryot can select any variety he wants.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :—ఈ ప్రశ్నలో makes విషయం చెప్పారుకదా, ఏ ఏ makes approve చేశారో కూడా ఉంటుంది, కొంచెం చూచి చెప్పమనండి.

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—ఏ ఏ రకాలనేది ఇక్కడలేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :—Approve చేసామని answer లో ఉందికదా.

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—ఎన్ని approve చేశారో answer లో లేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :—మంత్రిగారు చెబితే విన్నాను, పొరపాటేమో;

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—టెండర్లు పిలిచి ఏవి మంచివో చూచి డిపార్టుమెంటువారు లిస్టు ఇస్తారు. లిస్టులో ఉండే మోటారులలో ఏది కావాలో రైతులు సెలక్టు చేసుకోవచ్చు. Total గా ఇన్ని ఆర్డరు ఇస్తామని చెబితే price లలో కొంత reduction కూడా వస్తుంది. కాబట్టి బి.డి. వోలు లిస్టు సప్లై చేస్తున్నారు. రైతు ఏ కంపెనీ మోటారు కావాలంటే, ఏ type pump set కావాలంటే దానిని కొని సప్లై చేస్తారు.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :— మొదటలో గవర్నమెంటు makes ను approve చేస్తుంది అన్నారు, తరవాత డిపార్టుమెంటు లిస్టు వ్రాస్తారు అన్నారు. అదైనా, ఇదైనా, ఎన్ని kinds of makes approve అయినాయో చెబుతారా ?

శ్రీ ఎ.సి. సుబ్బారెడి :— Separate question వేయండి. దానికి దీనికి సంబంధంలేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :—సంబంధం ఉందని అనుకున్నాను. సప్లయి చేస్తున్నారకదా అని అడిగాము. పొరపాటే.

*Sri Ramachandrarao Deshpande (Narayankhed)*.—The hon. Minister said that the cultivators have got a choice to select from among a number of various makes that have been approved. The exact question put by hon. Sri Viswanatham was what are the makes? Tha tis the question which is being evdaed. You will have to protect our rights to get the information, Sir.

*Mr. Deputy Speaker*.—That is right. He has already answered it.

*Sri A. C. Subba Reddy*.—That has nothing to do with this. ఏమైనా ఉంటే వదలిపెట్టరు–అది కాదనే,

శ్రీ జి.సి. వెంకన్న :—మంత్రిగారు చెప్పినట్లు, ఇంతవరకు పంచాయతి సమితులలో ఇంజను కొని సప్లయి చేస్తున్నారు. నేను పంచాయతీసమితి ప్రెసిడెంటుగా ఉన్నప్పుడు కూడా ఆవిధంగా చేశాము, ఇప్పుడు తనఖా బ్యాంకులకు వెళ్లాయి. వాళ్ళు cash ఇస్తారు కాని purchase చేసి మాత్రం ఇవ్వడంలేదు. cash ఇవ్వకుండా ఆయిలు ఇంజన్లు, ఎలక్ట్రిక్ పంప్‌సెట్లుకొని ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తారా ?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి:— తనఖా బ్యాంకుకూడా scrutinize చేయడానికే, తరువాత ఏ Variety కావాలంటే అది బి.డి.వో కొని వారికి సప్లైచేసి తనఖా బాంకునుంచి అయినను ఇస్తాడు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—రికమెండ్‌చేసే ది సమితి, Land Mortgage Bank loan ఇస్తుంది, సమితి వారికికొని ఇస్తుందని అంటున్నారు. రూల్సులో ఆవిధంగా లేదు, అటువంటి రూల్సు ఏమైనా ఉంటే అందజేస్తారా ?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—నా information అది. రూల్సు కావాలంటే వేరే ప్రశ్న concerned Minister కు వేయండి. నా డిపార్టుమెంట్‌నుంచి వచ్చిన information చెప్పాను.

శ్రీ పి. నారాయణరెడ్డి :—సమితి బ్యాంకుద్వారా కొని ఇవ్వాలంటున్నారు. వారు స్వయంగా కొంటే పాత ఇంజన్లకు రంగులువేసి కమిషన్ తీసుకొని సంపాదిస్తున్నారు. రైతులకు స్వేచ్ఛగా వదలి పెడితే బాగుంటుందేమో, అందుకు ఉత్తర్వులు ఇస్తారా ?

శ్రీ ఎ.సి. సుబ్బారెడి :—వేరే ప్రశ్న :–Agriculture Department will provide funds necessary. With regard to the working of it, Panchayati Raj Department steps in.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—దానిని hire purchase system క్రింద ఇదివరకు ఇచ్చేవారు, దానిని ఇప్పుడు మాని వేశారట. దానిని తిరిగి ప్రవేశ పెట్టడానికి మంత్రిగారు అంగీకరిస్తారా ?

శ్రీ ఎ.పి. సుబ్బారెడ్డి :—Complete గా loan ఇస్తున్నప్పుడు hire purchase system ఎందుకు ? Between a private party and the company hire purchase system is still in existence.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—కొంత భాగం పంచాయతీరాజు కొంతభాగం ఎలక్ట్రిసిటీ, కొంతభాగం అగ్రికల్చరు ఈవిధంగా తలోక భాగం తీసుకుంటే Co-ordination అనేది ఎక్కడ ? తెలుగులో ఒక సామెత ఉంది. ముగ్గురు కోడళ్లు ఉండేవారట, మొదటి కోడలు విస్తరి వేసేది, మూడవకోడలు విస్తరి తీసేది, రెండవకోడలు అన్నం వడ్డించాలి, మధ్య ఆమెలేదు, మొదటి ఆమె విస్తరి వేసింది; మూడవ ఆమె వచ్చి తీసివేసింది. ఈపద్ధతిలో నడుస్తున్నట్లున్నది ఇదంతా ;

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—రెండు కోడళ్లువేస్తే మూడవది, ఉమ్మడి కోడలును తెచ్చుకుంటాము, అసలు కోడలు లేకపోయినా మరొక కోడలును ఎక్కడైనా తెచ్చుకుంటాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—Co-ordination లేదనే దానికి జవాబులేదు, నేను ఉదాహరణకు చెబితే irresponsible గా చెబితే ఎట్లా ?

*Sri A. C. Subba Reddy.*—There is co-ordination. If he wants suddenly some information from the other department, he has to put another question to that department. That is what all I have said. I never said that there is no co-ordination.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—Co-ordination లేదనేకదా ; మేము allot చేస్తాం ; ఇచ్చేది పంచాయితీరాజు అంటున్నారు ; మాకు తెలియదు అంటున్నారు, ఎవరిది జవాబుదారీ ? వస్తువు ఇవ్వడానికి ఒప్పుకుంటున్న అగ్రికల్చర్ డిపార్టుమెంటు implement అయినదో లేదో చూడవలసిన బాధ్యత లేదా? మాకు బాధ్యత లేదంటే ఎట్లా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—Decentralization of Powers అంటూ, decentralize చేస్తూ—

*Sri Vavilala Gopalakrishnayya.*—Not without co-ordination.

*Sri A. C. Subba Reddy.*—Let me answer, decentralisation? అని చెబుతూ....

There is an Agricultural Extension Officer in the Block to do all these things. If there is anythnig wrong, he will report to the concerned authority. Why does he think that there is no co-ordination?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఆ జవాబులోనే ఉంది, ఏమి చేస్తాం అని అంత helpless గా అంటే ఎట్లా ?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—నావద్ద ఉన్న information ఇచ్చాను. ఇంకా information కావాలంటే concerned department ను అడిగితే చెబుతారు అన్నాను.

శ్రీ డి. సీతారామయ్య (మదనపల్లి) :—ప్రశ్నను answer చేసేటప్పుడు ఇతర డిపార్టుమెంటులకు సంబంధించిన విషయాలు కూడా వస్తూంటాయి. ఆయా డిపార్టుమెంటుల నుంచి సమాచారం తెప్పించుకుని ఇవ్వవలసిన బాధ్యత మంత్రిగారికి ఉంది, ఆ బాధ్యత నెరవేర్చకుండా ఆ డిపార్టుమెంటుకు వేరే ప్రశ్న వేయాలంటే మరల రెండు సంవత్సరాలు పడుతుంది. ఇప్పుడు సగం answer మాత్రమే వస్తుంది.

*Sri A. C. Subba Reddy*:-I have got all the information. ఇంకా extra information కావాలంటే నావద్దలేదు అన్నాను. కావలసింది తెప్పించుకునే ఉన్నాను. ఇంకా అంటే separate question అన్నాను.

### SUPPLY OF BULLDOZERS

**606—**

* 1144 *Q.—Sri D. Kondala Rao (Chintapalli)*.—Will the hon. Minister for Irrigation and Agriculture be pleased to state:

(a) whether the Government propose to provide bulldozers to Agency Tribal Panchayati Samithis in Visakhapatnam district; and

(*b*) if so, when?

Sri A. C. Subba Reddy.—(a) No, Sir.

(*b*) Does not arise.

### ALLOTMENT FOR PROVIDING TRACTORS TO THE CULTIVATORS

**607—**

* 950 (1691) *Q.—Sarvasri A. Sarveswara Rao and V. Satyanarayana*.—Will the hon. Minister for Irrigation and Agriculture be pleased to state:

(a) whether a sum of Rs. 25 lakhs is set apart from the Budget allotments (1965-66) for providing more tractors and power tillers to the cultivators under taccavi loans or to be kept with the Zilla Parishads or Samithis for making them available to individual cultivators on hire; and

(*b*) if so, whether the amount is spent and machines were purchased?

*Sri A. C. Subba Reddy.*—(*a*) Yes, Sir.

(*b*) No, Sir.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—మంత్రిగారు రెండవ దానికి "If so, whether the amount is spent and machines were perchased" అనేదానికి "No" అన్నారు. అసలు ఇవ్వలేదా? డబ్బు ఎంత మురిగిపోయింది?

*Sri A. C. Subba Reddy.*—Again in September 1965 it was handed over to the Mortgage Banks, Sir. Mortgage Banks మేము అడిగాము ఎంత ఖర్చు పెట్టారని. "మాదగ్గరకు అప్లికేషన్సు రాలేద"ని చెప్పిన తరువాత మళ్లా జిల్లా పరిషత్తులను సమితులను తొందరగా పంపించవలసినదని మార్చిలోపల డబ్బు ఖరు పెట్టేటట్లు చూడవలసినదని వారికి reminder ఇవ్వడం జరిగింది.

శ్రీ వంకా సత్యనారాయణ :—అంటే మరి జిల్లా పరిషత్తులు సమితుల దగ్గర అప్లికేషన్లు లేవనా చెప్పడం ? 50 లక్షల రూపాయలకు సరిపడే అప్లికేషన్సున్నాయి. డబ్బు bank కి పంపించారు. ఎవరికి ఇవ్వాలో తెలియక మురిగిపోతున్నాయి. ఇప్పుడైనా త్వరగా 25 లక్షలు distribute చేయడానికి ప్రయత్నం చేస్తారా ;

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—లేవనికాదు. వారు scrutiny చేసి వారు చేయవలసిన పనిచేసి అక్కడికి పంపించలేదని చెప్పాను. అందువల్ల సమితులను remind చేశాము, వెంటనే పంపించవలసినదని 31st మార్చి లోపల పంపించి lapse కాకుండా చేసుకోవాలని తప్పకుండా చేయండని request చేశాము.

శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి (గూటీ):—అధ్యక్షా, మొత్తం అప్పుల పద్దతి ఏమీ ఖర్చుకాక పోవడం చూస్తే ఒకటి స్పష్టంగా కనిపిస్తున్నది. రెండు దొంతర్లు పెట్టారు. సమితి అప్లికేషన్లు పరిశీలించాలి. దానిలో standing committee లో pass చేసిన తరువాత అటుపైన Mortgage Bank కి పోతుంది. తొమ్మిదినెలలు పదినెలలు సంవత్సరంవరకు పడుతుంది. త్వరగా ఖర్చు కావాలంటే రైతులు రెండు agencies దగ్గర లంచాలు ఇవ్వాలంటే కష్టం. కాబట్టి ఒక agency దగ్గర లంచాలు ఇవ్వడానికి సహాయంచేస్తూ ఆసమితిలోనే పడితే సరిపోతుంది కాబట్టి ఒక agency లోనే లంచాలు పద్దతి పెడతారా ?

*Sri A. C. Subba Reddy.*—No answer for that, Sir.

శ్రీ పి. నారాయణరెడ్డి :—ట్రాక్టర్ల విషయంలో జిల్లాపరిషత్తునుంచి కలెక్టరుకు recommend అయి Board of Revenue కి రావాలంటే దాదాపు ఒక సంవత్సరం పడుతుంది. ఇది lengthy procedure కాబట్టి దానిని తీసివేస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—ఇప్పుడు ట్రాక్టర్సు గురించి Board of Revenue కి రానక్కరలేదు. ఇప్పుడు ఆ ధనంకూడా Land Mortgage Bank కి ఇచ్చి నాము. వారే చేస్తున్నారు.

శ్రీ సి. బాలిరెడ్డి : (పులివెందల) :—జిల్లా పరిషత్తు individuals కి ట్రాక్టర్లు hire కి ఇస్తారా పూర్తిగా ఇస్తారా ?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—అసలు జిల్లా పరిషత్తులకు అది Director of Agriculture ఒప్పుకోలేదు. Paying కాదు, దీనిలో నష్టం వస్తుంది, అందువల్ల అక్కడ లేదని అన్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—బడ్జెటులో 25 లక్షలు వేశారు. మార్చినుంచి మార్చికి వచ్చాము. దమ్మిడీ ఖర్చు కాలేదు. ఎందుచేతనంటే long process కాబటి ముఖ్యమంత్రిగారు మంత్రిగారు కొంచెం ఆలోచిస్తారా ? Process మార్చి, బడ్జెటులో నున్న 25 లక్షలను 20 జిల్లాలకు తొందరగా ఖర్చ ఆయ్యేటట్లు Procedure న review చేస్తారా ?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—క్రొత్తగా సెప్టెంబరులో Land Mortgage Bank కి పోవడంవల్ల ఆలస్యం జరిగింది. అలవాటు అయిపోతే next year నుంచి ఏమీ దీనిలో లోట్లు ఉండవు. ఇప్పుడు చాలవరకు ఆలస్యం తగ్గించి ఒక application పెట్టు కుంటే రెండు నెలలలోపల loans అన్నీ వచ్చేటట్లు చూస్తున్నాం. 25 లక్షలు lapse కావని పంచాయత్ రాజ మినిస్టరుగారు చెబుతున్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—ఎప్పుడూ lapse కానీయం. మార్చి 31 వ తేదీలోపల ఖర్చు పెట్టేస్తాము. Process delayed గా ఉంది. కాబట్టి దానిని review చేస్తారా ?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :— Lapse అంటే 25 లక్షలు కాదు. ఖర్చు పెట్టక పోయినా in addition to the existing కొదమ వస్తుంది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—ఆ విషయం తెలుసును. మామూలుగా 25 లక్షలు ఖర్చు పెట్టడానికి 12 నెలలో వీలు లేకపోతే అందులో ఇబ్బంది ఉంది అనే కదా అర్థం. ఆ procedure న్ని review చేస్తారా ?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—రివ్యూ చేస్తున్నాము. ఎందువల్ల కాలేదో ప్రతి దఫా రివ్యూ చేస్తున్నాం. ఖర్చు పెట్టాలంటే 25 కోట్లను సమితులు ఒక్క దినంలో ఖర్చు పెడతారు. proper గా use చేద్దాము proper people కి పోవాలి proper గా use చేయాలనే ఉద్దేశ్యంతో change in procedure చేశాము. సమితులకు అప్లికేషను ఇస్తే మరల ఎట్లా కలెక్టు చేయాలి అని ఆలోచించి ప్రభుత్వానికి చెల్లించగలడా చెల్లిస్తాడని ధైర్యం ఉంటే ఇవ్వాలని Land Mortgage Bank కి కొంత powers ఇచ్చాము.

శ్రీ పి. గున్నయ్య (కొత్తూరు) :—అధ్యక్షా, proper గా వ్యవసాయదారులకు ట్రాక్టర్లు, అమ్మోనియా సల్ఫేటు ముట్టాలంటే కొంతకాలం emergency క్రిందనైనా తీసుకొని అగ్రికల్చరు డైరక్టరుగారు జిల్లా అగ్రికల్చరు ఆఫీసరుద్వారా వ్యవసాయ పరికరాలను అంద చేయడానికి గట్టి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—ఇంతకు ముందు అగ్రికల్చరు ఆఫీసర్ల దగ్గర నుంచే ఇస్తున్నాం ఫెర్టిలైజర్సు ఇవన్నీకూడా. అది బాగులేదని change చేసి non-official agencies కి ఇచ్చినాము. అది అక్కరలేదంటారా చెప్పండి.

శ్రీ వంకా సత్యనారాయణ :—అధ్యక్షా, ఇది వ్యక్తులకు ఇచ్చేదికాదు పౌనకాల రాయుళ్ళలాగ సమితులు పరిషత్తులు తీసుకోవడం కోసం కేటాయించిన 25 లక్షలు సమితులకు పరిషత్తులకు ఇవ్వడం Bank కి వెళ్లవలసిన సమస్య ఏముంది. Mortgage Bank కి వెళ్లే సమస్యలేదు. సమితులకు పరిషత్తులకు పౌనకాల రాయుళ్ల మాదిరిగా బ్యాంకులకు కేటాయించినప్పుడు 25 లక్షలు ఎందుకు distribute చేయలేదు.

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—పౌనకాల రాయుళ్లు కాబట్టే distribute చేయలేదు.

శ్రీ వంకా సత్యనారాయణ :—పౌనకాల రాయుళ్లని తెలిసి ఉండే కేటాయించారు కదా. పౌనకాల రాయుళ్ళకు ఇవ్వకుండా ఉంటామని ప్రభుత్వం నిర్ణయించిందా ?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—అదే చెప్పాను, Director of Agriculture సమితికి జిల్లా పరిషత్తు చేతికి ఇస్తే loss వస్తుంది ఇవ్వడం మంచిదికాదని కనీసం ఆడబ్బు individuals కి tractors ఇవ్వడానికి దానిని land mortgage bank ద్వారా ఇస్తాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, Allotment lapse కాదంటున్నాని బడ్జెటు అలాట్మెంటు ఖర్చు పెట్టకుండా ఉంటే lapse కాకుండా ఎట్లా ఉంటుంది ? ఇంకొక విషయము ఆది నారాయణరెడ్డిగారు రెండు చోట్ల నుంచి ఇవ్వకుండా ఒక చోటనే లంచం ఇచ్చే ఏర్పాటు చేస్తారా అంటే "No answer" అన్నారు. రెండుచోట్ల ఇచ్చుకోవాలంటారా ?

*Sri A. C. Subba Reddy.*—That is not a question to be answered.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—1965–66 బడ్జెటుఎలాట్‌మెంట్‌లో ఇచ్చామని, వచ్చే ఎలాట్‌మెంటుకు ఉపయోగపడుతుందని అంటున్నారు. అది బడ్జెటింగ్ తప్పా ?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—గవర్నమెంటు రికార్డులో ఖర్చు అయినట్లు వుంది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—ఇంతవరకు ఖర్చు కాలేదన్నారు సెంట్రల్ లాండ్ మార్ట్‌గేజు బ్యాంకు ఎలాట్ అయినది కాబట్టి గవర్నమెంటు ఖాతాలో ఖర్చు అయినట్లు రికార్డులో వుందంటున్నారు. వారి దగ్గర ఆడబ్బు మునిగిపోతున్నది. మూడవ విషయం మంత్రిగారు చెప్పింది ఇది రైతులకు అప్పు ఇవ్వటానికి కాదు, సమితులు కొనుక్కోటానికి, సమితి property క్రింద వుండటానికి వారికి ఎలాట్ చేశామని అంటున్నారు. వారు మింగటానికి అవకాశం వుంటుందని Director of Agriculture గుర్తించారని నాలుగో విషయం చెప్పారు. ఇన్ని పరిస్థితుల్లో ఎందుకు బడ్జెటులో పెట్టారు ? ఎందువల్ల ఖర్చుపెట్టకుండా మురగపెట్టారు ?

శ్రీ ఎ. పి. సుబ్బారెడ్డి:—బడ్జెటులో పెట్టింది నిజమే. జిల్లా పరిషత్తుల క్రింద కాని, సమితుల క్రిందకాని పనిచేస్తే కష్టం వస్తుందని లాభం లేదని చెప్పి Director of Agriculture చెప్పిన తరువాత ఇండివిడ్యువల్స్‌కు ఇవ్వాలని లాండ్ మార్ట్‌గేజి బ్యాంకుకు ఆ ధనాన్ని కేటాయించాము. జిల్లా పరిషత్‌లకు కేటాయించినా రైతులకు ఇవ్వాలని కేటాయించినా భూమి దున్నేవానికి ఉపయోగ పడాలనే వుద్దేశంలో కేటాయించాము. ఇండివిడ్యువల్‌గా రైతులకు ఇస్తే శ్రద్ధగా చేసుకొంటారనే ఉద్దేశంతో వారికి ఇండివిడ్యువల్‌గా ఇవ్వమన్నాము.

శ్రీ ఎం. రాంగోపాల్‌రెడ్డి :—అధికాహారోత్పత్తికి ట్రాక్టర్లు చాలా అవసరం కనుక ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా రైతులు సకాలంలో కొనుక్కొనే ప్రొసీజర్ ఏర్పాటు చేస్తారా ?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—ఇది నిర్లక్ష్యంకాదు. అనంతరపురం జిల్లానుండి తప్ప ఇంక ఏ జిల్లా నుండి లాండ్‌మార్టిగేజి బ్యాంకును రైతులు కావాలని అడగలేదు. అడగక పోయినా రిమైండర్స్ ఇచ్చారు. రైతులనుండి అప్లికేషనులు తీసికొని త్వరగా పంపించండి జిల్లాకు ఒక లక్ష కెటాయింపు వుంది. కనుక రైతుల నుండి అప్లికేషనులు తీసికొని వెంటనే లాండ్‌మార్ట్‌గేజి బ్యాంకుకు పంపండి అని సమితులకు రిమైండర్స్ ఇవ్వటం జరిగింది.

శ్రీ వంకా సత్యనారాయణ :—మా జిల్లాలో 20 ట్రాక్టర్లు వున్నాయి. అవి ఫోర్డ్ ఫౌండేషన్ వారు ఇచ్చారనే దృష్టితో రెవెన్యూ డిపార్టుమెంటువారు centre లో పెట్టాలని రైతులకు అందుబాటులో పెట్టక పోవటంవల్ల, రైతాంగం వచ్చి ట్రెజరిలోడిపాజిట్ కట్టి ఇవ్వటం వల్ల ఆలస్యం అవుతున్నదని రైతు లెవరు రావటంలేదు. మా జిల్లాలో 20 ట్రాక్టర్లువుండి రైతులు వాడుకోటానికి ముందుకు వచ్చినా అవి అందుబాటులో లేకుండా వున్నాయి. అందువల్ల సమితులకు హాండోవర్ చేస్తే loss రాదు, రైతులకు అందుబాటులో వుంటాయని ప్రభుత్వం గుర్తిస్తుందా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—Ford Foundation is different, Sir. దీనికి సంబంధంలేదు. Ford Foundation వారి Crash Programme లో వచ్చింది. దీనికి సంబంధంలేదు. These are loans to ryots from the Government. అయితే వారు loss రాదంటున్నారు. తప్పకుండా వస్తుంది. It is my personal experience.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—Loss వస్తుందని తెలిసే అనుకొంటాను బడ్జెటులో క్రిందటిసారి 25 లక్షలు provide చేసి ఆ procedure ను వేశారు. మరొక విషయం, గవర్నమెంట్ ఎక్కౌంట్‌ను బట్టి చూస్తే 21 లక్షలు ఖర్చయినది అంటున్నారు. వారు దమ్మిడి డ్రా చేయకుండా ఖర్చుచేయకపోతే గవర్నమెంటు ఎక్కౌంటులో ఎట్లా ఖర్చు అవుతుంది? డబ్బు ఖర్చు అవసరం లేనప్పుడు వారు draw చేశారా ?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—మేము డిబెంచర్స్‌కు ఇస్తాము. దానివల్ల రైతులకు double the amonnt ఇస్తారు. అందువల్ల లాండ్‌మార్ట్‌గేజి బ్యాంకుకు ఇవ్వటం ద్వారా రైతులకు సహాయం చేయాలని కాని డిబెంచర్స్————

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—ఇది డిబెంచర్స్‌కు సంబంధంలేదు.

The question is whether a sum of Rs. 25 lakhs is set apart from the budget allotments? అని వుంటే దానికి answer 'yes' అని

*Sri* A. C. Subba *Reddy*.—It is set apart in the budget. But in September, Cabinet has taken a decision to put Rs. 25 laks in debentures in Land Mortgage Bank to be used for tractors, pump sets and other things for the ryots and applications received through Samithis after scrutiny by No. II Committee of the Samithi—all those recommendations will be scrutinised. Only scrutiny of the Land Mortgage Bank is whether there is proper discharge of the debt or not. For other things, recommendations of the Samithi will be taken note of.

శ్రీ పి. నారాయణరెడ్డి :—No. 2 కమిటి అంటున్నారు. 1st Agriculture Committee లో ఎందుకు pass కాకూడదు? రైతులు స్వయంగా ట్రాక్టర్లు కొనుక్కోవాలంటే దొరకటం లేదు. మా కడప జిల్లానుండి పది రోజుల్కిందం వచ్చి మా room లోనే ఒకరు వున్నారు. సికింద్రాబాదు పోతే ట్రాక్టరుకాని ట్రిల్లర్ కాని దొరకటంలేదు. కనుక ప్రభుత్వమే ఒక industry పెట్టి సప్లయి చేయిస్తారా ?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—నా రికార్డునుబట్టి కమిటి అని వుంది. ఏ కమిటికి powers ఇచ్చారో లేదో తెలియదు. But tractors are not available. నాకు తెలుసు. అయినా రావాలంటే కొంత ఆలస్యం అవుతుంది. రెండు కంపెనీలు వచ్చాయి. టిల్లర్సు తయారుచేస్తున్నాయి. మనకు కావలసినవన్నీ మార్కెటులో దొరకాలంటే కొంత time పడుతుంది.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య :—బడ్జెటులో ట్రాక్టర్ల కోసం 25 లక్షలు ఎలాట్ చేశామన్నారు వాటికి అప్లికేషన్స్ రాలేదని మార్టిగేజు బ్యాంక్సుకు డిబెంచర్స్ క్రింద ఇస్తామంటే దానికి దీనికి సంబంధం ఏమిటి? ఇది బడ్జెటింగా లేక ధర్మసత్రంగా ఇవ్వటమా ? ఆడబ్బు వారికి credit చేసేటప్పటికి expenditure అయిందంటున్నారు. అది ఏ account క్రిందకు వస్తుంది? ఇది పద్ధతా ? Are they in order or disorder?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—నేను జరిగిన సమాచారం చెప్పాను. If he wants further details. I will give.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఫర్దర్ డిటైల్స్ తరువాత ఇవ్వటం ఏమిటండి ? ఇప్పుడే కావాలి.

ముఖ్యమంత్రి (శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి) :—ఉన్న స్కీమ్సుకు subject to details ఇక్కడ మనం ఇచ్చే assistance చాలటంలేదు. ఈ item క్రింద ఈడబ్బు కనుక లాండ్ మార్టిగేజు బ్యాంక్సుకు ఇస్తే వారికి ఈ equal amount other sources నుండి వస్తుంది. Twice the amount of money can be utilized for the benifit of the ryots అనే పద్ధతిక్రింద ఒక స్కీము ఎవాల్వ చేశారు.

Probably the Finance Minister or Panchayati Raj Minister can give the details of that scheme and the Government order in connection thereto. అదేవున్న బేసిక్‌పాయింట్. Other details I do not know; how the money was spent and other things. The main point is—మనం ఇచ్చే allotment తక్కువగావుంది ఈ allotment లాండ్ మార్ట్‌గేజు బ్యాంకు ద్వారా రూట్ చేస్తే twice the amount రైతుకు ఇవ్వటానికి అవకాశం వుంటుంది. తరువాత proceedings ఎవరికి ఇవ్వాలో నిర్ణయించటం పంచాయితీ సమితుల్ని చూస్తాయి. అవి ఎవరికినిర్ణయిస్తాయో వారికి ఆ property title చూసుకొని ఇస్తారు. వారు డబ్బు వసూలు చేస్తారు. This is the basic point. But if he wants more details, I think they can lay on the Table of the House by to-morrow or day after, the scheme under which this is done.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—రైతులకు ఎక్కువ డబ్బువస్తుంది, వారు double the amount తీసికోగలుతారు అని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇది allot చేయటంలో కష్టాలు వస్తున్నాయి. ఆస్కీము అంతా table మీద పెడితే మేము బాగా పరిశీలించి మా అభిప్రాయలు చెప్పటానికి వీలుంటుంది. We request you to see that it is placed on the Table, Sir.

*Sri Tenneti Viswanatham.*—And, the question postponed......

*Mr. Deputy Speaker.*—Information only will be placed on the Table.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—ఆస్కీము Table మీద పెట్టిన తరువాత అనుమానాలు తేల్చుకోటానికి ప్రశ్నలు వేయటానికి అవకాశం ఇవ్వాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— నేను అడిగేది స్కీము గురించి కాదు. బడ్జెటులో ఫలానా పనికోసం అని ఉద్దేశించి allotment చేశారు. అది లాండ్ మార్టుగేజు బ్యాంకుకు transfer చేశాము, దాని account కు ఇచ్చాము కనుక అది మేము ఖర్చు అయినట్లుగానే వ్రాసుకొన్నాం అంటే అది బడ్జెటింగా అనేది నా ప్రశ్న. మేము credit చేశాము కనుక డిబెంచర్స్ క్రింద ఇచ్చాము కనుక. అది ఎగ్రికల్చర్ క్రింద ఖర్చు అయినదని చెప్పటం బడ్జెటింగా, ఎక్కౌటింగా, అది ఎప్రొప్రియేషనా ఏమవుతుందని అడుగుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—అది నాన్ బడ్జెటింగు అనడం సరికాదు. Personally I feel there is nothing irregular.

*Sri Vavilala Gopalakrishnayya.*—It is irregular, Sir.

*Mr. Deputy Speaker*.—That is his opinion.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఈడబ్బు తీసుకొనివెళ్లి వాళ్లకు ఇచ్చారు. అది expenditure క్రిందకు వస్తుంది. దానిమీద క్రిటిసైజు చేయండి అంతేగాని wrong budgeting ఎలా అవుతోంది ? దానిలో తప్పు ఏమి ఉంది ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—"Re-appropriation" అవుతుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ట్రాక్టర్లకు 25 లక్షలు ఇస్తామని చెప్పారు. దానికి ఇవ్వలేదు. వాళ్ళకు డిబెంచర్లకోసం ఇచ్చారు.

*Sri K. Brahmananda Reddy*.—The point is this amount which is ear-marked to be spent in a particular way through the panchayat samithis and all that is transferred to the Land Mortgage Banks for raising debentures, *etc*., so that they may be able to get twice the amount in order to benefit the ryots.
దీనిలో తప్పు ఏమిటి ? I do not understand any defect in this. In any case, Sir, why further discussion? We will lay it on the Table in the next two days. They can see these schemes and they can offer their criticism thereon.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) :—స్కీము పెడతాము అన్నారు. సంతోషం స్కీముతోబాటు ఇంతవరకు జరిగిన కార్యక్రమం, ఈ సందర్భంలో ల్యాండు మార్టుగేజి బ్యాంకు ఎంతవరకు చేశారు? ఎంత డిబెంచర్లు raise చేశారు ? మనం ఇచ్చిన డబ్బు ఎంత ? ఆ information తెప్పిస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—Information తెప్పిస్తాము. అన్ని జిల్లాలనుంచి రావడానికి కొంత time పడుతుంది. ఆస్కీము అయితే కోపరేటివ్ మంత్రిగారు త్వరలోనే పెడతారు. ఇది అంతా మంచి కోసమే చేశాము. ఇది బడ్జెటు అవునా? కాదా అంటే దాని గురించి బడ్జెట్టుకు సంబంధించిన experts చెప్పాలి. ప్రోపర్‌గా దీనిని ఎవరికి ఇవ్వాలి ? దీనిని డబుల్, ట్రిబుల్‌చేసి రైతులకు లాభం కలుగజేయాలనే చేశాము. ఏదో రెండు వేలు ఇస్తే రైతులకు. ఏమి లాభం ? ఇందులో లాపాయింటు లాగి, కోర్టు మాదిరిగా చేస్తే ఎట్లా ?

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—ప్రభుత్వం గ్యారంటీ ఇస్తోంది. దాని ప్రకారం డిబెంచర్లు రైజు చేస్తున్నారు. డిబెంచర్లు రైజు చేయడానికి 25 లక్షలు ఇచ్చాం అంటే, మాకు అర్థంకాక ఈ ప్రశ్నలు వచ్చాయి. అది కాస్త మీరుకూడ అర్థం చేసుకొని, మాకు స్కీము వచ్చేటట్లు చేయండి.

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—వారికి అర్థం కాకపోతే చదువుకొని అర్థం చేసుకోవచ్చు.

SELLING OF TRACTORS SUPPLIED UNDER HIRE PURCHASE

**608—**

* 1492 Q.—*Sarvasri A. Sarveswara Rao and V. Satyanarayana.*— Will the hon. Minister for Irrigation and Agriculture be pleased to state:

(*a*) whether two ryots of Alur taluk, Kurnool district, who were supplied two tractors costing Rs. 17,360 and Rs. 27,840 on hire purchase basis in 1954 and 1955 sold away the machines without paying the loans amount to the Government; and

(*b*) whether the two tractors were located in 1961 by the police and let off?

*Sri A. C. Subba Reddy.*—(*a*) Yes, Sir.

(*b*) It is a fact that the tractors were located in 1961 by the police. For failure of the then Special District Agricultural Officer, Kurnool to seize the tractors, the Director of Agricultue is taking disciplinary action. The Director of Agriculture was, however, requested to take action to seize the tractors and recover balance amounts due from loanees under R.R. Act.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు:—1954–55లో ఈ ట్రాక్టర్సును వారికి ఇచ్చాము. వారు instalments ఇవ్వడంలేదు. ఇవ్వకపోతే ఏమి చేస్తున్నారు? ఆ ట్రాక్టర్లు బాగానే పనిచేస్తున్నాయి. దానిని అమ్ముకున్నారు. పోలీసులు పట్టుకొని, దానిని పెట్టుకొనడానికి జాగాలేక వదలివేశారు. ఇటువంటి పరిస్థితిలో ప్రభుత్వం ఏమి చేస్తున్నది? వ్యవసాయశాఖ వారు ఏమి చేస్తున్నారు? మన పరిపాలన ఎట్లా జరుగుచున్నదో ఒకసారి చూడండి. దీనిని విషయంలో మంత్రిగారు ఏమి చేయదలచుకొన్నారు?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:—పోలీసువాళ్ళు వదలి వేయలేదు. అది పొరబాటు. మా అగ్రికల్చరల్ డిపార్టుమెంటే పట్టుకొన్నారు. Higher Officials కు వ్రాసి కనుక్కొని instructions తీసుకోకుండా వదలి పెట్టారు. అది నిజంగా తప్పే,

This is a case to be dealt with I admit, properly and severely also. I thank the hon. Members who have put this question. I am taking necessary action and I am going to punish these culprits as early as possible.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—ప్రశ్నలో క్లాజు (*b*) కి ఆన్సరు రాలేదు.

"Whether two tractors were located in 1961 by the police and let off". పోలీసు locate చేసి వదలివేశారా అనేది ప్రశ్న. దానికి జవాబు రాలేదు.

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—దానికి reply వచ్చింది. "It is a fact that the tractors were located in 1961 by the police......... ..". They have located them. They had to be seized by the Agriculture Department but they have not done it. That is why we ae taking action against the officers concerned.

శ్రీ వంకా సత్యనారాయణ :—అప్రబుద్ధుల పేర్లు సెలవిస్తారా ? పోలీసువాళ్లు పట్టుకొని వదలిన తరువాత మీ డిపార్టుమెంటు సీజు చేశారు. దానికి దీనికి మధ్య period ఎంతో సెలవిచ్చారా ?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—పోలీసులు locate చేస్తే మా డిపార్టుమెంటు సీజు చేశారు. దానిని ఎక్కడ పెట్టాలి? అవి perfect condition లో ఉన్నవా? ఇవన్నీ చూడవలసి ఉన్నది. ఇవన్నీ చూడకుండా సీజు చేయడానికి భయపడతారు. ఒకటి workshop లో అగుపడింది. అలాంటి పరిస్థితిలో ఏమి చేయాలి? ఒకవేళ సీజు చేస్తే ఇంజను లేకుండా చక్రాలు వస్తాయేమో అనే భయం ఉంటుంది. పరిస్థితులు అవగాహన చేసుకోకుండా పనిచేసినందుకు, మా డిపార్టుమెంటువారు action తీసుకొంటున్నారు.

శ్రీ వంకా సత్యనారాయణ :—పేర్లు అడిగాను అధ్యక్షా ;

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—పేర్లు నా దగ్గర లేవు.

డాక్టర్ టి.వి.యస్. చలపతిరావు (విజయవాడ—సౌత్) :—పేర్లు చెప్పకపోతే చెప్పకపోయారు. ఒకదాని ఖరీదు 17,360 రూపాయలు; రెండవది 27,840 రూపాయలు, ఇంత ఖరీదు గల ట్రాక్టర్లు ఇచ్చారంటే, అవతల వారు పెద్ద స్థితిగల వారు అనుకోవాలి. వారికి ఎంత ఆస్తి ఉందో సెలవిస్తారా ?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—వాళ్ల దగ్గరనుంచి డబ్బు ఎక్కడకూపోదు. అందులో ఒక ఆయన 17,360 రూ.లు అసలు కట్టారు. వడ్డీ కట్టలేదు. రెండవ ఆయన నాలుగువేల చిల్లర కటి మానివేశారు. వారికి ఆస్తి ఉంది. డబ్బు ఎక్కడకూ పోదు. అవసరంవస్తే వారి ఆస్తి సేలుచేసి డబ్బు తీసుకొని వస్తారు. వాళ్ల ఆస్తి అంతా మార్టుగేజ్ లో ఉంది. Neglect విషయమై action తీసుకొంటున్నాము.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—అధ్యక్షా, ఇంతకు ముందు ప్రశ్నలో పేర్లు తెలియలేదని అన్నారు. ఇప్పుడు వాళ్లకు ఆస్తి ఉన్నదని, డబ్బు ఎక్కడకూ పోదని, ఒక ఆయన అసలు కట్టాడు, వడ్డీ కట్టలేదని, రెండవ ఆయన నాలుగువేల చిల్లర కట్టారని అన్నారు. పేర్లు లేకపోతే ఈ సమాధానం అంతా ఎట్లా వచ్చింది? పేర్లు ఎందుకు చెప్పడంలేదు. Information ఉన్నా మంత్రిగారు చెప్పడంలేదా? మంత్రిగారు ఈవిధంగా information చెప్పకుండా House న ధబాయించడం order ఏనా ?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—ఇందులో డబాయింపు ఏమీలేదు. ఉంటే పేర్లు చెప్పడానికి నాకు ఎట్టి ఆక్షేపణలేదు. ఇక్కడ లేక చెప్పని దానికి "డబాయింపు" అనుకొంటే దానికి చింతిస్తున్నాను.

డాక్టర్ టి.వి.యస్. చలపతిరావు :—డబాయింపు పార్లమెంటరీ పదమేనా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—అదేమిలేదు. పేర్లు ఉంటే ఇవ్వండి.

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—శ్రీ హెచ్ సీతారామరెడ్డి, ఆలూరు తాలుకా.

Reported that this party sold away this tractor without paying the amount to the Government. కొన్నవారి పేరుఉంది, party నేను అమ్మలేదని చెబుతున్నాడు. శ్రీ హెచ్. సీతారామిరెడ్డిగారి దగ్గర ఉంది. ఇందులో legal question చూడాలి.

శ్రీ వీరభద్రగౌడ్, ఆలూరు తాలూకా, కర్నూలు జిల్లా Hire purchase system మీద September 1956 లోకొన్నారు But he paid Rs. 17,366. Interest is only payable.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—అంటే ఆయన అమ్మినారా ?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—అమ్మినారని చెబుతున్నారు. But registered document, C. certificate, transfer certificate ఏమీలేవు. అమ్మినావా అంటే, అమ్మలేదు, నా friend కొన్నాళ్లు ఉపయోగించుకున్నారని చెప్పినారు. అది court లో నిలుస్తుందా లేదా అని legal advice తీసుకుని తంటాలు పడుతున్నాము.

*Sri Pillamarri Venkateswarlu.*—These two names are concerned with one tractor. ఒకతను అమ్మినతను ఇంకో అతను కొన్నతను. రెండవ tractor కొన్నది ఎవరు? అమ్మినది ఎవరు? లేకపోతే అది అంతా చదవ మనండి మంత్రిగారిని.

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—హెచ్. సీతారామిరెడ్డి అనే ఆయన కొన్నారు. హెచ్. సీతారామిరెడ్డి కొన్నారని వుంది. వాళ్లు అన్న దమ్ములుగానే దగ్గరగా కలిసి వుంటారు. ఏదో అమ్ముకుంటే అది ఎట్లా prove అవుతుందో నాకు అర్థంకాదు. But anyway they have got properties. Under Land Revenue Recovery Act, we are putting the properties to auction or something of that sort.

శ్రీ జి. లచ్చన్న :—అధ్యక్షా! అమ్మడం రుజువు అవుతుందా అనే aspect వేరు. Hire purchase condition ప్రకారం వారు వాయిదాలు చెల్లించక పోయినప్పుడు దానిని cease చేయడానికి మంత్రిగారు చెప్పిన సమాధానం ప్రకారం department police కు orders ఇచ్చింది. police లు దానిని locate చేశారు. Department తీసుకువెళ్ళడానికి వీలులేక ఊరుకున్నారని మంత్రిగారు చెబుతున్నారు. దీనిని బట్టి అసలుculprit department వారా? లేక police వారా ? ఏవిధంగా police

వారు orders మీద locate చేశారు? తిరిగి orders ఇచ్చిన తరువాత ఎందుకు వారు తమ స్వాధీనంలోకి తీసుకోకుండా విడిచిపెట్టారు? ప్రభుత్వం enquiry చేసిందా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—cease చేయడానికి powers వున్నాయి. General గా land revenue recovery Act ప్రకారం, డబ్బు వచ్చేది వుంటే cease చేయడానికి powers వున్నాయి. కాని cease చేయడంకూడా కష్టం అవుతుంది. దానిలో ఇబ్బంది వుంది. cease చేసిన తరువాత, what is the condition of the engine, what is the condition of the tractor? ఇవి అన్నీ వున్నాయి. cease చేసి తాలూకా office లో పడవేస్తే ఒక nut వుండదు, bolt వుండదు. ప్రభుత్వం తీసుకుంటుందని కాదు. ఎవరో తీసుకుంటారు. ఈ కష్టాలు వున్నాయి. కాని అది అంతా నేను చెప్పాను. I am sorry, there is delay. There is something fishy about this. I am enquiring into the matter.
తప్పకుండా enquiry చేసి, who is at fault అనేది కనుక్కొని చెబుతాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—అధ్యక్షా, చిన్న విషయం. 1.27 వేల రూపాయలు అన్నారు. కొన్నవారు ఎవరు? అమ్మినవారు ఎవరు? అసలు వారు ఏమైనా చెల్లించారా ?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—నేను చెప్పిన దానిని వారువినలేదేమో, I have told that in the beginning itself that about four thousand and odd was paid. అమ్మినవారు సంజీవరెడ్డి alleged కొన్నవారు Seetharami Reddy

*Mr. Deputy Speaker.*—The answers for the other questions will be placed on the Table of the House except questions Nos. 616, 620 and 621.

## Bella Vista Palace

**616—**

* 1465 *Q.*—*Sarvasri A. Sarveswara Rao and V. Satyanarayana.* —Will the hon. Minister for Public Works be pleased to state:

(*a*) whether Govenment rented out 'Bella Vista' Palace for Rs. 1,500 per month though its standard rent was Rs. 11,000;

(*b*) whether Government agreed to bear half of the expenditure of Rs. 7,000 on the maintenance of gardens; and

(c) whether this concession will be treated as grant to the Administrative Staff College?

*The Miniser for Public Works (Sri T. V. Raghavulu).*—

(a) The answer is in the affirmative.

(*b*) The answer is in the affirmative.

(c) The answer is in the negative.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :—ఈ సందర్భంలో ఇచ్చిన concession కాకుండా ఈడబ్బు విరాళంగా ఇచ్చినట్లు ఎందుకు adjust చేసుకోకూడదు? College కి సహాయం చేయవలసిందే చేస్తున్నాము. ఫరవాలేదు. Concession ఇస్తే మనకు పేరు ప్రఖ్యాతలు లేకుండా పోతున్నవి, ఈడబ్బు adjustment లో concession మీద ఇవ్వడం, మొత్తం 11 వేల రూపాయల్ని అద్దె తీసుకుంటాము. garden ఖర్చులు వాళ్ళనే పూర్తిగా పెట్టుకోమని చెప్పండి. మనం contribution గా ఇస్తే బాగుంటుంది. దానికి ప్రయత్నం చేస్తారా? ఈ college వల్ల ప్రత్యేకంగా ఆంధ్ర ప్రదేశ్‌కు ఏర్పడిన ప్రయోజనం ఏమిటో చెబుతారా?

శ్రీ టి.వి. రాఘవులు :— Grants-in-aid గా ఇవ్వడం మంచిదే కాని అసలు ఈ భవనాన్ని విద్యాసంస్థకు అమ్మడానికి Government నిర్ణయం చేసింది. అందుచేత ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— ఎంతకు అమ్ముచున్నారండి కొంచెము approximate గా చెప్పండి.

శ్రీ టి.వి. రాఘవులు :— 10 లక్షలకు అమ్ముతున్నారండి.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య :—ప్రభుత్వానికి 10 లక్షలకు అమ్మాలనే ఉద్దేశం వున్నట్లుగా చెబుతున్నారు. చాలా ప్రభుత్వ office లు అద్దె కొంపలలో వున్నాయి. కొన్ని కొన్ని సందర్భాలలో వాళ్ళను పీకి పారవేయడం జరుగుతున్నది. అటువంటప్పుడు మనకు వున్న భవనాలను అమ్మవలసిన అవసరం ఏమి వచ్చింది? మనం అద్దెకొంపలలో వుండవలసిన అవసరం ఏమి వచ్చింది?

శ్రీ టి. వి. రాఘవులు :—అటువంటి విద్యా సంస్థ హైదరాబాదులో వుండడం మన రాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా చాలా మంచిదనే భావంతో మేము చేస్తున్నాము.

శ్రీ ఎం. రామ్‌గోపాల్‌రెడ్డి :—అందులో వున్న భూమి ఎంత? building ఎంత? ఇప్పుడు హైదరాబాదులో గజానికి రూ. 50 లు వున్నది. ఇవి తీసుకుని estimate తయారు చేసినట్లులేదు. మొత్తానికి అమ్మదలచుకున్నారా?

శ్రీ టి. వి. రాఘవులు :—మొత్తానికే అమ్ముతున్నాము.

మిస్టర్ డిప్యుటి స్పీకర్ :—ఆ విషయం దృష్టిలో పెట్టుకున్నారా అని అడుగుతున్నారు.

శ్రీ టి.వి. రాఘవులు :—కేవలం వ్యాపారదృష్టితో hotels నడిపితే ఎంత వస్తుంది, business చేస్తే ఎంత వస్తుంది అనేది కాకుండా విద్యాసంస్థకు ఇస్తున్నాం అనేదే బాగా దృష్టిలో పెట్టుకుని రు. 10 లక్షలకు ఇవ్వడానికి నిర్ణయం చేసారండి?

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—నా అభిప్రాయం అటువంటి విద్యాసంస్థ హైదరాబాదులో వుండకూడదనికాదు. వుండవలసిందే. అటువంటిది కట్టుకోగలిగిన స్తోమతు కేంద్ర ప్రభుత్వానికివుంది. అటువంటిది కేంద్ర ప్రభుత్వానికి మనం అంత చౌకగా ఎందుకు ఇవ్వవలసి వచ్చింది? దీనిని ప్రభుత్వం వారు గుర్తులో వుంచుకుంటారా?

శ్రీ టి.వి. రాఘవులు :—కేంద్ర ప్రభుత్వం మనకు ఏమి ఇవ్వడంలేదు. విద్యాసంస్థకు మనం ఇస్తున్నాము.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:—అది కేంద్ర ప్రభుత్వం నడిపే విద్యా సంస్థ. వారికి డబ్బు దండిగావుంది. వారు కట్టుకోగలరు. అది ఇక్కడ వుండవలసిన అవసరం వుంది. అటువంటప్పుడు మనం చౌకగా ఇవ్వవలసిన అవసరం ఏమి వచ్చింది? అది వారు చెప్పకుండా evade చేస్తున్నారని నా అభిప్రాయం.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :—అధ్యక్షా, ఇది P.W.D. valuation చేసిన పదిలక్షలా? లేక lumpsum గా వేసేదా?

శ్రీ టి.వి. రాఘవులు :—లంప్‌సంగా వేశారండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—పిల్లలమర్రిగారు valuation చేసి ఇచ్చిన తరువాతనే ఏదైనా కేటాయించారా అని అడిగినారు.

శ్రీ టి.వి. రాఘవులు:—అసలు ఆసంస్థ రాకముందే Prince of Berar దగ్గర వుండేటప్పుడె వారు మాట్లాడు కుంటున్నారండి. తరువాతనే ఆసంస్థ వచ్చింది. విద్యాసంస కదా అనే అభిమానం పురస్కరించుకుని, నామినల్ రెంట్ ఇవ్వమని అడిగినప్పుడు....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—మీరు పదిలక్షలకు ఇవ్వండి, అయిదు లక్షలకు ఇవ్వండి, అది వేరే విషయం. But has it not been estimated by the Public Works Department that the value of it is so much?

*Sri T. V. Raghavulu*:—I don't have particulars.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :—Procedure ఏమిటంటే గవర్నమెంటు యిళ్లు అవీ అమ్మేటప్పుడు P.W.D. valuation చేయాలని ఒక రూలు వుందికదా; ఆ రూలు relax చేసి మామూలుగా వేశారా? ఈ సందర్భంలో మన హైదరాబాదు హౌస్‌కు డబ్బు ఇవ్వకుండా సెంట్రల్ గవర్నమెంటు 50 లక్షల దగ్గరనుంచి బేరం ఆడుతున్నారు. మనం ఉదారంగా వుంటే మంచిదేననుకొండి. P.W.D. valuation అయినా చేయకుండా ఏల చేస్తున్నారు?

(No answer)

*Dr. T. V. S. Chalapathi Rao.*—At least can the hon. Minister tell the House about the book value of the building?

*Mr. Deputy Speakear.*—He has not got the estimate and the value of the building.

*Sri Tenneti Viswanatham.*—The book value will be zero if the depreciation is taken away. But the book value is not the test. It must be balanced by something else.

శ్రీ టి.వి. రాఘవులు :—ఇదివరకే సుమారు ఐదు లక్షల రూపాయలు కాలేజివారు దీనిమీద ఖర్చు పెట్టారండి. తరువాత ఈ సేల్ డీడ్ వ్యవహారంలో మాత్రం C. E., Roads & Buildings ను ఇప్పుడు associate చేసినట్లుగా వుంది. ఇది నా దగ్గర వున్నటువంటి information.

## BUS SERVICE FROM HYDERABAD TO SRISAILAM

**620—**

* 1962 Q.—*Sri Y. Peddayya*.—Will the hon. Minister for Labour and Transport be pleased to state:

(a) whether any proposal is under consideration of the Government to run a bus service between Hyderabad and Srisailam.

(*b*) if so, the details of the route; and

(*c*) from what date the same will be run?

*The Minister for Labour and Transport (Sri B. V. Gurumoorthy)*.—(a) There is no proposal under consideration of the Corporation at present for operating a direct service between Hyderabad and Srisailam.

(*b*) Does not arise.

(c) Does not arise.

శ్రీ వై. పెద్దయ్య :—శ్రీశైలంలో పెద్ద ప్రాజెక్టు కడుతున్నారు. అటువంటి చోటికి హైదరాబాదునుండి బస్సులు వేయడానికి వున్న ఇబ్బందులు ఏమిటో చెబుతారా ?

శ్రీ బి.వి. గురుమూర్తి :—డామ్‌సైట్ దగ్గర ఇంకా ప్రాజెక్టు పూర్తికాలేదు. అది మొదటి కారణం. రెండవది హైదరాబాదునుండి కల్వకుర్తికి హైకోర్టు స్టే ఆర్డరు వున్నది. అ 'స్టే' వెకేట్ కానంతవరకూ R.T.C. బస్సు నడపడానికి వీలులేదు.

శ్రీ పి. సుబ్బయ్య:—శ్రీశైలం దేవస్థానం వరకూ అన్ని ప్రాంతాలనుంచి బస్సులు వస్తున్నాయి. ఇక్కడినుంచి ఈగలపెంటవరకూ బస్సు వుంది కాబట్టి అక్కడనుంచి ఇక్కడకు నడపడానికి చాలా వీలుగా వుంటుంది, ఒక్క project area కు తప్ప. అందువల్ల అక్కడి నుంచి ఇక్కడికి బస్సులు నేయడానికి ప్రయత్నిస్తారా ? ఆ ప్రాంతంలో బ్రిడ్జికూడా వుంది. ఇప్పుడు కార్లు అవికూడా వస్తున్నాయి. అందువల్ల అక్కడినుంచి ఇక్కడకు బస్సులు నడిపే ఆలోచన చేస్తే చాలా బాగుంటుంది.

శ్రీ బి. వి. గురుమూర్తి :—దానిని గురించి నేను మనవి చేసినాను అధ్యక్షా.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—కల్వకుర్తి బస్సు విషయంలో హైకోర్టు రిట్ వున్నందువల్ల, 'స్టే' వుందన్నారు. కల్వకుర్తికి నడిపేట్లయితే 'స్టే' అడ్డువస్తుంది కాని శ్రీ శైలానికి నడపడానికి అభ్యంతరం ఏమీ వుండదు.

శ్రీ బి.వి. గురుమూర్తి :—అది ఆ రూట్ మీద వుందండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అది నాకు తెలుసు. కాస్త వారు నేను మాట్లాడిన తరువాత జవాబు చెబుదురు గాని. హైకోర్టు, రూట్ గనుక ఒక main route వున్నట్లయితే అది extension వరకూ వుంటే నడుముగా వెయ్యడానికి వీలులేదు కాని, నడుంగా రూట్సులో గనుక stay వుంటే R.T.C. direct route తీసుకోవచ్చు. ఆ విధంగా చలా జరుగుతున్నాయి. అసలు అక్కడకు బస్సులు నడపాలనే ఉద్దేశ్యం గనుక వున్నట్లయితే అవకాశం వున్నప్పటికీ డైరెక్టు రూటు ఎందుకు తీసుకోలేదు? R.T.C. ఎందువల్ల అన్యాయం చేశారు ?

శ్రీ బి.వి. గురుమూర్తి :—ఇక మీరు కూర్చోండి. నేను చెబుతాను. అధ్యక్షా, నేను మనవి చేసినాను. ఒక రూటు ఇప్పుడు మహబూబ్‌నగర్ నుండి డాం సైటువరకూ పోవుచున్నది హైదరాబాదు నుండి డైరెక్టుగా నడపాలంటే డాంసైటు వరకూ పోవడానికి ఎగ్రాతమే వీలున్నది కాని శ్రీ శైలం దేవస్థానం దగ్గరకు పోవడానికి (ఓడ్డి సేన్స్ చేయునంత ఎరకూ వీలులేదు. రెండవది హైదరాబాదునుండి కల్వకుర్తికి హైకోర్టు 'స్టే' వున్నదని నేను మనవి చేశాను. అది వున్నప్పటికీ నడపడానికి వీలు వున్నదని అన్నారు. డైరెక్టుగా ఏదైనా వుందా అని అడుగుతున్నారు. అటువంటిదేమీ లేదని మనవి చేస్తున్నాను. డామ్ కట్టిన తర్వాత తప్పకుండా బస్సు వేయడానికి R.T.C. వారు బహుశ: సిద్ధం అవుతారు.

## Bus service from Hyderabad to Kalwakurthi

**621—**

* 1061 Q.—*Sri Y. Peddayya.*—Will the hon. Minister for Labour and Transport be pleased to state:

(a) the reasons why the Road Transport Corporation bus service run from Hyderabad to Kalwakurthi during 1964-65 has been stopped;

(b) whether the Government propose to stop the private bus service and restore the Road Transport Corporation buses; and

(c) if so, when?

*Sri B. V. Gurumoorthy.*—(a) The Road Transport Corporation bus service on the route "Hyderabad to Kalwakurthi' was stopped due to stay orders passed by High Court of Andhra Pradesh in a W.P. during 1964-65;

(b) and (c) The private operators have filed another writ petition in High Court in respect of this ruote in December 1965. The Andhra Pradesh State Road Transport Corporation proposes to restore its services as soon as the stay order granted by High Court in the subsequent writ petition is vacated.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—R.T.C. line వుండడానికి కారణం ఏమిటి? ఇతరులు వ్యాజ్యం వేయడానికి కారణాలు ఏమిటి? ఎవరు వేశారు?

శ్రీ బి.వి. గురుమూర్తి :—ఈ రోడ్డుపైన ప్రయివేటు ఆపరేటర్సు బస్సులు నడుపుతున్నారు. వారు 'రిట్' వేశారు. రోడ్డు మెటల్ కాగానే R.T.C. బస్సులు వేయాలని అభిప్రాయంతో కోరడం జరిగింది. వారు అభ్యంతరం పెట్టి హైకోర్టుకు వెళ్లారు. ఈ స్కీము సరిగానే వుందని హైకోర్టు చెప్పిన తరువాత అదే ఆపరేటర్సు మళ్లీ సుప్రీంకోర్టుకు పోయినారు. సుప్రీంకోర్టువారు కూడ అదే విధంగా confirm చేసినారు. చేసిన తరువాత R.T.C. వారు నాలుగు సర్వీసులు వేయాలనే వుద్దేశ్యంతో R.T.O. Nalgonda కు application పెట్టుకోవడం జరిగింది. దానిమీద R.T.O. గారు ప్రైవేటు ఆపరేటర్సుకు తాము బస్సులు withdraw చేసుకోవాలని R.T.C. వారు బస్సులు నడుపు కుంటారని చెప్పారు. అయితే అది సరైంది కాదు; R.T.A. ఎదురుగా పెట్టకుండా ఇది చేసినారు కనుక ఇది చెల్లడానికి వీలులేదని హైకోర్టుకు పోయినారు. కాని ఈలోగానే R.T.O. Nalgonda withdraw కూడా చేసినారు. కాని హైకోర్టువారు మాత్రం 'stay' ఇచ్చినారు. Stay vacate చేయించడానికి R.T.C. ప్లీడర్లూ, ప్రభుత్వం వారు కూడా ప్రయత్నిస్తున్నారు. అది vacate అయిన తరువాత R.T.C. బస్సులు నడపడానికి వీలుంటుంది

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య :—ఇందులో గవర్నమెంటు లాలూచీ వున్నట్టుగా వుంది. R.T.A. తరఫున వెళ్లకుండా, irregular గా వుండడంకోసం కావలసిన prerequisites అన్నీ తయారుచేసి అవతల పార్టీ హైకోర్టుకి వెళ్లే అవకాశం create చేసేశారా?

శ్రీ బి.వి. గురుమూర్తి :—R.T.O. Nalgonda చేసినారంటే గవర్నమెంటు అంటా రేమిటి? ఆఫీసరు అది చేసినారు. Withdraw కూడా చేసినారని మనవి చేసినాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—నా point ఒకటండి. Prerequisites లోనే defects తయారుచేసి అవతల పార్టీ మనకు interested కనుక వారికి కావలసిన opportunity ఇచ్చారా?

శ్రీ బి.వి. గురుమూర్తి :—ఏమైనా procedural defects వుంటే వాటిని సరిదిద్దడానికి యత్నాలు జరుగుతున్నాయి. ఆయన withdraw కూడా చేసినాడు. హైకోర్టులో ప్లీడర్లు ఆర్గుమెంటు చేస్తున్నారు. అది vacate అయిన తరువాత start చేస్తారు.

శ్రీ జి. లచ్చన్న :—ఆ ప్రయివేటు ఆపరేటర్సు ఎవరో చెప్తారాండి?

*Sri A. C. Subba Reddy.*—While answering the previous Question (608) I have omitted to say.

The owners of the tractors are: Sri Veerabhadra Gowd is one and the other owner is Siddanna Gowd and that is for Mr. H. Sanjiva Reddy.

శ్రీ జి. లచ్చన్న :—ఆ వీరభద్రగౌడ్ యొక్క initial, village name చెబుతారా ?

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

### Milk Project at Vijayawada

**621—(C)**

* 2743-W Q.—*Sri V. Viswesvara Rao.*—Will the hon. Minister for Irrigation and Agriculture be pleased to state:

(a) whether it is a fact that milk project is under construction at Vijayawada and if so, when it was started;

(b) whether the project will be completed by the end of the Third Plan;

(c) when the project is likely to be commissioned and what are the reasons for the delay in execution of the project; and

(d) whether it is a fact that the department is not collecting all the milk offered to them?

*Sri A. C. Subba Reddy.*—(a) Yes, Sir. The work was started in the beginning of 1964.

(b) Yes, Sir. Only to the extent of civil works.

(c) By the middle of 1966. The delay in execution is due to:—

(i) Foundation problems arising out of the need for constructing a building designed for heavy working loads, especially in black cotton soil.

(ii) Non-receipt of a part of the imported equipment supplied by the UNICEF.

(d) No, Sir. Only sub-standard milk is not being accepted.

శ్రీ. వి. విశ్వేశ్వరరావు :—క్లాజు (d) కి సమాధానం 'no' అన్నారు. అంటే పాలు నిరాకరించడంలేదు అన్నారు. కాని నిరాకరిస్తున్నారు. ఈ సంగతి మంత్రిగారికి కూడా తెలుసు. project ఇంకా రాలేదు కాబట్టి, అక్కడ వాటిని ఉపయోగపరచడానికి వీలులేదు కాబట్టి, తీసుకున్న పాలు బెజవాడలోనో, హైదరాబాదులోనో అమ్మడానికి అవకాశం లేదు కాబట్టి మేము

తీసుకోవడంలేదు అని చెబుతున్నారు. ధరకూడా తగ్గించారు. మీరు లేదని చెబుతున్నారు. అసలు అనుకున్న ప్రకారం ప్లాను ఎందువల్ల జరగలేదు ?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—ఎండాకాలంలో పాలు తక్కువ వస్తాయి. అందువల్ల ఇచ్చిన పాలన్నీ తీసుకొన్నాం. వానా కాలంలో జాస్తీ పాలొస్తాయి అప్పుడు కొంత restriction వుంది. తరువాత ఈ project ఎందుకు కాలేదంటే—ఆకొండ ప్రక్కన foundation చాలా బాగుంటుందని అనుకున్నాం. అది బంకమట్టినేల అయిపోయింది. పెద్ద foundation వేయవలసి వచ్చింది. అందువల్ల ఇది కొంత ఆలస్యం అయింది. 1966 మధ్యలో యిది పూర్తి అవుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—పాలధర నిర్ణయించే సమయంలో producer కు వీలైనంత తగ్గించుతూ, హైదరాబాదులో పెంచుతున్నారు. దానికి కారణం చెప్పగలరా?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి:—ఇక్కడ పెంచలేదు. అక్కడ పెంచే ఇక్కడ పెంచారు. విజయవాడలో లీటర్‌కు 5 పైసలు పెంచారు. అది ఇక్కడ పెంచలేదు. ఇక్కడ పెంచితే ప్రభుత్వానికి లాభం వస్తుంది. కాని ఇక్కడ పెంచినట్లు కనపడడంలేదు.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు :—ఈ ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యం కావడమునకు కారణం భూమి మంచిది కాక పోవడమని చెప్పారు. పరిశీలన చేయకుండా select చేసినవారెవరో మంత్రిగారు సెలవిస్తారా ?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—Site మంచిదే. మరొకచోట అయితే దానికంటె ఎక్కువధర అవుతుంది ?

శ్రీ ఎం. లక్ష్మణస్వామి (కంకిపాడు):—వేసవికాలంలో పాలు తీసుకొంటున్నామంటున్నారు. వేసవి కాలంలో తీసుకొంటున్నట్లుగా పాలు తీసుకొంటున్నారా లేక వర్షాకాలంలో ఎక్కువ తీసుకొనడానికి నిరాకరిస్తున్నారా ?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—నిరాకరించడ మనేదిలేదు. ఎక్కువగా కొంటున్నారు. Booths ఎక్కువ పెడుతున్నారు. ఆస్పత్రులకు సరఫరా చేస్తున్నారు. ఇంతకాలం ఇచ్చినదానికంటే వర్షాకాలంలో తక్కువ తీసుకొనడం లేదు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—Site మంచిదే. foundation వల్ల ఆలశ్యమైనదని చెబుతున్నారు. అమెరికా సహాయం అందక పోవడంవల్ల ఆలస్యం అయినదా ? ఇస్తామని వారు ఎందుకు ఆలశ్యం చేశారు ? Site defect అంటున్నారు. ముందు పరిశీలన లేదా ? పై భాగం కాకుండా లోపలి భాగం కూడా ప్రభుత్వం వారు చూశారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—రైల్వే site కు కావలసి వచ్చింది. select చేశారు. Foundation సరిగా వుంటుందా లేదా అనేది చూడబడలేదు. Easy గా వుండే site select చేశారు. Then we have begun construction. Machinery

అమెరికా నుండి వచ్చింది. ఒక part రాలేదు అది రానిదే ఏమీ చేయలేము. Machinery రాలేదని చెప్పలేదు.

శ్రీ కాకాని వెంకటరత్నం (వుయ్యూరు) :—ప్రతిచోటా పాల సేకరణ విషయంలో పెద్ద గోడవ జరుగుతుంటే వారు ఇస్తున్న పాలకు 30 పైసలు తరుగుతున్నది. ఇప్పుడు రూపాయికి పైగా పాలు అమ్ముతున్నారు. ఇటువంటి పరిస్థితులలో రైతులకు చాలా అన్యాయం జరుగుతున్నదా. లేదా? ఈ విషయము అక్కడి రైతులు మంత్రి గారికి represent చేశారు. ఇంతవరకు చర్య తీసుకొనక పోవడం అన్యాయం కాదా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—Represent చేశారు. వారే represent చేశారు. అప్పుడు litre కు 5 న. పైసలు ఎక్కువ ఇచ్చాననుకొంటాను. 30 న. పైసలనేది లేదు. It depends upon the fat contents. 50 న. పైసలకు తక్కువ అసలు లేదను కొంటాను. ప్రశ్న వేసేప్పుడు 20, 30 పైసలంటే ఏమనుకొంటారు ప్రజలు ?

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—Fat contents ను బట్టి ధర ఇస్తున్నారని అన్నారు. దానికి minimum rate fix చేయాలని ప్రభుత్వానికి వారు represent చేసుకొన్నారా ? వారికి వచ్చిన ఇబ్బంది ఏమంటే ప్రభుత్వంతో ఒప్పందం చేసుకొన్నారు కాబట్టి మీదగ్గర తీసుకొనమని hotel keepers నిరాకరిస్తున్నారు. పాలన్నీ పుచ్చుకొని milk products చేసుకొనవచ్చు. కాని వారిని ఇరుకున పెట్టారు. వారికి ఇప్పుడు customers పోయారు. ఈ రెండు మంత్రిగారి దగ్గరకు వచ్చాయి. అవి మరొకసారి పరిశీలన చేస్తారా ?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—వచ్చాయి. వారిని satisfy చేశాము. They are not so unreasonable. ఇప్పుడు పాల వస్తువులు చేయడానికి factories కావాలి. వస్తే $2\frac{1}{4}$ లక్షల లిట్టర్సు పాలు కావాలి. ఇప్పుడు 15, 20 వేల లిటర్ల సప్లయి వుంది. Factory తయారు కానిదే పాలు తీసుకొని ఏమిచేయాలి. పారపోయాలంటారా ? లేకపోతే నెయ్యిగాని, పాల కోవాగాని చేయాలా, అది Co-operative societies చేయాలి గాని ప్రభుత్వం చేయలేదు. I appealed to them. I think they are satisfied. I have given sufficient rate. Contents seasonal గా change అవుతాయానేది variations బట్టి ఒప్పుకొన్నాను. I think I have satisfied the ryots.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— satisfiy చేశామంటున్నారు. points కొంతవరకు అవగాహనకు వచ్చినట్లుగా కనిపిస్తున్నది. కాని వారు మాత్రం satisfy కాలేదు.

### BRIDGE ACROSS VEGAVATI RIVER

**621--A.**

* 2744-*K Q*.—Sri V. *Krishnamurthy Naidu*.—Will the hon. Minister for Panchayati Raj be pleased to state:

(*a*) whether construction of a bridge across Vegavati river near Pinapenki village in Bobbili taluk, Srikakulam district is technically sanctioned;

(b) if not, the reasons therefor; and

(c) when the execution of the work will be commenced?

*The Minister for Panchayati Raj (Dr. M. N. Lakshminarsiah).*
(a) Yes, Sir.

(b) Does not arise.

(c) The execution of the work will be taken up after observing the formalities regarding the entrustment of the work.

శ్రీ. జి. లచ్చన్న :—ఎప్పటికి అవుతుంది ? టైమ్ లిమిట్ చెబుతారా ?

డాక్టర్ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య :— మొన్ననే టెక్నికల్ శాంక్షన్ అయినది. 2.61 lakhs. Tenders called for—

CITY BUSES IN VIJAYAWADA

**621—B.**

* 2743-*F Q.—Sri V. Viseveswara Rao.*—Will the hon. Minister for Labour and Transport be pleased to state:

(a) whether the Government have taken steps to increase the number of city buses in Vijayawada as promised in December 1965; and

(b) if so, the number of buses proposed to be increased together with the routes on which they are proposed to be run?

*Sri B. V. Gurumoorthy.*—(a) *and* (b) The Government have approved the modified scheme of Krishna district of the Andhra Pradesh State Road Transport Corporation on 24-2-1966 wherein the town services of Vijayawada were excluded. It is now open to the Regional Transport Authority, Krishna to take necessary steps to increase the number of town service buses, wherever there is need.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—గవర్నమెంట్‌వారు సంవత్సరం నుంచి వాగ్దానాలు చేస్తున్నారు. ఇప్పటికైనా formalities పూరి అయి విజయవాడ R.T.A. కు ఆర్డర్సు వెళ్లటం, దారిలోనే ఉన్నవా ?

శ్రీ బి.వి. గురుమూర్తి:—24–2–66 న అవి స్పష్టంగాచెప్పాను. R.T.A. కుపోయింది. It is now open to the R.T.A. to increase the number of buses according to the need.

*Sri V. Viswesvara Rao.*—I met the Collector on 26-2-1966. He told me he has not received any orders. Hon. Minister says that orders were issued.

*Sri B. V. Gurumoorthi.*—It is a matter of two days. It is possible the orders might have been in transit.

*Mr. Deputy Speaker.*—That does not make much difference.

## WRITTEN ANSWERS TO QUESTIONS

### PASTEURISING PLANT AT VIJAYAWADA

**609—**

* 1263 *Q.—Sri P. O. Satyanarayana Raju (Kosigi).*—Will the hon. Minister for Irrigation and Agriculture be pleased to state:

(a) whether it is a fact that the Government is contemplating to instal a pasteurising plant at Vijayawada.

(b) if so, whether the investigation is completed;

(c) whether there is any likelihood of getting any foreign-aid for setting up of the above plant; and

(d) if so, the quantum of aid to be given by any foreign country?

A.—(a), (b) and (c) Yes, Sir.

(d) About Rs. 40 lakhs worth of machinery from the UNICEF.

### EXCLUSION OF PONNUR FROM PONNUR PANCHAYAT SAMITHI

**610—**

* 19 (4008) *Q.—Sri P. Rajagopal Naidu.*—Will the hon. Minister for Panchayat Raj be pleased to state:

(a) whether the Government notified excluding Ponnur Municipality from Ponnur Panchayat Samithi; and

(b) if not, the reasons therefor?

A.—(a) No, Sir.

(b) The matter is under examination.

ELECTIONS TO CHINTAPALLI PANCHAYAT SAMITHI

611—

* 1150 Q.—*Sri D. Kondala Rao.*—Will the hon. Minister for Panchayati Raj be pleased to state:

Whether it is a fact that elections have been conducted to Chintapalli Panchayat Samithi, Visakhapatnam district, in spite of the fact that writ petitions pertaining to 15 village panchayats were pending in the High Court?

A.—Yes, Sir.

MEMORANDA BY THE SECRETARY, RATE PAYERS ASSOCIATION, GOLLAPROLU

612—

* 1779 (M) Q.—*Sri N. Prasada Rao.*—Will the hon. Minister for Panchayati Raj be pleased to state:

(a) whether it is a fact that Sri Mogili Suryarao, Secretary Rate Payers Association, Gollaprolu, East Godavari district has submitted two memoranda, dated 27-7-1965 and 6-8-1965 to the Commissioner, Panchayati Raj in regard to misappropriation of funds under fresh water schemes to the tune of Rs. 10,000.

(b) whether any enquiry was conducted in this regard and what are its findings;

(c) the names of the guilty persons and their status; and

(d) what action was proposed to be taken to recover the misappropriated amount?

A.—(a) Yes, Sir. Two meronada have been received from the Secretary, Rate Payers Association, Gollaprolu, East Godavari district, stating that the President, Gollaprolu Panchayat is misusing the funds sanctioned by the Panchayat Samithi for fresh water supply scheme.

(b) The Superintending Engineer (Local Administration), Eluru, was requested to enquire into this allegation who has instructed the Executive Engineer, Zilla Parishad, Kakinada, to enquire and to submit a detailed report. According to the report received from the Executive Engineer (Zilla Parishad), Kakinada, sent through the Superintending Engineer (Local Administration), Eluru, there is no misappropriation of funds so far as works are concerned as they were executed as per the estimates.

(c) and (d) Do not arise.

MISAPPROPRIATION OF FUNDS BY THE KOLANUPAKA VILLAGE PANCHAYAT PRESIDENT

**614—**

* 1116 Q.—*Sri A. Ramachandra Reddy (Bhongir)*.—Will the hon. Minister for Panchayati Raj be pleased to state:

(a) whether it is a fact that the Sub-Collector, and Divisional Panchayat Officer, Bhongir found that the President of Kolanupaka village misappropriated the panchayat funds; and

(b) if so, the action taken by the Government against him?

A.—(a) Yes, Sir. The Collector, Nalgonda has reported to Govenrment that the Sarpanch has committed some serious irregularities in the administration of the Gram Panchayat;

(b) Government issued a show cause notice and the reply of the Sarpanch is under examination.

HOSPITAL ON CO-OPERATIVE BASIS

**615—**

* 1515 Q.—*Sarvasri A. Sarveswara Rao and V. Satyanarayana*.—Will the hon. Minister for Co-operation be pleased to state:

(a) whether Government have a proposal to establish a hospital on co-operative basis as an experimental measure; and

(b) if not, will the Government propose to give the financial help to persons or doctors that establish a hospital on co-operative basis?

A.—(a) Representation sent by the President, Panchayat Samithi, Bhogapuram, Visakhapatnam district to organise a medical aid co-operative society at Savaravalli in Bhogapuram Pachayat Samithi of Visakhapatnam district is under consideration of the Government.

(b) No such general proposal is under consideration of the Government.

SIRPUR KAGAZNAGAR REHABILITATION BUILDINGS

**617—**

* 647 Q.—*Sri A. Venkateswara Rao (Narasampet)*.—Will the hon. Minister for Public Works be pleased to state:

(a) whether it is a fact that an extra amount of 37 per cent of the estimated amount was sanctioned to the contractor on

the work of Sirpur Kagaznagar Rehabilitation Buildings, Adilabad district, this year, 1965; and

(*b*) if so, the reasons therefor?

*A*.—(a) The work has been let out on 9.85 per cent excess over the estimate and not on 37 per cent.

(*b*) The working conditions prevailing in the area were difficult and the works were to be executed within a short period. Further, there was scarcity of water particularly during the summer season and it was difficult to get water near the work site. For those difficulties, no contractor was coming forward to execute the work in the area. In view of the above and the fact that the work was of urgent nature, the lowest tender, out of the two quotations received, was negotiated and the work was let out to the contractor on 9.85 per cent excess over the sanction estimated

REMOVAL OF INTERIM MAHANT OF HATHIRAMJI MATH

**618—**

* 1508 *Q.—Sarvasri A. Sarveswara Rao, V. Satyanarayana and P. O. Satyanarayana Rju.*—Will the hon. Minister for Law and Prisons be pleased to state:

(*a*), whether the Government issued orders for the removal of Sri Digyadarsan Rajendra Ramadossje, interim Mahant of Sri Hathiramji Math of Tirupathi in September, 1965; and

(*b*) if so, the reasons therefor?

A.—(*a*) The answer is in the negative. Orders were issued keeping the interim Mahant under suspension pending enquiry into the charges framed against him.

(*b*) In view of the several deliberate acts committed by the interim Mahant undermining the prestige of Math, and squandering the funds, *etc*., it was decided to keep him under suspension in order to safeguard the funds and for proper administration of the Math.

VENKATESWARASWAMI TEMPLE AT MANYAMKONDA

**619—**

* 1239 *Q.—Sri M. Ram Reddy.*—Will the hon. Minister for Law and Prison be pleased to state:

(*a*) whether the assets and accounts of Manyamkonda temple of Sri Venkateswaraswamy were scrutinised for the past five years; and

(b) if so, what were the results?

A.—(a) The assets and accounts have been checked from 1962-63 to 1964-65.

(b) No defects were found in the maintenance of these accounts.

## BUSINESS OF THE HOUSE

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— శ్రీ వంకా సత్యనారాయణగారూ, మీ ప్రశ్న postpone చేయమన్నారా ?

శ్రీ వంకా సత్యనారాయణ :— ఎల్లుండికి చేయండి.

సహకారశాఖామంత్రి ( శ్రీ టి. రామస్వామి ) :— 10 వ తేదీకి చేయండి.

*Mr. Deputy Speaker.*—Yes.

*Sri Ramachandra Rao Deshpande*—I would like to bring to your notice that Mr. V. D. Savarkar died on 27th February, a great patriot of India. Unfortunately there is no condolence resolution. I very much wish that it should come before the sitting is over. Unfortunately it is not given notice of so far. It would have been better if a condolence motion is moved but it is not done. At least I may be allowed to move the resolution in case the Government is not prepared to do so.

## ANNOUNCEMENT

re: G. C. VENKANNA JOINING CONGRESS PARTY

*Mr. Deputy Speaker.*—I have to announce to the House that Sri G. C. Venkanna has joined the Congress.

There is one matter under Rule 74.

*Dr. T. V. S. Chalapathi Rao.*—May I know in this connection whether Sri P. Gunnayya joined the opposition side.

శ్రీ పి. గున్నయ్య :— నేను సంస్కారపక్షంగా ఇటు వచ్చాను. తమ దయ ఈ బెంచీస్పైన ఎక్కువ ఉన్నది. అందుకని ఇటు చూస్తే ఎక్కువ అవకాశం వస్తుందని వచ్చాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—అక్కడే కూర్చోండి (నవ్వు).

# CALLING ATTENTION TO A MATTER OF URGENT PUBLIC IMPORTANCE

## Re: MISAPPROPRIATION BY THE OFFICERS IN CHARGE OF THE FERTILISER DEPOT AT TENALI

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—తెనాలిలో ఫెర్టిలైజర్సు misappropriate చేయడం, కేసులు పెట్టాలని ప్రయత్నించడం మళ్లీ మానుకొనడం, 20 వేల రూపాయల పైచిలుకు లెక్కలలో కనబడుటలేదని చెప్పారు. దానికి సంబంధించిన అధికారులను గురించి ఏమి ఆలోచించారు ? ఇంత పెద్ద బ్లాక్ మార్కెటు బయటపడిన తరువాత కూడ ప్రభుత్వం ఎందువల్ల శ్రద్ధ తీసుకొనకుండ ఉన్నది ? అది ఏమి చేశారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—18–12–65 న ఒక సిగ్నేచరుతేని టెలిగ్రాం వచ్చింది. దానిననుసరించి District Agricultural Officer, Guntur ని ఇది ఎంక్వైరీ చేయాలని ఆదేశించింది ప్రభుత్వం. ఆయన 6–1–66 న తెనాలి వెళ్లి ఆ డిపో ఇన్‌స్పెక్ట్ చేయదలచుకున్నారు. అప్పుడు అక్కడ అప్పయ్యశాస్త్రి అనే Agricultural Extension Officer రెండు దినాలు సెలవులో పోయినందున లేకపోయారు. అందువల్ల వారు వచ్చి మరల 9వ తేదీన పోయారు. అప్పుడు కూడ ఆయన కనపడలేదు; వెంటనే ఆ డిపోను సీలుచేస్తువచ్చి నోటీసు ఇచ్చారు—15వ తేదీన రావలసినదని, check చేయాలని నోటీసు ఇచ్చారు. ఆదినం అప్పయ్యశాస్త్రి కూడ వచ్చారు. Physical verification of stocks జరిగింది. 265,054 మెట్రిక్ టన్సు అమ్మోనియా సల్ఫేట్ –రు. 95,490–44 న. పై.–360 మెట్రిక్స్ టన్స్ లెక్కకు తక్కువగా ఉన్నది. అక్కడ పంచాయితీదారుని పెట్టుకు చేశారు. ఆ పంచాయితీ దార్ల ఎదురుగుండా ఈ అప్పయ్యశాస్త్రి sufficent time ఇస్తే ఇదంతా కట్టి వేస్తానని వప్పుకొని ఒక స్టేటుమెంటు ఇచ్చారు. ఇది జాస్తి డబ్బు involve అయినది కాబట్టి వెంటనే ఆ దినమే పోలీసు స్టేషనులో complaint ఇచ్చారు. –409 I.P.C క్రింద–No. I police station లో as Crime No. 51/66 complaint ఇచ్చారు. Police is making enquiry. ఇందులో legal advice, Legal Dapartment వద్ద అడిగారు, ఇది civil suit వేయువచ్చునా అని. అంటే civil suit వేయవచ్చును–provided he has got properties–అని legal advice ఇచ్చారు. అప్పుడు రెవిన్యూ డిపార్టుమెంటును ఆయనకు ఎంత ఆస్తి ఉందని కనుక్కోవి రు. 73,250 ఆస్తి ఉందని చెప్పిన తరువాత suit వేయాలని అనుకొన్నారు. వేయాలంటే రు. 3,500 towards expenses and Rs. 2,350 as legal fees కావాలని legal advice వచ్చింది. Civil suit వేయుడానికి concerned amount sanction చేయమని ఉత్తర్వు చేశారు. అంతేకాదు, అక్కడ cotton seed మూల్యాన్ని చూస్తే రు. 11,0000 పొట్టు పోయింది–అది ఆడిట్ చేస్తున్నారు. అది అంతా పూర్తిగా తేల్చడానికి ఆడిట్ చేస్తున్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఆ రెండూ ఒక చోటేనా ?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—రెండూ ఒకటే అధికారి క్రింద. Audit staff వేసి ఆడిట్ చేస్తున్నాము. ఇదంతా figures వచ్చిన తరువాత తగిన చర్య తీసుకొనుటకు ప్రయత్నాలు చేస్తున్నాము. ఏదో చేసి ప్రయత్నాలు ఆపేశామను కొనడం పొరపాటు.

## GOVERNMENT RESOLUTIONS

(1) Re: ELECTION OF A MEMBER TO THE ZONAL RAILWAY USERS' CONSULTATIVE COMMITTEE OF THE SOUTHERN RAILWAY FROM 1-4-1966 TO 31-3-1968.

*The Minister for Public Works (Sri T. V. Raghavulu).*— Sir, I beg to move:

"That as the term of the present member of the Zonal Railway Users' Consultative Committee of the Southern Railway will expire on the 31st March, 1966 and the Committee will have to be reconstituted thereafter, the Southern Railway administration have requested the Government to communicate the name of a representative of the Andhra Pradesh Legislature for the term of its office from 1-4-1966 to 31-3-1968, this Assembly do recommend to the Government to communicate to the General Manager, Southern Railway, the name of one Member elected by this Assembly to serve on the Committee for the above period."

*Mr. Deputy Speaker.*—Motion moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, సదరన్ రైల్వేస్ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నదనే అభిప్రాయం లేకుండా ఢిల్లీ, కలకత్తా, మద్రాసులను మాత్రమే ప్రధానంగా వారు గుర్తించుకొని, లోకల్ పాసింజర్స్ కన్వీనియన్స్ విషయంలోగాని, టైమింగ్స్ విషయంలో గాని జోక్యం లేకుండా వ్యవహరిస్తున్నారు. మనం దీనిపైన సీరియస్ ప్రొటెస్ట్ రైల్వే అధారిటీస్‌కు తెలియజేయవలసిన అవసరం ఉంది. ఉదాహరణకు ఒకటి చెబుతాను. సరిగా ఒక ట్రయన్ వచ్చే టప్పటికల్లా, రెండవ ట్రయిన్ బెజవాడ స్టేషన్‌నుండి వెళ్లిపోవడం మామూలైనది. ఒక ట్రయిన్ కూడ పాసింజర్స్‌కు అనుకూలంగాలేదు. హైదరాబాద్ మనకు స్టేట్ హెడ్‌క్వార్టర్స్ అయినప్పటికి హైదరాబాదుకు హెచ్చు ట్రయన్స్ వేసింది లేదు. మనం ఎన్నో ట్రయిన్స్ వేయాలని ఎన్నోసార్లు అడుగుతున్నాము. వారు వేసిన ట్రయిన్స్ అన్నీ మద్రాసు పాసింజర్స్‌కు కన్వీనియంట్‌గా ఉండటం తప్పితే, తెనాలి, రాజమండ్రి, విశాఖపట్నం, నెల్లూరు, అనంతపురం ప్రాంతాలవారికి అనుకూలంగా ఉండేటట్లు రైళ్లు వేసే విషయం ఆలోచించటంలేదు. నేను మనవి చేసేది ఇక్కడనుండి వెళ్లే మెంబర్‌గాని,

గవర్నమెంట్‌గాని మాకు చాలా ప్రొటెస్ట్ వస్తున్నదని చెప్పి, ఆంధ్రప్రదేశ్ యొక్క సౌకర్యాలనుకూడ మీరు గుర్తుంచుకోవాలని వారిని కోరాలని నేను కోరుతున్నాను.

శ్రీ పి. గున్నయ్య :—అధ్యక్షా. . . .

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—దీనిపైన డిస్కషన్ లేదు.

శ్రీ పి. గున్నయ్య :—అధ్యక్షా, ఒక చిన్న విషయం. మేము శ్రీకాకుళం నుండి 673 మైళ్ల నుండి ఇక్కడకు వస్తున్నాము. శ్రీకాకుళంనుండి ఇక్కడకు ఒకటే ఎక్స్‌ప్రెస్, ఒకటే ప్యాసింజర్ ఉన్నది. మద్రాసు, కలకత్తాలకు పది బళ్లు ఉన్నవి. విశాఖపట్నం, విజయవాడలలో ఇండస్ట్రియల్ ఏరియాస్ ఉండటంవల్ల, ఎంతోమంది పాసింజర్స్ ఆ రైళ్లలో ఎక్కి మాకు పడుకోటానికిగాని, కూర్చోటానికిగాని చోటు ఇవ్వరు. మద్రాసు, కలకత్తా ప్రయాణికులకు హెచ్చు సౌకర్యాలు కలుగ జేస్తున్నారు. భారతదేశంలో ముఖ్యమగు మన రాజధాని నగరం హైదరాబాద్‌కు ఒకటే ఎక్స్‌ప్రెస్ నడుస్తున్నది. ఈ శాసనసభా సమావేశం కాలంలోనైనా ఒక స్పెషల్ ట్రయిన్ వేయించండి. లేకపోతే ట్రయిన్‌లో ఫస్ట్‌క్లాస్‌లో కూడ పడుకోటానికి చోటు ఉండదు. మేము శ్రీకాకుళం వెళ్లాలంటే, రైలులో భోజన సౌకర్యంలేదు. నెలరోజులు హాస్పటల్‌లో ఉండి వచ్చిన మనుష్యునికి ఎంత కష్టం అవుతుందో, అంత కష్టం మేము శ్రీకాకుళం రైలులో వెళ్లేటప్పటికి అవుతున్నది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—తమరు డిప్యుటేషన్ తీసుకొని వెడితే అది పరిష్కారం అవుతుంది. తమరు మెంబర్‌లాగా వెడితే ఈ సదుపాయాలన్నీ అక్కడ జరగవచ్చును.

శ్రీ పి. గున్నయ్య :—ఇదివరకే ఎన్నో రిప్రజెంటేషన్స్ ఇచ్చాను. శ్రీకాకుళంనుండి హైదరా బాద్‌కు ఒక మెయిల్‌బండి వేయించి, అందులో భోజన సదుపాయాలు, మంచి నీటి సదుపాయాలు కలుగజేయించాలి. అధ్యక్షా, అది తమరు చేయించాలి. మేము చెబితే వినరు. ప్రభుత్వంచేత తప్పని సరిగా ఇంకో ట్రయిన్ వేయించి, మా సభ్యులయొక్క గౌరవాన్ని. హక్కులను కాపాడవలసిందిగా వినయ పూర్వకంగా ప్రార్థిస్తున్నాను.

శ్రీ టి.వి. రాఘవులు :—అధ్యక్షా, గౌ. సభ్యులు శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్యగారు, గున్నయ్యగారు చెప్పిన విషయాలు ఇప్పుడు ప్రతిపాదించిన కమిటీ కనుక జాగ్రత్తగా పనిచేస్తే, ఆ ఇబ్బందులు కొంతవరకు తగ్గించటానికి వీలుంటుంది. నంబర్ ఆఫ్ ట్రయిన్స్ విషయంలో, టైమింగ్స్ విషయంలో రైల్వేవారు మనలను, గౌరవ సభ్యులను కూడ కన్‌సల్ట్ చేస్తున్నారు. ప్రతి సభ్యుడిని కూడ కన్‌సల్ట్ చేస్తున్నారు. వారి అమూల్యమైన సలహాలు, ప్రజలకు ఉన్న ఇబ్బందులు గురించి రైల్వేవారికి తెలపటానికి ఇదివరకే వారికి—వారు గౌ. సభ్యులుగా ఉన్న కారణంచేతనే ఆ హక్కులు వారికి ఉన్నవి. ఆ హక్కులు వారు చెలాయిస్తే బాగుంటుందని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, . . . . . .

శ్రీ ఎం. వి.ఎస్. సుబ్బరాజు (కొత్తపేట) :—అధ్యక్షా, ఆ రిజల్యూషన్ మీద డిస్కషన్ తీసుకోవటం అంత సవ్యమైన విషయంకాదు. ఇంకా ఇవాళ బడ్జెట్ పై మంత్రిగారు జవాబు ఇవ్వవలసిన అవసరం ఉంది. ఇప్పటికే చాలా కాలాతీతమై పోయింది. రెండవ తీర్మానం తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, మేము సూచనలు పంపించవలసిన టైమ్ అయిపోయిన తర్వాత, మాకు సూచనలు పంపవలసిందిగా నోటీసులు వస్తున్నవి.

*re*: ELECTION OF A MEMBER TO THE ZONAL RAILWAY USERS' CONSULTATIVE COMMITTEE OF CENTRAL RAILWAY FROM 1-4-1966 TO 31-3-1968.

*Sri T. V. Raghavulu*.—Sir, I beg to move:

"That as the Central Railway administration have requested the Government to communicate the name of one representative of the Andhra Pradesh Legislature for the Zonal Railway Users' Consultative Committee of Central Railway, to be reconstituted from 1-4-1966, the Assembly do recommend to the Government to communicate to the General Manager, Central Railway, the name of the member elected by the Assembly to serve on the Committee aforesaid for the period from 1-4-1966 to 31-3-1968."

*re*: ELECTION OF A MEMBER TO THE ZONAL RAILWAY USERS' CONSULTATIVE COMMITTEE OF SOUTH EASTERN RAILWAY FROM 1-4-1966 TO 31-3-11968.

*Sri T. V. Raghavulu*.—Sir, I beg to move:

"That as the South Eastern Railway Administration have requested the Government to communicate the name of one representative of the Andhra Pradesh Legislature for the Zonal Railway Users' Consultative Committee of South Eastern Railway, to be reconstituted from 1-4-1966, the Assembly do recommend to the Government to communicate the General Manager, South Eastern Railway, the name of the Member elected by the Assembly to serve on the Committee aforesaid for the period from 1-4-1966 to 31-3-1968."

*Mr. Deputy Speaker*.—Motions moved.

శ్రీ పి. రాజగోపాలనాయుడు :—అధ్యక్షా, ఇందులో ఒక విషయం చెప్పాలి. మనం ఎప్పుడూ ఈ రైల్వేలకు ప్రతినిధులను పంపించినా, కాంగ్రెసుపార్టీ నుండి పంపిస్తున్నారు. అపోజిషన్‌నుండి పంపించటంలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఇది కొత్తదికాదు. ఎప్పుడూ చెబుతూనే ఉన్నారు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు :—మరల చెప్పాలి. ఈ ప్రమాదం ఉన్నంతవరకు చెప్పవలసిందే.

శ్రీ ఎం.వి.ఎస్. సుబ్బరాజు :—అధ్యక్షా, ఈ హౌస్ ఎలక్ట్ చేసుకోవాలి. మెజారిటీ ఎవరుంటే వారు వస్తారు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు :—అప్పుడు ఎలక్ట్ చేసుకోవలసిందే. అయితే దీనిలో కూడ ఎడ్జస్ట్‌మెంట్ ఉండాలి.

*Mr. Deputy Speaker*.—The question is:

(1) "That as the term of the present member of the Zonal Railway Users' Consultative Committee of the Southern Railway will expire on the 31st March 1966 and the Committee will have to be reconstituted thereafter, the Southern Railway Administration have requested the Government to communicate the name of a representative of the Andhra Pradesh Legislature for the term of its office from 1-4-1966 to 31-3-1968, this Assembly do recommend to the Government to communicate to the General Manager, Southern Railway the name of one Member elected by this Assembly to serve on the Committee for the above period."

(2) "That as the Central Railway administration have requested the Government to communicate the name of one representative of the Andhra Pradesh Legislature for the Zonal Railway Users' Consultative Committee of Central Railway, to be reconstituted from 1-4-1966 the Assembly do recommend to the Government to communicate to the General Manager, Central Railway, the name of the member elected by the Assembly to serve on the Committee aforesaid for the period from 1-4-1966 to 31-3-1968."

(3) "That as the South Eastern Railway Administration have requested the Government to communicate the name of one representative of the Andhra Pradesh Legislature for the Zonal

Railway Users' Consultative Committee of South Eastern Railway, to be reconstituted from 1-4-1966, the Assembly do recommend to the Govenment to communicate to the General Manager, South Eastern Railway, the name of the Member elected by the Assembly to serve on the Committee aforesaid for the period from 1-4-1966 to 31-3-1968."

The motions were adopted.

*Mr. Deputy Speaker.*—For election of representatives to serve on the Zonal Railway Users' Consultative Committees, I fix 20th March, 1966 as the time within which the nomination papers of the candidates for the said elections should reach the Secretary to Government, Legislature Department.

If the number of candidates nominated exceeds the number of vacancies to be filled, a poll will be taken on a date to be announced in due course. The election will be by ordinary method (direct election) and not according to the principle of proportional representation by means of single transferable vote.

## MOTIONS UNDER RULE 265 OF THE ASSEMBLY RULES

### Leave of absence to Sri P. V. G. Raju, Minister

*Sri M. V. S. Subba Raju.*—Sir, I beg to move:

"That under Rule 265 of the Andhra Pradesh Legislative Assembly Rules, leave of absence be granted to Sri P. V. G. Raju, Minister, as he is ill."

*Mr. Deputy Speaker.*—Motion moved.

(Pause)

*Mr. Deputy Speaker.*—The question is:

"That under Rule 265 of the Andhra Pradesh Legislative Assemby Rules, leave of absence be granted to Sri P. V. G. Raju. Minister, as he is ill."

The motion was adopted.

శ్రీ. వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, వారి ఆరోగ్యం ఎట్లా ఉన్నదో చెప్పిస్తారా? ఇప్పుడు వారు ఎక్కడ ఉన్నారో చెప్పిస్తారా?

*Mr. Deputy Speaker.*—Have you got any information?

*Sri M. V. S. Subba Raju.*—I have no information. Sir, I am not moving the second motion as the hon. Member Sri D. Kondala Rao has attended the meeting today.

## LEAVE OF ABSENCE TO SRI P. SUNDARAYYA, M.L.A., AND EIGHTEEN OTHER M.L.AS UNDER DETENTION

*Sri Vanka Satyanarayana.*—Sir, I beg to move:

"That under Rule 265 of the Andhra Pradesh Legislative Assembly Rules, leave of absence be granted to the following members on account of their detention in jails:

(1) Sri P. Sundarayya.
(2) Sri T. Nagi Reddy.
(3) Sri T. Potharaju.
(4) Sri G. Bapanayya.
(5) Sri Ganji Rama Rao.
(6) Sri K. Satyanarayana.
(7) Sri C. K. Narayana Reddy.
(8) Sri K. L. Narasimha Rao.
(9) Sri P. Satyanarayana.
(10) Sri K. Raghavulu.
(11) Sri S. R. Datla.
(12) Sri Mande Pitchayya.
(13) Sri Uppala Malsoor.
(14) Sri A. Venkateswara Rao.
(15) Sri K. Butchaiah.
(16) Sri N. Venkataswamy.
(17) Sri S. Singiah.
(18) Sri T. Chenchiah.
(19) Sri K. Venkatesvara Rao.

*Mr. Deputy Speaker.*—Motion moved.

(Pause)

*Mr. Deputy Speaker.*—The question is:

"That under Rule 265 of the Andhra Pradesh Legislative Assembly Rules, leave of absence be granted to the following members on account of their detention in jails:—

(1) Sri P. Sundarayya.
(2) Sri T. Nagi Reddy.
(3) Sri T. Potharaju.
(4) Sri G. Bapanayya.
(5) Sri Ganji Rama Rao.
(6) Sri K. Satyanarayana.
(7) Sri C. K. Narayana Reddy.
(8) Sri K. L. Narasimha Rao.
(9) Sri P. Satyanarayana.
(10) Sri K. Raghavulu.
(11) Sri S. R. Datla.
(12) Sri Mande Pitchayya.
(13) Sri Uppala Malsoor.
(14) Sri A. Venkateswara Rao.
(15) Sri K. Butchaiah.
(16) Sri N. Venkataswamy.
(17) Sri S. Singiah.
(18) Sri T. Chenchiah.
(19) Sri K. Venkateswara Rao.

The motion was adopted.

## BUSINESS OF THE HOUSE

ఒక గౌరవసభ్యుడు:—నేను 16 వ తేదీన call attention motion ఇచ్చాను. అది admit అయినది. ఇవ్వాళ నాలుగవ తారీఖు. ఇంతవరకు floor మీదకు రాలేదు. ఆకేసు అదాలత్‌లో ఉన్నది. ఇట్లా అయితే చాలకష్టం.

Mr. Deputy Speaker.—I will find out.

## POINT OF INFORMATION

### Re: Sri A. P. Vajravelu Chetti, M.L.A.

*Sri. T.K.R. Sarma*:—Point of Information Sir. Leave of absence అందరికీ అడిగారు. ఈ అసెంబ్లీలో ఎ. పి. వజ్రవేలు చెట్టిగారు ఒకరు ఉండేవారు. వారిని గురించి ఏమిలేదు. వారి position ఏమిటి? ఈ అసెంబ్లీలో వారు సభ్యులుగా ఉంటున్నారా లేదా ? ఆఫీస్‌నుంచి కనుక్కొని చెప్పతారా ? ఇంతకు ముందు కూడ ఒకసారి తమ దృష్టికి వచ్చింది. ఇక్కడికి వచ్చి దస్కత్ పెట్టి పోయినారు. అది ఎవరి సంతకమో ఏమిటో ఎవరు వచ్చి పోయినారో,నని ఆవైపునుంచి జవాబు చెప్పారు. వారి position ఏమిటో తెలియజేస్తారా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఇప్పుడు detention లో లేరు. కనుక ఆపేరు ఇక్కడ చేర్చలేదు. సంతకం ఆయన పెట్టినదే.

శ్రీ వంక సత్యనారాయణ :—Signature ఆయనేపెట్టారు. M.L.A. గానే ఉంటున్నారు.

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR THE YEAR, 1966-67
### (General Discussion)

శ్రీ టి.కె. ఆర్. శర్మ :—అధ్యక్షా, నిన్న నేను కర్నూలు Municipal Special Officer గురించి చెప్పతూ వచ్చాను. ఆ special officer గారిని నవంబరు రెండవ తేదీన suspend చేస్తే ఈప్రొద్దుటివరకు కర్నూలు మునిసిపాలిటికి special officer అంటూ ఒకరిని appoint చేయలేదు. అతనిక్రింద అతని అనుయాయుడు-ఏ మునిసిపల్ ఇంజనీర్ అడిషనల్ చార్జిలో ఉంటున్నాడో ఆయననే ఈనాటివరకు continue చేస్తున్నారు. ఆ special ఆఫీసర్‌గారు ఈప్రొద్దుటివరకు కర్నూలు మునిసిపాలిటీకి సంబంధించిన బిల్డింగ్‌లలోనే హాయిగా జవాన్‌లతో అక్కడనే కాపురం ఉంటున్నాడు. ఈవిధమైన పరిపాలన సాగుతూ ఉన్నది. ప్రభుత్వ పక్షంయొక్క జోక్యం పరిపాలనా యంత్రాంగంలో ఏవిధంగా ఉన్నదో చూపించడానికి ఇంకొక చిన్న విషయం చెప్తాలి, మొన్ననే ఆహార పరిస్థితి బాగాలేదు అన్నాము. తుంగభద్ర ప్రాజెక్టుక్రింద కావలసినంత నీళ్ళు ఉన్నాయి. రెండో పంటకు ఇస్తాము అని దానికి కావలసిన పరిస్థితులన్నిటినీ ఏర్పాటు చేశాము అని చెప్పారు. ఆ పరిస్థితులలో తుంగభద్ర Low level channel క్రింద కొంత పొలాన్ని ఆయకట్టులోకి చేర్చమని, అది చాల కాలంగా పెండింగ్‌గా ఉన్న విషయం—నీళ్ళు ఇవ్వమని రైతులు అర్జీ పెట్టుకున్నారు. నీళ్ళు ఇవ్వడానికి ఎలాంటి ఆటంకంలేదు అని చెప్పారు. నీళ్ళు పారించడానికి ఇంజనీరింగ్ డిపార్టుమెంటువారికి ఏలాంటి ఆటంకంలేదు అని చెప్పారు. నీళ్ళు ఇవ్వడానికి సంసిద్ధంగా ఉండే పరిస్థితిలో అక్కడ జిల్లా పరిషత్ chairman అక్కడ ఉండే ఒక కమిటి అధ్యక్షుడు నీళ్ళు ఇవ్వకూడదు అని చెప్పారు. ఇవ్వలేదు. సూపరింటెండింగ్ ఇంజనీరుగారి ఎదురుగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారిని విచారిస్తే చెప్పారు. ఇప్పుడు నీళ్ళ ఇవ్వడానికి వీలుగా ఉన్నది. నీళ్ళ ఇవ్వడానికి సంసిద్ధంగా ఉన్నాము. కాని

ఇవ్వడానికి మేము తయారుగా ఉంటే ఇక్కడ ఉండే జిల్లా పరిషత్ చైర్మన్, ఇక్కడ ఉండే పంచాయితీ సమితి అధ్యక్షుడు నీళ్ళు ఇవ్వకూడదు అని చెప్పినారు. కాబట్టి ఇవ్వడానికి వీలుకావడం లేదు. అని చెప్పినారు. దీనిని ప్రభుత్వ దృషికి తీసుకు రావడం జరిగింది. ఒకవైపు పరిపాలనా యంత్రాంగాన్ని కలుషితం చేస్తూ ఉండే పద్ధతులు ఇవన్నీ అధికార పక్షంలో ఉండే వారు అవలంబిస్తూ ఇంకోవైపు పరిపాలన యంత్రాంగంలో బ్రహ్మాండమైన మార్పు తీసుకు రావాలని ఒక నినాదయుతంగా తీసుకు రావడం చాల ఆశ్చర్యంగా ఉన్నది. పరిపాలనా యంత్రాంగం సక్రమంగా పరిపాలన నిర్వహించా లంటే ఆయంత్రాంగంలో ఉండేవారికి ఒక contentment ఉండాలి. వారికి కడుపునిండా తిండిలేదు. ఒకవైపు ధరలు పెరుగుతున్నాయి. ఆ ధరల ప్రకారం కరువు భత్యాన్ని పెంచండి, ప్రక్కన ఉండే రాష్ట్రాలకు సరిసమానంగా అయినా పెంచండి అని గోడుపెట్టుకుంటూ ఉంటే ఈ ప్రొద్దుటి వరకు దానిని పరిష్కరించినటువంటి పరిస్థితులు లేకపోతే పరిపాలనా యంత్రాంగం సక్రమంగా పని చేయడానికి ఏవిధంగా వీలు పడుతుందో ఆలోచించవలసిన అవసరం ఉన్నది. రాష్ట్ర వ్యాపితంగా తిండి గింజలు లేవని బాధపడుతూ ఉంటె Food Corporation అని పెట్టి ధాన్యం సేకరిస్తున్నాము అని చెప్పుతున్నారు. ఈ సేకరణలో levy పెట్టడం, మళ్లీ levy తీసి వేయడం, మొత్తం ధాన్యం రైతుల దగ్గరనుంచి levy వసూలు చేయడం లేదని చెప్పడం ఈవిధంగా దినదినానికి మారేటటువంటి పద్ధతులను చూస్తున్నాము. అఖరకు ఈనాడు ఉండే పరిస్థితి ఏమిటంటే Food Corporation ద్వారా రెండు లక్షల టన్నుల బియ్యం మనం stock చేస్తే ఒక లక్ష చిల్లర టన్నులు అప్పడే ఇతర రాష్ట్రాలకు పంపించినాము. ఇతర రాష్ట్రాలకు పంపించ కూడదు అనే వాదన కాదు కాని ఈనాడు ఈ రాష్ట్రంలోనే lean months న tide over కావడానికి మన ఆహారమంత్రిగారే చెప్పారు దాదాపు 8 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు మనకు అవసరము అని, ఇప్పుడు ఫిబ్రవరి నెల అయిపోయింది. మార్చి నెల వచ్చింది. మార్చి నెలలోకూడ ఒక లక్ష టన్నులు మన దగ్గర లేనట్లయితే మన ఆహార సమస్యను ఏవిధంగా ప్రభుత్వం పరిష్కరించ పూనుకుంటుందో అది మాత్రం మనకు బోధపడడంలేదు. ( interruption) ఈనాడు ప్రతిదీ ముఖ్యమైన సమస్యగా పరిగణించింది. ఈ ప్రభుత్వంలో తిండిగింజలు ముఖ్యమే. మంచినీళ్లు ముఖ్యమే అయిపోయింది. అసలు బ్రతికేటటువంటి పరిస్థితే ఈనాడు ఒక గడ్డు సమస్యగా పరిణమించినటువంటి ఈ స్థితిలో ముఖ్యం అముఖ్యం అనేది లేకుండా పోతున్నది. రాయలసీమ అంతా బ్రహ్మాండమైన కరువు పరిస్థితి ఏర్పడినది అన్నాం. కాని కరువు పరిష్కార మార్గాలు ఏమి చేస్తు న్నాము? ఇంతకుముందు మాట్లాడి నటువంటి మిత్రులు అంతా చెప్పారు. ఎక్కడా కరువులు పనులు అంటూ, సక్రమంగా ఒక పద్ధతిమీద start చేసి పనులు సాగుతూ ఉన్నాయనేది కనబడడంలేదు అని చెప్పారు. మద్రాసు రాష్ట్రంలో ఉండేకాలంలోనే రాయలసీమ నిరంతరం కరువుకు అలవాలమైన ప్రదేశం కాబట్టి అక్కడ ప్రత్యేకంగా దానిని అభివృద్ధి చేయడానికి ఒక మండలిని వేశారు. Rayalaseema Development Board అనేది ఉన్నది. దానిలో బ్రహ్మాండమైన పరిశీలన సాగించినారు. తీర్మానాలు pass చేశారు. కనిష్టం Industrial గానైనా develop చేయాలి. ఇక్కడ permanent గా కరువును నివారించడానికి ఎన్నో తీర్మానాలు pass చేసినవి ఉన్నాయి. కాని ఈ నాటివరకు ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తరువాత, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత రాయలసీమ బోర్డు అనేదానియొక్క స్వరూపం బొత్తిగా లేకపోగా ఈనాడు అంతకంటె నిర్లక్ష్యం చేయబడిన ప్రాంతం ఇంకొకటి కనబడ లేదని నేను మనవిచేస్తున్నాను.

అన్నిటికంటె ముఖ్యమైనది ఆహార ఉత్పత్తిని గురించినది ఇది ఉత్పత్తి సంవత్సరంగా ప్రకటించబడి నటువంటి సంవత్సరం మంత్రులుపోయి ఉత్పత్తిని పెంచాలి. ఇది ఉత్పత్తి సంవత్సరంగా మనం చాల అభివృద్ధి చెందించాలి. అని బ్రహ్మాండమైన ఉపన్యాసాలు ఇచ్చిన సంవత్సరం వ్యవసాయ ఉత్పత్తి జరగాలంటే ఎరువులు, నీటి వనరులు చేకూర్చినంత మాత్రాన మనం ఉత్పత్తి చేస్తున్నాము. అనుకుండె చాల పొరబడుతున్నాము.

ఉత్పత్తి మాత్రం పెరగడంలేదు. వ్యవసాయ రంగం చాలా ముఖ్యమైనది. ఆ విషయాన్ని చాలా ప్రముఖంగా గుర్తు వుంచుకోవలసిన అవసరమున్నది. అలాగే రూరల్ ఏరియాలో ఎంప్లాయిమెంటు సమస్యనుగూర్చి కూడా ఆలోచించవలసి వున్నది. పంచవర్ష ప్రణాళికలు రచిస్తున్నారు. కాని, ఏ ప్రణాళికలోనైనా ఈ విషయమునకు సంబంధించి, ఈ సమస్యను పరిష్కరించడానికి సంబంధించి ప్రత్యేకంగా ఏర్పాటు చేశారో, లేదో ఒక్కసారి చూడండి. అదేమీ కనబడదు. గ్రామీణ ప్రాంతాలలోని మేన్‌పవర్‌ను సక్రమంగా వినియోగించుకొనడానికి ప్రయత్నించాలి. అప్పుడే వ్యవసాయోత్పత్తి పెరగడానికి అవకాశముంటుంది. ఈ నగ్నసత్యాన్ని ప్రభుత్వం గుర్తించనంతకాలం ఈ రంగములో అభివృద్ధి ఏమీ వుండదని మనవి జేస్తున్నాను.

श्री रामचन्दर राव देशपांड :–अध्यक्ष महोदय, यह जो आयव्ययक आया है मैं उसका विरोध करता हूं। और कुछ विषयों के संबन्ध में कहते हुअे चन्द सूचनाअें रखना चाहता हूँ । गुजश्ता चन्द दिनों में तेलगु आफीशल लेंगवेज के संबन्ध में बहुत सी बातें और समस्याअें पैदा होगई है। अखबारात देखने से पता लगता है कि जैसे उर्दू और तेलगु का काम्पीटीशन लग गया है। जो बयानात हम देखते हैं जो स्टेटमेंट्स होरहे हैं जो भाषण होरहे हैं उन्हें देखने और सुनने से अैसा मालूम होता है कि एक बहुत बडा हंगामा मचा हुआ है । बडे खेद की बात है यह कहा जाता है कि यह कामन लेंगवेज है। कामन मेन की लेंगवेज है। मामूली आदमी की बातचीत का जरया है हैदराबाद में अब भी ४० लाख से ज्यादा आदमी इसको बोलते हैं इस लिय इसको रिकगनीशन दिया जाना चाहिये और आफीशल स्टेटस दिया जाना चाहिये तेलगु आफीशल लेंगवेज बिल जो आरहा है उसके साथ इसका नाम भी लगा दिया जाय ताकि इस स्टेट्युटरी स्टेटस ( Statutory status ) मिल जाय। मेरी समझ में नहीं आता एक स्टेटमेंट इंडियन एक्सप्रेस में आता है जो अंजुमन तरक्की उर्दू के सेक्रटरी साहब हबीबुर रहमान साहब हैं इसमें वह कहते हैं यह बात गजेट में आचुकी है सरकारने इससे पहले ही उर्दू को रीजनल लेंगवेज का स्टेटस देचुकी है और इसका डिकलरेशन आचुकाहै It is already in assurance तो फिर अब ग्रांट या रिकगनीशन का सवाल ही नहीं पैदा होता वह कहते हैं the question does not arise of granting of any particular status. मेरी समझ में नहीं आता जब रीजनल स्टेटस दे दिया गया है तो फिर अब आफीशल स्टेटस या स्पेशल स्टेटस देन या उसको आफीशल लेंगवेज बिल से उसको लाने की आवश्यकता क्यों आती है। दूसरी चीज यह कहा जाता है कि यह अैसी भाषा है जो सर्व साधारण हैं हैदराबाद में बसने वाले जन साधारण लोगों की भाषा है और इसके बोलने वाले यहां ४० लाख है

मेरे पास कुछ statistical information है। इसमें बताया गया है कि आंध्र प्रदेश में किस भाषा के बोलन वालों की संख्या क्या है। इसके अनुसार उर्दू बोलने वाले २५,५३,७५३ लोग हैं। मराठी बोलने वाले २,७८,९१५ लोग हैं। कंनड बोलने वाले, ३,८२००० हैं हिन्दी बोलन वाले १,३७००० हैं। यह संख्या पुरानी है लेकिन मुझे यही मिल सकी है यह सरकार के स्टेटिसटिक्स डिपार्टमेंट की दी हुओ संख्या है। तो यह विचार करन की बात है कि २५ लाख की संख्या को ४० लाख कहना यह कहां तक ठीक होगा। यह कहा जाता है कि यह संख्या १० प्रतिशत से अधिक है इसलिये इसको आफीशल स्टेटस देना चाहिये यह सरकार गलत है। हिसाब की कोओी भी विद्यार्थी यह कहसकता है कि उनकी संख्या ६ प्रतिशत से अधिक नही होसकती। इस लिये इसको आफीशल स्टेटस देने की समस्या निर्माण ही नही होती। इसके बाद यही हबीबुर रहमान साहब का स्टेटमेंट है। इसमें वह कहते हैं। It is a travesty of facts. The whole thing is being a given a communal issue or colour.

उनका यह कहना है। लेकिन मै यह कहता हूं कि क्या यह सत्य नही है कि वही इसको कम्युनल लाइट में लेने की कोशिश कररहे हैं आज अगर उर्दु का आफीशल लेंगवेज बिल में कोओी संबन्ध नही है क्योकि उसको रीजनल स्टेटस पहले ही दिया जाचुका है तो फिर उसको आफीशल लेंगवेज बिल में लाने का प्रयत्न करना पुराने इतिहास का पुनर्जीवन होजाएगा। उसको पुनर्समरण कराने की जिम्मेदार कोओी चीज होगी तो यही आफीशल लेंगवेज में उर्दु की रिकगनीशन होगा। वही पुराना इतिहास वही रजाकारी जमाने का इतिहास उस वक्त की भावनाअें लोगों के सामने आजायेंगी। यह अच्छी चीज नही होगी। उर्दु के संबन्ध में हैदराबाद ओल्ड सिटी में जो नाना प्रकार के भाषण होरहे हैं उन्हें मैं आपकी दृष्टि में लाना चाहता हूं अनजुमन तरक्की उर्दु के सेक्रेटरी जो यह कहते हैं कि It is a very unfortunate travesty of facts that we are being branded as communal and the whole issue is taken to be in that light.

यह कहां तक सत्य नहीं है आपको मालूम होगा। २३-२-१९६६ को काजी पूरे में जलसा सीरतुन नबी में जो भाषण दिये गये हैं उसको कुछ अंश में आपको पढकर सुनाता हूं ताकि आपको मालूम हो कि क्या टेनडेनसी है। यह भाषण उर्दु के संबन्ध से होते हैं। यह श्री इसमाईल जबीह कहते हैं: Our leaders ask us to be united and appeal for national solidarity but how could two separate nations of Muslims and Hindus be united. Hindus and Muslims are two different currents and cannot meet.

फिर भी यह कहा जाता है कि हम कम्युनल नहीं है। भाषण का यह अंश पढकर सुनाने के बाद भी क्या यह बताने की आवश्यकता है कि यह कहां तक असत्य बात है। यह कहना कि हम कम्युनल नहीं है यह कहां तक असत्य है। फिर यह कहते हैं: We are advised to follow the footsteps of Maulana Azad by Prime Minister Indira Gandhi. Why not she remember us instead of remembering the dead and advise the countrymen to follow the path shown by Islam. (The day will come soon when we shall again hoist the flag of Islam in India and will have the chance of becoming the rulers of India).

यह हैं नेशनलिस्ट बातें। कहाजाता है:

The day will come soon when we shall again hoist the flag of Islam in India and will have the chance of becoming the rulers of India.

जब अैसे स्वप्न देखें जाते हैं तो फिर यह कहना कि हम कम्युनल नहीं हैं यह कहां तक समंजस्यता की बातें हैं। यह कहां तक सत्य है। आखिर में उन्हों नें कम से कम उस रूलिंग पारटी को भी नहीं छोडा है जिसने उनको शायद डाइरेक्टली या इनडाइरेक्टली कुछ एशोरेंस दिया है कि उर्दु को आफीशल स्टेटस दिया जायेगा। उसके बारे में भी उन्हों ने कहने में कुछ कमी नहीं की है:

The path of Islam is of truth and the ways of Congress, is of devil and the Muslims who are in Congress are traitors to our religion.

यहां तक उन्हों ने कह दिया है तो अब और क्या चीज कहने के लिये रहगई है मेरी समझ में नहीं आता। इसके बाद खाजा निजामुद्दीन साहब २४ फरवरी को अपने एक भाषण में कहते हैं मैं समझता हूँ हमारे पास २६ जनवरी को भारत के संविधान के संबन्ध में नाना प्रकार के ओकेशंस होते हैं लेकिन यह अैसे लोग हैं जो कहते हैं We will not follow the Constitution of India if any of its provisions interfere with our religion or go contrary to Islam whatever our fate may be. The slogan of Nationalists is a cup of poison and we do not want to be Nationalists. We do not want to hear this word.

फिर यह कहना कि हम कम्युनल नहीं हैं हम उस बेसिस पर मांग नहीं कर रहे हैं हमारे एजीटेशन उस बेसिस पर नहीं है। यह कहां तक सत्य है। अंत में खाजा निजामुद्दीन साहब के भाषण की एक लाइन पढकर सुनाना चाहता हूं जो उन्हों ने अपने उर्दु भाषा के संबन्ध में कियेगये कट्टल गुडा नूर खां बाग में २५ तारीख के भाषणमें कहा है :If the problem of Urdu is not solved by persuasion and argument, we will solve it by force.

क्या आज हमारी सरकार जो भी जोर बतायें जो भी दबाव डाले उसके सामने झुकने के लिये तैयार है। यह एक अैसी समस्या है जिसके पीछे एक इतिहास है। एक बहुत बुरा इतिहास है इसके कारण नाना प्रकार के कामप्लिकेशंस पैदा होने की आशंका है। अैसी सूरत में मूक ससम्पति लेकर बढे रहना उनके स्टेटमेंट्स का जवाब न देना कोई समंजस्यता की बात नहीं है उर्दु भाषा जिसके पीछे ६% लोग भी नहीं है उसको आफीशल स्टेटस देने की मांग की जाती

और कहा जाता है कि इसको मिनिस्टीरियल लेवल पर काफी एशोरेंस भी दिया गया है तो मैं पूछता हूं कि क्या हमारे पास अन्य भाषाअें नहीं हैं जो भारतीय ही हैं। बारडर्स पर उरिया भाषा बोली जाती है हमारे पास कंनड बोलने वाले हैं यहां हिन्दी भाषा बोली जाती है मराठी बोली जाती है। इन तमाम भाषाओं का क्या होगा। मै पूछता हूं कि उर्दु को आफीशल स्टेटस दे देते हैं और इसको तेलगु के साथ अटका देते है तो मैं समझता हूं कि जो बिल आरहा है उसको आफीशल लेंगवेज बिल का नाम नहीं दिया जाना चाहिये बल्कि बिल का नाम ही बदल देना होगा आपको उसे रीजनल लेंगवेज बिल कहना होगा। मुझे उसपर और अधिक कहना नहीं है।

मैं अब एक और प्रश्न पर आता हूं जो फुड संबन्धी है। इस पर काफी सदस्यों ने अपनी विचार प्रगट किये हैं। हमारे पास यह एनाउसमेंट भी हुआ है कि प्रोड्युमर के पास से लेवी नहीं लीजायेगी। यह बजेट में आचुका है। लेकिन खेद की बात है कि वहां नोटिसेस जारी होरही है डाइरेकशंस दिये जारहे हैं। होसकता है आप कहें कि आपको यह इनफरमेशन कैसे मिला। लेकिन हम आपके अमल से समझ रहे हैं कि क्या होरहा है क्योंकि लोगों को नोटिसें आगई है उनसे लेवी वसूल की जारही है। जिन लोगों पर १० कुंटल से ज्यादा लेवी लगाअी जासकती है उनपर लगाअी गई है। उनके पास कंपलसरी रिकविजीशन के तौर पर वसूल किया जारहा है। मै पूछता हूं यह कोंनसी ठीक बात है कि आप एक हाथ से देंगे और दूसरे हाथ से निकाल लेंगे। यह असमंजस्यता है धोका देने के सिवा कुछ भी नहीं है। यह ठीक नहीं होगा। आप जो कहते हैं उसी के अनुसार आपका अमल भी होना चाहिये वरना लोगों को आपके अशोरेंसेस पर विश्वास करना मुशकिल होजायेगा।

इसके बाद एक बहुत बडा महत्व का डिपार्टमेंट है। होम डिपार्टमेंट जो हमारी गृह व्यवस्था करने की जिम्मेदार है। अध्यक्ष महोदय। मैं आपकी दृष्टि एडमिनिस्ट्रशन रिपोर्ट भाग १ पृष्ठ ९५ की ओर लाना चाहता हूं उसमें एक टेबल दिया गया है इसमें बताया गया ह The incidents of various crimes:—

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| Dacoity | 1963-64 | ... | ... | ... | ... | 59 |
| | 1964-65 | ... | ... | ... | ... | 83 |

यह कहा जाता है कि कमी होरही है। जब ( Percentage of increase or decrease ) बताते हैं तो आप कहते हैं कि ४०% increase in the incidents of dacoity तो मै पूछता हूं कि आखिर इंस डिपार्टमेंट का वजूद किस लिये है। और फिर इसके जो कारण बताये जाते हैं वह भी देखने लायक हैं। कोअी समंजस्यता रखने वाला व्यक्ति इनपर विश्वास भी नही करसकता क्योंकि मैं अनुभव से कहरहा हूं। The increase in the incidents of dacoity is attributable only to the infiltration of non-local professional gangs from the bordering States.

मैं भी उन ही इंलाकों का रहने वाला हूं जो बारडर पर हैं। हमारे एक साइड पर बांम्बे है दूसरी ओर मैसूर स्टेट है और हमारा आंध्र स्टेट है। जो मरडर्स और डाके होरहे हैं उनके केसेस कोर्ट में आना तो एक तरफ रहा उनके एफ. आई. आर. तक जारी नहीं होते और न उनका डिटेंकशन होता है। क्यों नहीं होता मैं खुले तौर पर कहने के लिये तैयार हूं कि पोलिस डिपार्टमेंट के लोग यह तमाम चीजें करातें हैं इनको चेक करने वाले कोओी नहीं हैं। क्राईम ब्रांच के लोग हैं हम मंत्री साहब को लिखते हैं आई. जी. पी. को लिखते हैं उत्तर आता है कि हम इनक्वाइरी कर रहे हैं कहा जाता है The matter is receiving attention जब असेंब्ली में आते हैं तो कुछ और जवाब मिलता है और वहां होता जाता कुछ भी नहीं। कोई पूछने वाला नहीं। मैं उदाहरण के लिये आपको बतलाता हूं। सिरकापूर पोलिस स्टशन है वहां हाल हाल में एक डाका हुआ है । और यह बात तमाम लोगों को मालम है कि खुद पोलिस स्टेशन और सब इंस्पेकटर के कारतूस १२ नंबर १२ बोर के उस डाके में इस्तेमाल हुये। इतना होने के बावजूद आई. जी. पी. को इत्तला देन पर भी कुछ नहीं होता।

*Mr. Deputy Speaker*: Why don't you speak on Police Demand?

*Sri Ramachandra Rao Deshpande*: I can just make a reference because the incidence of crime is said to be going down.

जूंकि आपकी आज्ञा होती है कि मैं इसपर अधिक न कहूं मैं इसका डिमेंड आने पर इस संबन्ध में तफशील से कहूंगा। इसके बाद

Page 96: Crime Branch C.I.D. functions satisfactorily and investigated a number of important cases of murders, rioting, dacoity, robbery and the standard of work turned out has been very satisfactory.

मैं पूछता हूं कि क्या इससे ज्यादा झूट भी कोओी रिपोर्ट होसकती है । यह इस लिये कहरहा हूं कि मेरे पास फक्टस ( Facts ) हैं। हमारे पास दो तीन मरर्डस हुअे हैं और मैं यह कह सकता हूं कि Police Department is hand in glove with those things.

इस केस में डिटेक्ट होना तो एक तरफ रहा पोस्ट मारटम रिपोर्ट भी नहीं आती। क्यों नहीं आती। जब डेथ के बारे में ससपीशन है तो पोस्ट मारटम क्यों नहीं किया जाता वह केस कैसे ठंडा कर दिया जाता है

What is all that? What is the Crime Branch doing? Why is the budget wasted on these people?

इसके बाद मैं एजूकेशन के बारे में दो बातें कहना चाहता हूं। कहा जाता है कि हमारे पास हिन्दी के प्रोपगेशन के लिये बहुत बडा बजेट है। १९६५-६६ में १७,५००० रुपये रखे गये थे और इस बजेट में भी ५०,००० रुपये रखे गये हैं। हिन्दी पंडितों के नियुक्त करने के लिये एक सरकुलर है। एक तरफ तो हिन्दी के प्रोपगशन का ढंढोरा पीटा जाता है दूसरी ओर

वहां एपाइंटमेंट नहीं किये जाते। जब आप यह कहते हैं कि हर एक सेंकडरी ग्रेड स्कूल में हिन्दी पंडित होना चाहिये और इसके लिये सरकार ट्रेनिंग भी दे रही है पैसा भी खर्च किया जारहा है लेकिन उन पोस्ट्स पर एपाइंटमेंट ही नहीं होता। आखिर सरकार का जो उद्देश्य है उसको क्यों विफल किया जारहा है। मैं आपको बतलाऊंगा मेदक जिले में दो चार स्कूल्स को छोडकर कहीं भी हिन्दी पंडितों का प्रबन्ध नहीं किया गया है।

अंत में मैं एलेकट्रसिटी के बारे में एक मजेदार बात आपकी दृष्टि में लाना चाहता हूं। कहा जाता है कि ३०% कट किया गया है। लेकिन इसके लिये एवरेज कैसे लिया गया कब लिया गया। यह एवरेज सरदी के मोसम में लिया गया है। जब कि पंखे नहीं चलाये जाते। लेकिन अब गरमियों में तो पंखों के इस्तेमाल की वजह से कंजम्पशन और बढजाता है उसी बजाये सरदी के मोसम के कंजम्पशन ही में से ३०% कट करके अब उसी का ७०% दिया जारहा है। इसके अलावा एक और बात यह है कि जो डोमिस्टिक सपलाई दी जाती है जो लोग दिया जलाना चाहते हैं उन्हें शाम के ६ बजे से रात के १० बजे तक पावर सपलाई नहीं किया जाता। मैं पूछता हूं आखिर यह जुल्म क्यों। आप उस से मिनिमम चारजेस भी वसूल करते हैं। लाइट का बिल भी लेते हैं और उधर उसको केरोसीन आएल का बिल भी देना पडता है। आखिर यह डिपार्टमेंट किस काम के लिये है। यदि आप पावर नहीं देसकते तो उनके कनेकशन निकाल दीजिये उनकी फिटिंग्स निकाल दीजिये उनके पैसे वापस कर-दीजिये आखिर आप उनसे ग्यारेनटी क्यों लेते हैं। कोओी अगर घर को लाक करके चलाजाय तो आप उससे मिनिमम भी वसूल करते हैं। लेकिन आप उसको मिनिमम पावर भी तो सपलाई कीजिये। डिपार्टमेंट को साथ ही साथ इस की भी जिमे दारी लेना चाहिये वरना यह डिपार्टमेंट स्क्रेप होजाने के लायक है। आप ने जो सकय दिया है उसके लिये धन्यवाद।

శ్రీ పనసరామన్న (అనపర్తి) :—అధ్యక్షా, ఈనాడు ఆహారసమస్య తీవ్రంగా వున్నది. రానున్న మాసాలలోయింకా గడ్డు పరిస్థితి వచ్చేటట్లు కనుపిస్తోంది. ప్రభుత్వం గ్రామసీమలలో వున్న ప్రజానీకానికి ఆహారం అందించే బాధ్యత వహించడంలేదు. తూర్పుగోదావరి జిల్లాలలోనే వివిధ ప్రాంతాలలో వివిధ రకాల ధరలు వున్నాయి. రామచంద్రపురం తాలూకాలో బస్తా ధర 32 రు.లు వుంటే కాకినాడ తాలూకాలో 40 రు.లు వరకు అమ్ముతోంది. తుని తాలూకాలో బస్తా 50 రు.లు కూడ వుంది. ఇటువంటి పరిస్థితివున్నా, ప్రభుత్వం ఏమి చేస్తున్నాదో అర్థం వావడంలేదు. ఈనాడు ఆర్థికమంత్రి గారు బడ్జటు ప్రవేశపెడుతూ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కొన్ని నీతివాక్యాలు చెప్పడం జరిగిందని అందరూ చెబుతున్నారు. అది వాస్తవంకూడ సమసమాజస్థాపనకు ప్రయత్నం చేయాలని చేప్పే కబుర్లు హాశ్యాస్పదంగా వుంటున్నాయి. ప్రజలలో విముఖత ఏర్పడే విధంగా చర్యలు వుంటూ, నినాదాలు మాత్రం తీయగావల్లించడం జరుగుతోంది. ప్రజలకు తిండిపెట్టే బాధ్యత మాత్రం వహించడంలేదు. గ్రామసీమలలోకూడ ఆహారధాన్యాలు దొరకని పరిస్థితి ఈనాడువుంది. రెండవవైపు రైతాంగానికి కంట్రోలు రేటుకు ఎరువులు దొరకడంలేదు. ఆహారోత్పత్తి ఎక్కువ కావాలని, ఎక్కువ చేయడం కబుర్లు మాత్రం చెబుతారు. కాని, ఆచరణలో సక్రమంగా జరగాలంటే ప్రభుత్వ చర్యలు ఏమీ తోడ్పడడంలేదు. గోదావరిలో నీరులేదు. లేనప్పుడు సెకెండ్ క్రాప్‌కు లోకలైజేషను స్కీము ప్రకారం

వున్న ఎకరాలకు మాత్రమే కాక ఆదనపు ఎకరాలకు ఇవ్వవలసిన పరిస్థితి ఎందుకు వచ్చింది? ఎవరి ఒత్తిడివల్ల ఈ పరిస్థితి కలిగిందో చెప్పాలి. ఎ.సి. సుబ్బారెడ్డిగారు వడ్డూ పొడుగు బాగానేవుంది. ఆయన హృదయం చాల గట్టిది, ఎవరి ఒత్తిడులకు లొంగరు అనుకున్నాము కాని వారు బహిరంగ సభలో ఒక్క ఎకరానికి కూడ అదనంగా భూమికి నీరు ఇవ్వము అని ఉపన్యాసం ఇవ్వడం కూడ జరిగింది. కాని ఈనాడు 1300 ఎకరాలకు అదనంగా నీరు ఇవ్వవలసిన పరిస్థితి వచ్చింది. ఇది ఇట్లా ఎందుకు వచ్చింది ఉన్న ఎకరాలకే నీరు సక్రమంగా అందే పరిస్థితిలేదు. అటువంటి పరిస్థితిలో అదనంగా 1300 ఎకరాలకు ఇచ్చారంటే ఎవరిని సంతృప్తిపరచడానికి, ఎవరి ఒత్తిడివల్ల ఇచ్చారు అని ప్రశ్నిస్తున్నాను. కొంతమందిని సంతృప్తి పరచడానికి ఈవిధమైన ఫ్రాడ్—పద్ధతులు అవలంబించడంద్వారా రైతాంగానికి నష్టం కలిగిస్తున్నారని మనవిచేస్తున్నాను. చేతలు ఈవిధంగా వుంటూ నీతికబుర్లు చెప్పడంవల్ల లాభంలేదు. రెవిన్యూబోర్డు ఫస్ట్ మెంబర్, ఎం.టి. రాజుగారికి కాకినాడ తాలూకాలో వేయి ఎకరాల భూమి వుందిట. ఆ భూమికి నీరు ఇవ్వకపోతే ఏమి అవుతూందోనని లాకులు పూర్తిగా ఎత్తి పైనవున్న రైతులకు నీరు ఇవ్వకుండా, క్రిందికి తీసుకుపోవడం జరుగుతోంది. వారు అక్కడకు నీర్న ఇవ్వకుండా, క్రిందికి తీసుకు పోవడం జరుగుతోంది. వారు ఫ్రీక్వెంట్‌గా అక్కడకు క్యాంపులు వేసుకుంటున్నారట. ఇవన్నీ కట్టుకథలుగా తయారవుతున్నాయి. ఇది ఆఖరుకు చివికి చివికి గాలివాన అవుతోంది. రైతులు డైరెక్టు య్యాక్షన్‌కు దిగవలసి ఉంటుంది, తనకు ఉన్న అధికారాలను ఉపయోగించుకొని పైన ఉన్న రైతాంగానికి అన్యాయం జరిగే పద్ధతులలో నీరు క్రిందకు తీసుకు పోవడం జరుగుతున్నది. దానికి సక్రమంగా వ్యవహరించే పద్ధతి ప్రభుత్వం చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఆర్. టి.సి. ఒక సంస్థానం, ఇటువంటి సంస్థానాలను ప్రభుత్వం సృష్టిస్తోంది, ఎవరికైనా మంత్రిపదవి ఇవ్వడానికి వీలులేకపోతే వారిని తెచ్చి ఈ సంస్థానాలకు వేస్తున్నారు. ఈ ఆర్.టి.సి. సంస్థానానికి ఒక రూలు అనేది ఉన్నదో లేదో తెలియదు రాజమండ్రినుంచి హైదరాబాదు రావడానికి రు. 19 లు, హైదరాబాదునుంచి రాజమండ్రి రావడానికి రు. 19–20 లు,ఈతేడా ఎందుకు వచ్చిందో తెలియదు, అసలు దానికి ఒక రూలు, టైము ఉన్నదో లేదో తెలియదు, గత 13 వ తారీఖున రాజమండ్రినుంచి వచ్చే డీలక్సు బస్సులో లైట్లు సరిగాలేక విజయవాడలో ఆపి వేశారు, అది 60 seater; అంతమంది జనాన్ని ఎక్కించుకున్నారు, తరువాత ఆర్డినరీబస్ అయినప్పటికి డీలక్సు రేటు వసూలు చేశారు. మామూలు బస్సుకు డిలక్సురేటు వసూలుచేసే అధికారం వారికి ఎట్లా వచ్చింది, బ్రెక్‌వేస్తే light ఆరిపోతుంది; దేనినైనా గుద్దుతానేమోఅని డ్రైవరుకు భయం, ఆర్.టి.సి.లో ఈరకమైన పరిస్థితి ఉన్నది. ఒక నీతి నియమం ఉన్నట్లులేదు. స్వంత ఎస్టేటు మాదిరి వ్యవహరించడం జరుగుతోంది. దాని విషయం చాలా జాగ్రత్తగా ఆలోచించాలి. ఈరకంగా తమ స్వంత ఎస్టేట్ల మాదిరి కొనసాగకుండా చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. మనకు ఉన్న fire stations చాలా తక్కువ అవి కూడా సక్రంగా పనిచేయవు. పేరుకు ఉన్నట్లు లెక్క గత నెలలో మండపేటలో 1800 బస్తాలున్న గోడవును అంటుకుంటే రాజమండ్రి fire station కు Phone చేయడం, ఉదయం 6 గంటలకు ఫోన్‌చేస్తే సాయంత్రం 7 గంటలకు ఇంకా రావాలా అని వారు అక్కడనుంచి ఫోన్ చేయడం జరిగింది. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూంటే, ఈ పరిపాలనా విధానం ఈరకంగా ఉంటే ఆహార సమస్య పరిష్కారం చేస్తామని నీతికబుర్లు చెబుతున్నారు, ఉదయం 6 గంటలకు ఫోన్‌చేస్తే సాయంత్రం 7 గంటలకు రావాలా అని అడిగే దౌర్భాగ్యస్థితిలో fire stations ఉన్నాయంటే ప్రభుత్వం ఏమి చేస్తున్నదో తెలియదు, thickly

populated అయిన రామచంద్రపురం తాలూకాలో fire stations లేక పోవడం దారుణం, తగినన్ని fire stations లేవు, ఎక్కువగా పెట్టడానికి ప్రయత్నం చేయాలి, ఉన్నది సక్రమంగా ఉన్నాయో లేదో చూడాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. వ్యవసాయం లో ముఖ్యమైన వ్యవసాయ కూలీలకు సంవత్సరం పొడుగునా పని దొరకడం లేదు. ఉండడానికి ఇల్లుకూడా లేకుండా ఉంది. ఇండ్ల స్థలాలకు 15,16 సంవత్సరాలుగా అప్లికేషన్లు పెట్టుకున్న అతీగతీలేని పరిస్థితి ఉన్నది. ఆరకంగా రాజోలు తాలూకాలో ఉన్నాయి. ఇవన్నీ ఎప్పటికి సరిదిద్దుతారో తెలియకుండా ఉన్నది. వీటినుంచి బైట పడడానికి చేరలు కావాలి కాని మాటలుకాదు, కొంతమందిని సంతృప్తి పరచడానికి రూల్సు వ్యతిరేకించే పరిస్థితిలో మీరు వ్యవహరిస్తున్నారు. వీటినుంచి బైటపడే పరిస్థితి ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వందేమాతరం రామచంద్రరావు (మేడ్చల్):—అధ్యక్షా, బడ్జెటు ప్రసంగం గూర్చి అన్ని పార్టీలవారు మాట్లాడారు, సమగ్రంగా దానిని గూర్చి తమ అభిప్రాయాలు వ్యక్తపరిచారు. మాట్లాడడానికి ప్రతివారికి కుతూహలం ఉంటుంది. తమ అభిప్రాయాలకు వ్యక్తపరిచే కోరిక ఉంటుంది, కాబట్టి నేను కూడా ఎక్కువ చెప్పకుండాగా కొద్ది సమయములో కొన్ని మాటలు చెప్పదలచుకున్నాను. మన ఆర్థిక మంత్రిగారు పాపం చాలా బాగా తమ ఉపన్యాసాన్ని తయారు చేశారు, చాలా మంచిగా దానిని decorate చేశారు శబ్దాలతో, high sounding words తో, నినాదాలతో, దానిని చదివిన తరువాత concluding paragraph లో ఏమిా ఉన్నది అంటే మేము ముందుకు సాగుతున్నామని ఉన్నది, ఎటువైపు సాగుతున్నారంటే a new social order వైపు అన్నారు, చాలా మంచి నినాదమే. ప్రపంచంలో ఎందరు వచ్చారో. కాస్త రాజనీతిజ్ఞులము అనిపించుకున్న వారందరు నేను కూడా ఒక క్రొత్త social order తీసుకు వచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాను అని చెప్పడం అలవాటు. మనం చూస్తూనే ఉన్నాము. అట్లాగే బడ్జెటు ఉపన్యాసంలో new social order తెస్తాము అంటున్నారు. 18 సంవత్సరాలుగా మనం చూశాము, మన సమాజస్థితి ఎట్లా ఉన్నదో తెలుసు. New social order, economic and social equality అన్నారు, Economic equality ఎంతవరకు వచ్చిందంటే నేను చెప్పినట్టుయితే అపోజిషన్ వారు మాట్లాడుతూంటారు అంటారు—కాంగ్రెసు బెంచిలనుంచే చెప్పారు—The rich have gone richer; the poor have become poorer, అని స్పష్టంగా తేల్చారు కాబట్టి నేను పునరావృత్తం చేయదలచలేదు. మన new social order లో దేశంలో ఏవైపు పురోగమించామంటే we have marched towards a situation where the rich have gone richer and the poor have become poorer. దానికి సంబంధించిన నినాదాలు చేస్తూంటారు. 18 సంవత్సరాలైన తరువాత పొట్టనిండా కాకపోయినా దేశంలో ఉండే వారికి సగం పొట్టకు కూడా తిండి పెట్టలేని దుస్థితి వచ్చింది. ఇది మన new social order అని విస్తరించి చెప్పవలసిన అవసరంలేదు. ఎంతోమంది చెప్పారు. రెండవ నినాదం—a process of democratic elections ట. అబ్బ దీనిని గూర్చి నేను ప్రత్యేకంగా చెప్పవలసిన పనిలేదు. మన దేశంలో ఎన్ని ఎలక్షన్ ట్రిబ్యునల్సు అయితే ఏర్పడాయో వాటి జడ్జిమెంట్సు

చదివి చూస్తే మనం ఏ process ఇక్కడ డెవలప్ చేస్తున్నామో ఆమాట చాలా స్పష్టంపడుతుంది. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన ప్రజానీకానికి ఈ డెమాక్రెటిక్ ఎలక్షన్సు అంటే ఏమిటో బాగా తెలుసు. మంత్రిగారికి బాగా తెలుసు. తెలిసికూడా డెమాక్రెటిక్ ఎలక్షన్సు అనిపించుకోవాలి, ఆ process వైపు పురోగమిస్తున్నామని కేవలం ఉపన్యాస ధోరణిలో మాట్లాడారేమో కాని అంతకంటే కాదు, Agro-Industrial Corporation ఒకటి స్థాపిస్తాము అన్నారు. ప్రభుత్వానికి ఒక అలవాటు పడ్డది, చాలామంచిది, దానికి ఒక పోర్టుపోలియోపెట్టి మంత్రిని నియమిస్తే బాగుంటుంది, సెంటరులో Rehabilitation Ministry ఉంది, అక్కడ పాకిస్తాన్‌నుంచి బ్రహ్మదేశంనుంచి వచ్చిన నిర్వాసితులను ఏమి rehabilitate చేస్తున్నారో కాని ఇక్కడ కాంగ్రెసులో నిరుద్యోగులైన పెద్ద నాయకులకు Rehabilitation Agro-Industrial Corpqration ఏర్పడితే సాధ్యం అవుతుందేమో అనిపిస్తుంది.

సరే ఇలాగే ఈబడ్జెటు ప్రసంగం గురించి చెప్పాలంటే అనేకమైన విషయాలున్నాయి. ఇంకా ఎందరో చెబుతారు కూడా మన opposition party కమ్యూనిస్టుపార్టీ తరఫునుంచి winding up అవుతుంది. సుదీర్ఘంగా ఒక్కొక్క విషయాన్ని చాలా చక్కగా చెప్పేందుకు వారు ప్రయత్నం చేస్తారు. ఇంతమాత్రం చెబుతాను. 18 సంవత్సరాల కాంగ్రెసు రాజ్యం అనంతరం ఎక్కడ పోయాం అనేది సుస్పష్టంగా కాంగ్రెసువాదులే చెప్పారు. నేను చెప్పేది ఏమీలేదు. ఈ బడ్జెటు ప్రసంగంలో క్రొత్తమాట ఏమీ చెప్పలేదు. కేవలం pre-election sugar-coated మాటలే తప్ప ఏమీలేదని సుస్పష్టంగా చెప్పవచ్చు. కొద్ది కాలంలో ఇటీవలనే recently ఒక చర్చ బయలు దేరినది, House లోను House బయట కూడా అది House బయటవరకే పరిమితమై ఉండి ఉంటే దాని గురించి చర్చించే వాడనుకాను కాని House లో కూడా వచ్చింది ఆచర్చ, అందులో ఒకరు ఒకసారి స్టేటుమెంటు చేయడం తరువాత దానిని disown చేయడానికి ప్రయత్నం చేయడం ఇలాంటివి జరిగాయి. నేనుకూడా దాని సంబంధంలో కొన్ని మాటలు చెప్పడం అత్యవసరమైనది కాబట్టి చెబుతాను. లేకుంటే I did not want to enter that controversy. Somehow ఆపరిస్థితులు సంక్రమించాయి. కాబట్టి చెబుతాను. ఉర్దూగూర్చి regional ప్రతిపత్తి ఇవ్వాలని కొందరి ప్రయత్నం. దాని గూర్చి ఒక పెద్ద agitation. ఆ agitation పత్రికలవరకే. నిజంగా ఏమైనా agitation ఉందా అంటే అదేమీలేదు. నిజంగా agitation ఎవరి నిమిత్తమై చేయబడుతోందో వారికి లాభకరంగా ఉందా అంటే అదీలేదు. ఉర్దూ కావాలి. ఉర్దూకి వ్యతిరేకులు ఎవరూలేరు. నేను కూడా వ్యతిరేకం చేయదలచలేదు.

Urdu as a language, Urdu as a literature—it should thrive: none should have any objection, and there should be no two opinions. కాని ఉర్దూకి ఏప్రతిపత్తి ఇప్పించదలచారో దాని గురించి అభిప్రాయభేదం ఉండక తప్పదు. ఎందు కంటారా. నేడు ఉర్దూ లాంగ్వేజికి ఇవ్వవలసిన ప్రతిపత్తి special status, official language status, regional status అంటూ ఎన్నో చెబుతూ

వచ్చారు, ఇప్పించాలి అంటున్నారు. సరేకాని ఇక్కడే వాళ్ళు ఆగురారా అంటున్నాము. మనకు అలవాటు. భారతీయులకు చాలా అలవాటు. మొదలు seven demands నుంచి బయలుదేరినది Muslim League demands యొక్క చరిత్ర. తరువాత పరిణామం ఎక్కడ తేరినది? దేశ విభజనవరకు తేలినది. మన ఒవాసీగారు—ఈయనకాదు, ఈయన తండ్రి—రెండురోజులక్రితం పెద్ద సమావేశమని చెబుతున్నారు గాని పెద్ద సమావేశంకాదు. పత్రికలలో పెద్ద సమావేశమని చెప్పుకున్నారు. అక్కడ కూడింది flag hoisting కి 25 మంది ఆ తరువాత 500 మందో 600 మందో వచ్చినారు. పత్రికలలో కావలసినంత వ్రాసుకున్నారు లెండి. Agitation కు కాస్త బలం ఇప్పించాలంటే పత్రికలద్వారా ప్రచారం చేయడం అత్యవసరం అవుతుంది కాబట్టి వారు బహుశా అటా వ్రాశారేమో. ఆ ఉపన్యాసం ఇచ్చారు. Printed copy ఒకటి నా దగర ఉంది. దానినిబటి వారి మనోవృత్తి ఈ demand వెనుక ఉండే history full గా స్పష్టపడుతుంది. ఇది ఉర్దూలో వ్రాయబడ్డది. నేను ఉర్దూ నేర్చుకున్నాను. చాల శ్రమచేసి ఉర్దూ లో చదవడానికి ప్రయత్నం చేస్తాను.

” حاضرین کرام ۔ ہندوستان میں مسلمانوں کا موقف کبھی بھی غلاموں کا
نہیں رہا ۔ جب انہوں نے اس سر زمین پر قدم رکھا ان کی حیثیت فاتح کی تھی ۔
جب انہوں نے یہاں رہنے بسنے کا فیصلہ کیا تب بھی ان کی حیثیت حاکموں کی
سی تھی “

When the Muslim came to India, they came as conquerors; when they decided to settle down in India, they settled down as conquerors.

ఇంతేకాదు. ముందు ఏమిటంటారంటే ఇది ఎన్నటి స్పీచ్ అంటే ఈనెల సెకెండ్, రెండురోజులక్రితంది.

” سنه ۱۹۰۹ ع سنه ۱۹۱۹ ع سنه ۱۹۳۵ ع کے قوانین کے تحت مسلمانوں کے
اقتداری ادروں میں نمائندگی کا ایک ضابطه جس تناسب کے ساتھ غلام ہندوستان
میں جاری تھا آزاد ہندوستان میں وہ مسلمانوں کے لئے منسوخ کردیا گیا ۔ “

They have referred to various charters that were conferred on us by the Britishers. దానిలో దేనికి reference ఇస్తున్నారంటే separate electorates కి weightage కి reference ఇస్తున్నారు. అప్పుడు ఉండినదే ఇండియా ఎప్పుడైతే గులాంగా ఉండినదో దానికి స్వతంత్రం లభించక పూర్వం వారు అనుభవించిన ప్రతిపత్తి నేడు లేదట, special weightages, separate electorates అది ఉండినది చాలా సౌఖ్యముగా ఉన్నారట. ఇప్పుడు లేవు కాబట్టి చాలా దుస్థితిపాలై ఉన్నారట. అంటే They want separate electorates, weightages అన్నమాట,

” مسلمانون کا مسئله زنده انسانوں کا مسئله ہے ۔ ان انسانو کا جو دنیا کے
چپے چپے پر پھیلے ہوئے اہل اسلام کا جزو ہیں ۔ “

అధ్యక్షా, These are words which really deserve your notice and which relly deserve the notice of the Government also, దానిలో ఏమిటన్నారంటే ఇక్కడ ఉండే ముస్లిములు ఇక్కడ నివసించే జాతికి సంబంధించిన వారు కారట. They are part and parcel of the Islamic world.

” دنیا کے چپے چپے زمین پر بسنے والے مسلمان ساری اسلامی دنیا کا جزو ہیں “ -

మీరు తెలుసుకోండి దీనివల్ల ఏమి అర్థమో. కొద్ది రోజులక్రితం ఒక క్యాలెండరు ప్రింటయినది. దాని శీర్షిక Title of that Calender ఇస్లామీ దునియా. Kashmir is shown as part and parcel of Pakistan. కౌన్సిలులో మన మంత్రిగారు Call Attention నోటీసుకు జవాబు ఇస్తూ ఏమన్నారంటే, It has been shown as part and parcel of Afghanistan అన్నారు. బహుశా ఆయన దగ్గరకు వచ్చిన క్యాలెండరులో అలా వ్రాసి ఉందేమో నేను పోలీసువారికి సొంతంగా తీసుకొని వెళ్లి క్యాలెండరు చూపించాను. డిప్యూటీ కమిషనరుగారు లేదు. Afghanistan part and parcel క్రింద దానిలో వ్రాసినారు అన్నారు. నేను క్యాలెండరు పంపించాను. It has been shown as part and parcel of Pakistan. డిప్యూటీ కమీషనరుగారు ఒప్పుకున్నారు, డిప్యూటీ కమీషనరుగారేమిటి శ్రీనందాగారు వ్రాసిన ఉత్తరంలోనే స్పష్టంగా ఒప్పుకున్నారు. ఉత్తరంలో కొంత భాగం చదివి వినిపిస్తాను.

“आपने अपने १ जनवरी १९६६ के पत्र में हैदराबाद के आसाम टी डिपो द्वारा' प्रकाशित एक केलेंडर में दिये गये इसलामी दुंया के गलत मान चित्र के विषय में लिखा था। आंध्र प्रदेश सरकार से हमें यह सूचना प्राप्त हुआी है कि.......

అది అంత వ్రాస్తూ अैसे केलेंडरों के अन्य स्थानों में प्रकाशित और वित्रित होने की सूचना गृह मंत्रालय से प्राप्त हुअी थी और मंत्रालय ने सब ही राज्य सरकारों को सतर्क करते हुअे यह अनुरोध किया है कि यदि उनके क्षेत्र में यह केलेंडर प्रकाशित अथवा वित्रित होता हुआ पाया गया तो उसके वित्रण को रोकने के लिये उप्युक्त कार्यवाही करें” అంటే దీని అర్థం ఏమిటి? కేవలం ఆంధ్ర ప్రదేశ్ లోకాదు ఇలాంటి క్యాలెండర్లు distribute అయినది. ప్రతిచోట ఇలాంటి క్యాలెండర్లు డిస్ట్రిబ్యూట్ అయినవి. Calendar should be read with the light of what has been stated by Sri Owaisi in his speech delivered on the 2nd of this month. “We came as conquerors, we settle down as conquerors”.

Their demand is 50 per cent in services; 50 per cent representation in ministries both at the Centre and at the State level; they demand 50 per cent representation in Indian embassies in

foreign countries. They also demand further that 50 per cent representation should be granted to them right from the lower courts below to the Supreme Court at the top as well. Not only in the civil, but in military services also, they demand more than 50 per cent.

అంతేకాదు వారి ఉపన్యాసం ముగియడం ముందు ఏమంటారంటే

" اور ہندوستان پر اپنی شاندار تاریخ کی طرح اپنے عظیم الشان مستقبل کے لئے اقدامات کریگا ۔ "

గత చరిత్ర చాలా ఉజ్వలంగా ఉంది. పాతచరిత్ర ఆయన మొదలే చెప్పారు. We came as conquerors and we settled down as conquerors "ముస్తఖబిల్" అంటే ముందుకూడా అదే ప్రతిపత్తి కావాలని ఒవాసీగారు స్పష్టంగా ఉపన్యాసంలో తెలియజేశారు. వారి demands ఏమిటని అది మనం తప్పకుండా ఆలోచించాలి. ప్రభుత్వం విచారించాలి. ఈ బిల్లుగూర్చి చర్చ జరిగేటప్పుడు అఖిల పక్షాలకు సంబంధించిన ప్రతిపార్టీ నాయకుడు విచారించాలి. అది ఏమని ఉంది.

" مسلمان انکی اپنی کل ہند تناسب آبادی سے کم مقرر نہ ہوں ۔ گیارہ کروڑ مسلمانوں کے وطن ہندوستان کے جتنے وزیر اور مرکزی و ریاستی نظم و نسق کے عہدہ دار ہیں اور سفراء نیز عہدہ داران امور خارجہ ہیں ان میں نصف مسلمان لازماً ہوں ۔"

They are demanding 50 per cent representation in the services, 50 per cent of representation in the ministries both at the Centre and at the State level. They are demanding 50 per cent representation in the Indian Embassies in foregin countries. They also demand further that 50 per cent representation should be granted in the judiciary right from the lower court to the Supreme Court. అదేకాదు, ఇంకేమంటున్నారంటే Not only that, but in the civil services they demand 50 per cent representation.

" عام ملازمتوں فوج اور پولس میں بھی پچاس فیصد سے زائد مسلمان رہیں " ۔

వాళ్ల ఆర్గ్యుమెంట్ ఏమిటంటే " we are 11 crores " వారు నిజంగా 11 కోట్ల మంది వున్నారా ? ఇప్పుడు దేశపాండేగారు ఆంధ్రప్రదేశ్‌లో 40 లక్షలు ఉర్దు స్పీకింగ్ పీపుల్ వున్నారన్నారు. స్టాటిస్టిక్స్ డిపార్టుమెంటును అడిగితే 25 లక్షలమంది వున్నారంటున్నారు.

*Sri Ramachandra Rao Deshpande.*—On a point of clarification, Sir. The hon. Member has said that I had said that they are 40 lakhs............

*Mr. Deputy Speaker.*—He did not mean that. What he meant was that while speaking Sri Owaisi said that.

శ్రీ వి. రామచంద్రరావు :—అయినప్పటికీ వారికి 50 పర్సెంటు రిప్రజెంటేషన్ సర్వీసెస్‌లో, ఇతర్రతా కావాలి. ఇంకోవైపు they say that they came as conquerors; they settled down as conquerors and they want privileges ఆ సందర్భంలో ఉర్దూకు ప్రాముఖ్యత కావాలి. ఏ ప్రాముఖ్యత కావాలి? అది ఒక అఫిషియల్ లాంగ్వేజు క్రింద, మీరేదో రీజినల్ లాంగ్వేజు అంటారు. రీజినల్ లాంగ్వేజు అఫిషియల్ లాంగ్వేజా లేక వేరియస్ లాంగ్వేజెస్ ఏవి వున్నాయో అవన్నీ రీజినల్ లాంగ్వేజెస్సా? ఆ భాషల్లో ఇది కూడా ఒక భాషగా పరిగణించాలా అంటారా? అలా పరిగణించాలి అంటే కాన్‌స్టిట్యూషన్‌లో ఆ ప్రొవిజన్ వుంది. దానికి ప్రత్యేకంగా ఇవ్వవలసిన అవసరంలేదు. ఆర్టికల్ 345 క్రింద అఫిషియల్ లాంగ్వేజుగా ఏ భాషను అయినా ఎడాప్ట్ చేయదలచుకొంటే వెదర్ వన్ లాంగ్వేజు ఆర్ టు లాంగ్వేజెస్ మనం ఎడాప్ట్ చేసుకోవచ్చు. దానికి అఫిషియల్ ప్రతిపత్తి ఇవ్వాలి. It will be considered as an official language. It will not be considered as a regional language nor any other status will be granted ta it ఒకప్పుడు పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గారు పత్రికల్లో దీనికి విశేష ప్రతిపత్తి ఇవ్వకూడదని వ్రాశారు. తరువాత దీనిని డిఫెండ్ చేయటానికి కారణం ఏమిటో నాకు అర్థం కావటంలేదు. నాకు ఏమని తెలుస్తున్నదంటే ఇత్తేహాదిల్ ముస్లింకు సంబంధించిన కొంతమంది వ్యక్తులు అలాంటి స్టేటుమెంట్స్, ఉపన్యాసాలు ఎవరైతే ఇచ్చారో వారి ఇరడ్లకు వెడుతున్నారని వారితో పర్‌సుయేషన్‌ద్వారా, ఇతర్రతా వేరే స్టేట్‌మెంట్స్ ఎక్స్‌ట్రాక్ట్ చేసుకోటానికి ప్రయత్నం చేస్తున్నారని తెలుస్తున్నది. బహుశా వెంకటేశ్వర్లుగారి దగ్గరకు కూడా అట్లా వచ్చారేమో తెలియదు. అది వారు చెప్పవలసినవిషయం. వారికి ఒకమాట చెప్పదలచుకొన్నాను. If they merely want to woo the communal elements by throwing some crumbs they will be disillusioned. మాకెప్పడనా ఇలాంటి Muslim votes దొరకవు. ఎందుకు దొరకవంటే It is dead s ure they will vote only for communal muslims. నాకు ఫ్రెండ్స్ ముస్లిములు చాలామంది వున్నారు. I have got several Muslim friends; they have voted for me and they will certainly vote for me. ముస్లిం వోట్స్‌ను కాచ్ చేయటానికి ఇలా ముస్లింలకు వ్యతిరేకమైన ధోరణి ఎడాప్ట్ చేస్తున్నారంటే ఆశ్చర్యం ఇక్కడ పోలీసు యాక్షన్‌కు పూర్వం కమ్యూనిస్టుల వైఖరి ఎలావుందంటే The Muslims here, particularly of the Ittehad-ul-Muslimeen, Mr. Owaisi and his other supporters వారే వుంటున్నారంటే "We support the demand for independent Hyderabad." అని కమ్యూనిస్టులు అంటున్నారు. వారికి లభించింది ఏమిటి, ఉర్దూ స్పెషల్ స్టేటస్ ఇప్పించినందుకు? మీరు సపోర్టుచేస్తే అంతకుముందు లభించేదే. ఇప్పుడుకూడా లభిస్తుంది. కాబట్టి అలాంటి ధోరణి మీరు ఎడాప్ట్ చేయకుండా దయచేసి కాన్‌స్టిట్యూషనల్ ప్రొవిజన్ ఏవి వున్నవో వాటి గురించి ఆలోచించి అలాటి దానికి వారికి స్పెషల్ సేఫ్‌గార్డ్స్ అంటారా-లాంగ్వేజెస్

ఆఫ్ మైనారిటీస్ వున్నాయి. వాటికి ఏ స్పెషల్ సేఫ్‌గార్డ్స్ ఇవ్వాలో ఆ సేఫ్‌గార్డ్స్ తప్పకుండా ఇవ్వండి. మన ఆంధ్రప్రదేశ్‌లో ఉర్దూయేకాదు, ఇంకా ఇతర భాషలు వున్నాయి. మైనారిటీకి సంబంధించిన భాషలు వున్నాయి. వాటికి కూడా మనం స్పెషల్ స్టేటస్ కాక వాటికి కావలసిన సేఫ్‌గార్డ్స్ ఇవ్వవచ్చు. ఉర్దుకు కూడా అలాంటి సేఫ్‌గార్డ్స్ కోరితే ఇవ్వటానికి అభ్యంతరంలేదు. పోనీ దీనికి స్పెషల్ స్టేటస్ ఇప్పించి బిల్లులో ఇన్‌కార్పొరేట్ చేద్దాం అంటే తప్పు. అది ముస్లిములకే వ్యతిరేకం. మన అఫిషియల్ లాంగ్వేజ్ తెలుగు అవుతున్నది కాబట్టి తెలుగు భాషకు ప్రాధాన్యం లభిస్తుంది. కాబట్టి వారు తెలుగు నేర్చుకొంటున్నారు. అట్లాగే మన దేశానికి సంబంధించిన నేషనల్ లాంగ్వేజ్ వుంది. హిందిని నేర్చుకోవటానికి ప్రయత్నిస్తున్నారు. ముస్లింలు తెలుగు, హింది, నేర్చుకొంటున్న వారి అభ్యుదయంతో వారు ముందుకు సాగిపోతుంటే వారికి ఒక విధమైన ఆటంకం, ప్రతిబంధకం కలిస్తున్నారని స్పష్టం చేయదలచుకొన్నాను. హిందూస్ ముస్లింస్ ఒకటే అన్న భావం వారిలో పుట్టించి, పెంపొందించాలంటే కూడా వీరిలో విభేదం కల్పించి, పెట్టుది చేసే వీరి ప్రయత్నం విఫలం చేయటానికి ప్రయత్నం చేయాలి. అందువల్ల నేను గవర్నమెంటుకు మనవి చేసేదేమి టంటే—

Instead of going into this controversy, will it not be proper for the Government to withdraw the Bill and postpone it to a later date? I give this suggestion to the Government and I hope Government will consider it sympathetically.

*(Sri P. Narayana Reddy in the Chair)*

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) :—అధ్యక్షా, ఆర్థికమంత్రిగారి బడ్జెటు ప్రసంగంలో చివర చెప్పిన కొన్ని వాక్యాలు వున్నాయి. "ఈ అయిదేండ్లలో మనం ఉత్తమ రీతిని కృషి చేశాం. వివిధ పరిస్థితులను ధైర్యంతో, సంకల్పంతో ఎదుర్కొన్నాం. మన ముందున్న కర్తవ్యం సులభమైనట్టిది కాదు. స్వల్పమైనట్టిది కాదు. ఆర్థిక సాంఘిక సమతపై ఆధారపడే ఒక నవ సమాజ వ్యవస్థను రూపొందించటమే ఆ కర్తవ్యం. కొలది సంవత్సరాలలో, బహుశః కొలది నెలల్లో చరిత్రలో తొలిసారిగా మానవుడు చంద్రమండలంలో వాలవచ్చు." అంటూ చాలా ఉత్తేజకరమైన ఉపన్యాసంలో అంతం చేశారు. సోషలిస్టు దేశం తొలిసారిగా చంద్రమండలంలో వాలటానికి చేసే కృషి మన కళ్లముందు వున్నప్పుడు మరి వారి బడ్జెటులో ఎక్కడ వాలారో కొంచెం అనుమానంగా వుంది. మనం మూడవ ప్రణాళిక పూర్తి చేస్తున్నాము. నాలుగవ ప్రణాళిక మొదటి సంవత్సరపు అంచనాలు వేసుకొంటున్నాము. మూడవ ప్రణాళిక ఆఖరు సంవత్సరంలో వున్న ప్రణాళికా వ్యయం 103 కోట్లనుండి నాల్గవ ప్రణాళిక మొదటి సంవత్సరంలో 79 కోట్లకు దిగజారటం మనం ఉత్తమ రీతిని చేసినకృషి ధైర్యంతో, సంకల్పంతో ఎదుర్కొని సాధించిన విశేషం. ప్రతి బడ్జెటు సమావేశంలోనూ అనేక సలహాలు ఇస్తూనే వున్నాము; రాష్ట్రంలో కాని, కేంద్రంలోకాని. కాని వారు వాటిని నిరాకరిస్తూ తమకు వున్న విధానాలు ఒకవైపు సోషలిజం లక్ష్యంగా చెబుతూ రెండో వైపు దానికి భిన్నమైన విధానాలనే గత 18 సంవత్సరాలుగా అనుసరిస్తున్నారు. ఏదో సామెత చెప్పినట్లు మన మంత్రులకు ఎంత చెప్పినా వినే లక్ష్యంలేదు. చెడ్డ తరువాత చాలా ఆందోళనపడే లక్ష్యం మాత్రంవుంది.

ఒక ఉదాహరణ చెప్పాలంటే కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశబెట్టిన బడ్జెటును పరిశీలించినట్లయితే, వారు ఏమి సూచించారో తెలుస్తుంది. మంత్రిగారు చూపిన గట్టి ఆశ ఎక్కడా కనుపించదు: ఆహార పదార్థాల ఉత్పత్తి తగ్గుతుంది అని చెప్పారు. Considerably less అని అన్నారు. మన పరిశ్రమలకు కావలసిన ముడి సరకు, ప్రత్తి, oil seeds, జనపనార, పొగాకు మొదలైన పారిశ్రామికోత్పత్తి తగ్గుతుంది, అని చెప్పారు. పారిశ్రామికోత్పత్తి గత సంవత్సరం మొదటి అర్ధ భాగంకంటే, రెండవ అర్ధభాగం బాగా తగ్గింది. బట్టల ఉత్పత్తి కూడ అలాగే ఉంది. జనపనార ఉత్పత్తి కూడ కొంత తగ్గుతుంది. హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ విపరీత నష్టానికి గురి అయిందని చెప్పారు. జాతీయ ఆదాయం, గత సంవత్సరం కంటె, ఈ సంవత్సరం తగ్గుతుందని చెప్పారు. జాతీయ ఆదాయం తగ్గింది; విద్యుచ్ఛక్తి తగ్గింది; పారిశ్రామికోత్పత్తి మొదటి అర్ధభాగం కంటె, రెండవ అర్ధభాగం లో తగ్గుతున్నది. ఇవన్ని ఆర్థిక బడ్జెటు చూస్తే కనుపిస్తున్నది. మొన్న జయపూర్ A.I.C.C మహాసభలో దేబరు చెప్పారు. "మన ఆహార సమస్య, దారి తెన్ను తెలియక ఉన్నది. మనం ఎక్కడకు పోతున్నమో తెలియకుండా ఉంది" అన్నారు. ఇన్ని ప్రణాళికలు అమలు జరుపుకొన్నా ఆహార ధాన్యాల ఉత్పత్తులు పెంచలేక పోయాము. దేశం ఈనాడు అతి క్లిష్టమైన ఆహార సమస్యను ఎదుర్కొంటూ ఉంటే: ఆత్మ సంతృప్తిని వెల్లడించేవారు, దేశాన్ని ఎక్కడకు తీసుకొని పోతున్నారో ఆలోచించమని కోరుతున్నాను. గగన మండలంలో చంద్రుణ్ణి చేరుకొనే దేశాలు ఏమి చేస్తున్నాయో పరిశీలించడం అవసరం.

మూడవ ప్రణాళిక 19 వేల కోట్లు అనుకొని 18 వేలకు కోట్లకు వేయడం జరిగింది. అలాగే నాలగవ ప్రణాళిక కూడ తగ్గింది. మనరాష్ట్ర ప్రణాళిక 103 కోట్ల నుంచి 73 కోట్లకు దిగ జారిపోయింది.

ఒక గౌరవ సభ్యుడు :—అధ్యక్షా! కేబినెట్ హోదా గల మంత్రి, చర్చల సందర్భంలో సభలో ఉండాలని ఉంది. పార్లమెంటులో కూడ ఆ విధంగా రూలింగు యిచ్చారు. ఇక్కడ కూడ ఆ విషయం ప్రస్తావన వచ్చింది. ఈ విషయంలో తమరు రూలింగు యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ బి. వి. గురుమూర్తి :—అధ్యక్షా, వారు పెర్మిషన్ తీసుకొనే వెళ్లారు. రెండు నిముషాలలో వస్తారు.

శ్రీ వి. శ్రీకృష్ణ:—ఈ విధంగా మన లక్ష్యాలు దిగజారుతున్నాయి. ఈ పరిస్థితిలో మన రాష్ట్రం సిగ్గు పడవలసిన స్థితిలో ఉన్నదని స్పష్టంగా తెలుస్తున్నది. ఆహార ఉత్పత్తులు దేశం మొత్తం మీద తగ్గిపోయాయి. ఈ మూడు ప్రణాళికల కాలంలో ఒక సంవత్సరంలో మాత్రం పది మిలియనుల పంట ఎక్కువ పండింది. ఆ సంవత్సరం, అనుకూల పరిస్థితులు ఉండబట్టి అలా జరిగి ఉంటుంది. ప్రతి సంవత్సరం మనం అనుకున్న, పెట్టుకొన్న లక్ష్యాలకు చేరలేక పోయాము. ప్రణాళికలలో ఆహారరంగంమీద పెట్టిన డబ్బు అంతా నష్టం అయిపోయింది. వ్యవసాయం మీద 2,360 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాము. కాని మనం సాధించిన ఘన కార్యం ఏమిటి ? ఏదో ఘనంగా బడ్జెటు ఉపన్యాసాలలో వ్రాసుకున్నందువల్ల వచ్చేది ఏమీ లేదని మనవి చేస్తున్నాను. 1970–71 నాటికి 122 మిలియన్ టన్నుల వరకు పోతామని చెప్పారు. చివరకు విదేశీ మారకం వాడకం తగ్గించి, ఒక్క గింజకూడ దిగుమతి చేసుకోనక్కర్లేకుండా చూడడానికి

ప్రయత్నం చేస్తాము. ఈ ఆశ ఎందుకు చూపించినట్లు? వచ్చే ఎన్నికలలో ప్రజలను మోసం చేసి వోట్లు సంపాదించడానికేనా? ఎన్నికలు అయిన తరువాత తొలి సంవత్సరం మొదలు పెడతారు పన్నులు వేయడం; ఆ నాలుగు సంవత్సరాలు పన్నులతో ప్రజలను నింపుతారు. ఆఖరు సంవత్సరం ఎన్నికలు దగ్గర ఉంటుంది కాబట్టి పన్నులు వేయరు. ఇది మీ పరిపాలనలో జరుగుతున్నది, ఇంతవరకు 9 ప్రతిపాదించిన బడ్జెట్టులలో 7 బడ్జెట్టులు మిగులు చూపించారు. ఆ విధంగా మిగులు బడ్జెట్టులు అని పత్రికలలో ప్రకటించుకొని సంతృప్తి పడుతున్నారు. ఈ విధంగా చేస్తు చిక్కులలో పడిపోతున్నారు. ప్రణాళికల మీద ఎందుకు దాడి జరుపుతున్నారో అర్థం కావడం లేదు. ప్రణాళికా రంగంలో ప్రభుత్వ వైఫల్య కారణంగా ప్రజలలో ప్రణాళికలంటె నమ్మకం పోతోంది. అందుకే స్వతంత్రపార్టీ నాయకులు ప్రణాళికలవల్ల ప్రజలకు శోష వస్తోందని అన్నారు. ప్రభుత్వ లోప భూయిష్ట ఆర్థిక విధానాల వల్లనే ప్రణాళికలు దెబ్బ తింటున్నాయి. రాజకీయ రంగంలో ప్రణాళికల మీద ద్వేషం పుట్టిస్తున్నారు. ఈ పద్ధతి దేశానికి శ్రేయస్కరంకాదు. ఇది గమనించాలని కోరుతున్నాను. ప్రభుత్వంయొక్క దివాలాకోరు ఆర్థిక విధానమే దీనికంతకు కారణం. ఆచార్యరంగాగారు 1936 సంవత్సరంలో అఖిలభారత కిసాన్ కాంగ్రెస్‌కు అధ్యక్షులుగా ఉన్నప్పుడు చెప్పిన మాటలు ఇవి:

"We are organising ourselves in order to prepare ourselves for the final integration of a socialist State. Till now the disastrous and anti-Kisan policy of placing national resources at the disposal of private capitalists has been followed in order to develop the industrialisation of our land. This policy has benefited only a few upper classes but has caused much sacrifice both to the peasants and workers in their double capacity of producers and consumers. So, it is our duty to see that the existing industries are brought under the ownership and management of the State or under its control and that no further industrial development is allowed on co-operative or collective basis. Of course, there is no harm to allow creation of and development of a few small industrial concerns up to a limit so long as they are regulated and controlled by the State."

అఖిలభారత రైతు మహాసభకు అధ్యక్షులుగా ఉన్నప్పుడు స్వాతంత్ర్యం రాకముందు అన్న మాటలు అవి. ఇప్పుడు దేశంలో మహారాజులకు, సంస్థానాధీశ్వరులకు నాయకులు అయిన తరువాత, అభిప్రాయం మార్చుకున్నారు. సక్రమంగా ప్రణాళికలు అమలు జరుపక, దివాళాకోరు ఆర్థిక విధానాన్ని అమలు జరుపుతున్నందున రాజకీయ వాతావరణం కలుషితంగా తయారవుతున్నది.

వెనుకబడిన తనాన్ని రూపుమాపి, దేశాన్ని అభివృద్ధి చేసుకొనుటకు మనం బడ్జెట్టును వేసుకుంటున్నాము. క్రొత్త వనరులను సేకరించుకొనడానికి మనం బడ్జెట్టును వేసుకుంటున్నాము వనరుల సేకరణకు కమ్యూనిస్టు పార్టీ వ్యతిరేకి కాదు. పొదుపు కావాలని ఎక్కువ expenditure capital goods పైన పెట్టుకొనే లక్ష్యాన్ని అనుసరించాము. వనరుల సేకరణకు మనం అనుసరించే పద్ధతులు ఏమిటి? Sri V.K.R.V. Rao దీని గురించి ఏమి చెప్పారు?

"For increasing the rate of interest and savings and setting the undeveloped economy towards sustained path of economic growth, it is essential that as large a portion as possible of the increments in national income generated by economic development should be channelled into savings and investments. Part of it may, of course, be made available by the private sector, but a large part of it will have to be borne by the public sector, especially in the early stages of economic growth."

మన పెరిగినటువంటి జాతీయ ఆదాయం ఎక్కడికి చేరిందో అక్కడనుంచి మన వనరులు సమకూర్చుకొనడానికి, వాటిని రాబట్టడానికి, ఆర్థిక ఫలోభివృద్ధికి ప్రయత్నం చేయాలి. అయితే వార చేస్తున్నది ఏమిటి? Socialism వారి లక్ష్యం. ఒనర్లు సమకూర్చుకొనడానికి చేస్తున్న పని ఏమిటి? దేశ పరిస్థితులు ఏమిటి? 1961 సెప్టెంబరు నుంచి 1962 ఆగస్టు వరకు survey చేసినదానిమీద రాజ్య సభలో జరిగిన చర్చ ఉదాహరణగా చెబుతున్నాను. Average per capita consumer expenditure in rupees per month...... lowest 10 percent కు rural areas లో 8 rupees నెలకు urban areas లో average రెండూ కలిపి 8.49. అక్కడనుంచి next 10, 50 percent వరకు యిస్తే half of the population rural areas లో రు. 16.47 పైసలు, urban areas లో రు. 8.94 పైసలు. ఈ రెండూ కలిపితే 17.56 highest ladder లో 10 percent కు rural area లో 51.16, urban area లో 88.76 17 నందల కాలరీస్ శక్తి సంపాదించే ఆహారం కావాలంటే అర కేజీ కావాలి. ½ kg. కి ఖర్చు నెలకు open market లో 15 రూపాయలు బియ్యం కొనుక్కోకుండా ఈ లెక్క ప్రకారం అందరు మామూలుగా చెప్పేది ఏమంటే ఈ starvation rate 50 per cent of the population starvation diet తో బ్రతకడానికి వున్న డబ్బు అంతా మొత్తం ఖర్చు పెడితే ఒక్క బియ్యం కొనుక్కుంటూ starvation diet మీద ఆధార పడడానికి తప్ప మరొకటి దిక్కులేదని 1961–62 లెక్కలలో తెలుస్తున్నది. యింకా కొనుక్కోవలసినవి అనేకం వున్నాయి. మూడింట రెండువంతులు ఆహారం మీద ఖర్చు పెడితే ఆఖరికి వాళ్లకు బ్రతకగలిగే స్థితి లేదని ఈ లెక్కలు చెబుతున్నాయి 1962 లో cost of living index 130 వుంటే ఈ రోజున 173 వుంది. All India Index ప్రకారం పెరిగిన తరువాత ఈ రోజు స్థితి ఏమిటి? అగ్గిపెట్టెల మీద పన్ను, కిర్సనాయిలు మీద పన్ను, పంచదార మీద పన్ను. ఇటువంటి పన్నులు వేసి, రుద్ది వారియొక్క పరిస్థితిని దెబ్బకొడుతూ, మీరు త్యాగం చేయాలి అంటున్నారు. మన దేశంలో పెరిగిన జాతీయ ఆదాయం ఎవరి చేతులలోకి పోయిందో, ఎక్కడికి పోయిందో, వారి నుంచి channel చేయకుండా, ఎవరైతే దానివల్ల ప్రయోజనం పొందలేదో వారి మీద మరో దెబ్బతీసి, సోషలిజం అనే పేరుతో సామాన్య ప్రజలను పీడించుకు తినే జాతిగా తయారై, అలాంటివి budget లో పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని మీరు గమనించాలి. ఎందుకు చెబుతున్నానంటే కేంద్రానికి కూడ యిందులో సంబంధం వుంది. మీరంటే జాతి కూడా వేస్తున్నది. కారణం ఏమంటే కేంద్ర ప్రభుత్వాన్ని గురించి మనం ఆలోచించాలి. పైన కాంగ్రెసు, క్రింద కాంగ్రెసు, అఖిలభారత కాంగ్రెసు

మహాసభలలో దేశానికి సంబంధించిన తీర్మానాలు వస్తూవుంటాయి. ఆ తీర్మానాలలో, చర్చలలో మీరు కూడా పాల్గొంటారు. మీ అభిప్రాయాలని చెప్పాలి. ఇందులో కేశవ అయ్యంగార్ చెప్పారు.

"The process of centralising financial powers has gone very far and State Governments have lost more or less their initiative and incentives; the Centre is mono-acting the entire drama of planning with the States as puppets.

ఇక మిగిలింది ఏమిటి? రైతుల మీద పన్నులు వేయాలి. బజారులో అమ్మేవస్తువులమీద sales tax పన్నులు వేయాలి. అసలు ముఖ్యంగా దేశానికి అవసరం అయిన వనరులు ఎక్కడ వున్నాయి? జాతీయ ఆదాయం ఎవరి చేతులలోకి, జేబులలోకి, ఖజానాలోకి పోయిందో వాళ్లను పట్టుకొనడానికి మీకు ఏదో Central Government వసూలు చేస్తే దాంట్లో పంచుకుని తీసుకుంటూ వుంటే ఈ ప్రభుత్వం మీద జాలి వేస్తోంది. మీకు బాధ్యత లేదని చెప్పను. మీ మహాసభలలో పోట్లాడాలి, కేంద్రంతో పోట్లాడాలి, ప్రతిచోట మీరు బాధ్యత వహిస్తున్నారు. ఏమి చేస్తున్నారని అడగడానికి మాత్రమే చెబుతున్నాను కాని మీకు బాధ్యత లేదని అనడంలేదు. మీరు చేయవలసింది చేయకుండా, తప్పుకొనడానికి ప్రయత్నం చేస్తే మంచిదికాదని మనవి చేస్తున్నాను. ముఖ్య మంత్రిగారు, ఆహారమంత్రిగారు గుంటూరుchanneal openingకు వచ్చారు. ఆ మహాసభలో ముఖ్య మంత్రిగారు, వారి ఎదుటనే వారి అధ్యక్షతనే ఒక మాట మాట్లాడారు. మన దేశానికి కరువు వస్తే సుబ్రహ్మణ్యంగారు అమెరికా పోయారు ధాన్యం కొరకు, తెచ్చిన ధాన్యం కిమ్మత్తు ఎంతోగాని, పడవకేవు మాత్రం రూ. 50 కోట్లు అన్నారు. ఈ మాట అంటూవుంటే నాకు సిగ్గువేస్తోంది అన్నారు. 18 సంవత్సరాలనుంచి వారికి సిగ్గు వేయాలి. 18 సంవత్సరాలైనా దేశాన్ని స్వయంపోషకం చేయడానికి చేతకాకపోతే అసమర్థులైనా కావాలి, లేక బుద్ధిపూర్వకంగా అయినా చేసి వుండాలి. దీనికి కారణం ఏమంటే......

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— Growth of population మా చేతులో లేదండి.

శ్రీ వి. శ్రీకృష్ణ :—జనం ఎప్పుడూ పెరుగుతారు. కాబట్టి దేశాన్ని అట్లాగే వుంచుదామంటే వారు అక్కడ కూర్చోనక్కర లేదు. Growth of population కు సరిపడే పంట పండాలి. లేకపోతే, జనానికి injection యిచ్చి, ఆపుతాము, birth control పెడతాము, యిదే మా solution అంటే, మీరు ఆర్థిక వేత్తలు వారు, మంత్రివర్గాలు అక్కరలేదు, రాజీనామా యిచ్చి యింటివద్ద కూర్చోండి. దేశాన్ని పాలించేవారు యింకా వున్నారని మాత్రం మంత్రిగారు గుర్తు వుంచుకోవాలి. ఈ రోజున రు. 250 కోట్ల రూపాయల ధాన్యం దిగుమతి చేసారు. 1964 వరకు average న మనం 2.6 మిలియన్ టన్నులు దిగుమతి చేసుకుంటూ వచ్చాం. ఈ రోజున 15 మిలియన్ టన్నులు దిగుమతి చేసుకుంటున్నాం. ఎక్కడికి వెళ్లామండి మనం? ఈ రూ 2,500 లలో shipping charges లేవు. నాగార్జున సాగర్ డాంకు మొదటి దశకు 91 కోట్లు పెట్టాలనుకుంటే, యిప్పటికి 10 యేండ్లు అయిన తరువాత చేతకాక వాయిదా పడితే వచ్చే సంవత్సరానికి 20 లక్షల ఎకరాలు సాగుకు యిచ్చే నీరు, 5 లక్షల, 80 వేల ఎకరాలకు మాత్రమే వస్తుంది. యిది సమర్థత అని Irrigation మంత్రిగారు సంతృప్తి పడితే దానికంటె ఆత్మ సంతృప్తి

మరొకటిలేదు. నాగార్జున సాగర్‌ను కేంద్రాన్ని తీసుకోమన్నాం. కేంద్రాన్ని తీసుకోమని అడగడానికి ధైర్యం లేదు. మంత్రి పదవి వస్తే తిరుపతి వెడతారు, లేక పోతే ఢిల్లీ యాత్ర కొడతారు. దేశంలో ఎక్కడ కరువు వస్తే అక్కడికి supply చేసే మనం, నాగార్జున సాగర్ కడితే దాంట్లో ఉత్పత్తి అయినటువంటిది దేశానికి ఉపయోగ పడే ఆహారం లభించేటప్పుడు, గద్దించి అడిగే శక్తి మనకు ఎందుకు లేక పోయింది. మేము పూర్తిగా మీవెనుక వుంటాము, గట్టిగా అడగండి అని అన్నాము కదా ? అస్సాంలో oil refinery యివ్వక పోతే మంత్రులు రాజీనామా యిస్తామన్నారు తమిళనాడులో యిద్దరు మంత్రులు హిందీ భాషమీద రాజీనామా యిచ్చారు. ఆ ధైర్యం లేకపోయింది. దేశంలో, నాగార్జున project కడితే, 20 లక్షల ఎకరాల మాగాణి సాగు అవడానికి 1955 లో శంకుస్థాపన చేస్తే 1966 వరకు నీరు యివ్వలేని అసమర్థతలో వుంటే, దేశంలో జోలిపట్టుకొని ఇతర దేశాలకులనుంచి తెచ్చుకొనడానికి రూ. 200 , 300 కోట్లు ఖర్చు పెట్టవలసి వచ్చింది. ఇది దేశానికి దగా. మీరు అసమర్థులు. ఇది మీరు గమనించాలి. మన దేశ ఆర్థిక విధానం పరాయివాడి చేతులలో వుంది. వాడి దయ దక్షిణ్యాల మీద ఆధారపడవలసిన స్థితి వచ్చిందని మీరు గుర్తుంచుకోవాలి ముఖ్యంగా.

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—మనదేశంకంటే రష్యా self supporting గావుందా....

శ్రీ వి. శ్రీకృష్ణ :—మీరు ఒకసారి అటువంటి ప్రశ్నవేస్తే సిగ్గువచ్చే సమాధానం చెబుతాను. ఈరోజున పత్రికలో రష్యా మనకు ఆహార పదార్థాలు ఇస్తున్నదని వుంది.

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—మనం కూడా ఇస్తున్నాం కొన్ని ఇతర దేశాలకు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఆమాటకు సమాధానం తరువాత చెబుతాను. Time ఇస్తే కావలసిన వన్ని చెబుతాను. 18 సంవత్సరాల తరువాత ఈ పరిస్థితులు ఎందుకు వచ్చాయి? మనం ఎక్కడ విఫలం అయ్యాము? మనం గట్టిగా నిలబడాలి. పోట్లాడాలి. వెనుక నాయకులు చేసిన వాగ్దానాలను కరాచీలో చెప్పిన వాగ్దానాలకు, 1947 ఆగస్టు అర్థరాత్రి ప్రధానినెహ్రూ ఇచ్చిన వాగ్దానాలను గుర్తు వుంచుకుంటే ఆనాటి మనుష్యులు కారు మీరు మరచిపోయారు, మారి పోయి దేశంలో మిమ్ములకు స్వాతంత్ర్యం కోసం నిలబడి, బలపరచిన జనాన్ని ప్రక్కదారులని పట్టిస్తున్నారని చెప్పవలసివస్తుంది. ఈనాడు మీరు గద్దెమీద కూర్చుని మీ వెనుక వున్న జవానికి మాత్రమే మేలు చేస్తున్నారని చెప్పదలచు కున్నాను.

Coramandal Fertiliser Factory సంగతి ఏమిటి? ఆహార పదార్థాలు తెచ్చుకుంటే దానికి ఈష్వరతులకు లొంగాలని తెలియజేస్తున్నారు. భూతలింగంగారిని యిలా అడిగారట.

"We are concerned that the Coromandal Fertiliser Project made good progress. I hope you can agree that the Centre and Andhra Pradesh should leave the company free to market in areas and to customers of its own choosing. Further, would it be assured that the company would be allowed to raise its selling price sufficiently to such and such rate?". అని భూతలింగంగారి సమాధానం

We would leave the company free to market in areas of economic marketability and to customers of its own choosing. Its selling prices could be so fixed as to break even on its ceiling programme.
మీకు తెలియదా యిది ? దీనిని అంగీకరించారండి ? గత సంవత్సరంలో ఇష్టం వచ్చినట్లు అమ్ముకొనడానికి అంగీకరించడం జరిగింది. ఈ Company గురించి ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. General manager వెన్నిన్ అనే ఆయన అక్కడ తిరుగుతున్న ఒక Van లో అమెరికన్‌లు తప్ప, భారతీయులు ఎక్కకూడదంటే, దానిమీద protest చేసి, దానిని సాధించలేక, అండలేక స్వామి అనే ఇంజనీరు తన ఉద్యోగానికి రాజీనామా ఇచ్చారు. ఇది చాలా అవమానకరమైన విషయం.

అలాంటి వాళ్లను దేశంలో పెట్టుకుని ఎరువులు ఇష్టంవచ్చిన ధరలకు అమ్ముకోమనీ, ఫ్యాక్టరీల్ని ఇష్టం వచ్చినట్లు కట్టుకోమనీ ఇదంతా ఎందుకు? ఈనాడు ఆహార పదార్థాల కొరతవల్ల జోలి పట్టుకుని ఇతర దేశాలకు దాసోహం అంటూ వెళ్లవలసిన ఖర్మమెందుకు ? లాల్‌బహదూర్‌శాస్త్రిగారు అన్నారు. ఆహార పరిస్థితి మీద—'నేను నా ఆత్మగౌరవాన్ని అమ్మను, దేశాన్ని డాలర్లకు తాకట్టు పెట్టను, ఆకలితో మాడైనా చస్తాను' అని చెప్పారు. ఇందిరాగాంధి చెప్పింది—" The country shall go without foreign aid if necessary, but shall not surrender its freedom. " అని. మనకేంద్ర ఆహార మంత్రిగారు ఏమన్నారో తెలుసా ? తిండికోసం మాన మర్యాదలను కూడా అమ్ముతా నన్నాడు. Washington Post 1965 అక్టోబరు 11 వ తేదీన అమెరికన్ officialయొక్క quotation ఇచ్చింది we are using food for bargain allright అని. మనదేశంలో తయారయ్యే ఒక factory ని వాళ్లకు కట్టబెట్టి ఏడు సంవత్సరాలు వాళ్ల ఇష్టం వచ్చిన మార్కెటులో ఇష్టం వచ్చిన ఏజన్సీలద్వారా ఇష్టంవచ్చిన ధరకు అమ్ముకునే అవకాశం మీరు ఇచ్చినట్లయితే మన రైతుల శ్రేయస్సు మీదృష్టిలో లేకుండ విదేశీ సామ్రాజ్యవాదులు లాభాలు మీదృష్టిలో వున్నాయనే విషయం మనం గుర్తించుకోవాలి. సబ్సిడీల క్రింద ఇప్పటికి 85 కోట్లు ఇచ్చారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు కట్టుకోవడానికి మొదటి అంచనాల ప్రకారం రు. 91 కోట్లు అనుకున్నాం. మనం ఆహార ధాన్యాలకొరకు ఇతర దేశాలకు కట్టబెట్టింది 1962 నాటికి రు. 82 కోట్లు. 1962 తరువాత 1966 వరకు లెక్కలు ఇప్పుడు available కాదు. దాదాపు ఒక నాగార్జునసాగర్ కిమ్మత్తుకు దాటిపోయి వుంటుంది.

ఇదంతా కూడా మేము సక్రమంగానే చేశాం అంటే అందులో అర్థం వుండదు. మాకు చేతకాక చేశాం అని చెప్పండి. అంతేగాని దాన్ని సమర్థించుకోవడానికి మాత్రం చూడకండి. అది దేశానికి నష్టం. దేశపురోభివృద్ధి జరగాలి. స్వయం పోషకత్వం కావాలి. ఈనాడు అనేక ఒడుదుడుకుల్లో మనం వున్నాం. సంక్షోభాలను ఎదుర్కొంటున్నాం. వీటినుంచి బయట పడాలంటే మన ప్రణాళికలు జయప్రదం కావాలంటే దానికి కావలసిన మార్గాలు, సూచనలు మేము చేస్తూవుంటే మీరు వినడంలేదు. చాదస్తపు మంత్రి చెబితే వినడు, గిల్లితే ఇప్పుడు చేసింది చేస్తాడు. మీరు కొంచెం మా సలహాలను పాటిస్తే ఇంతవరకూ వచ్చేదికాదు. ఇప్పటికి 1440 క్రోట్ల రూపాయలు రిజర్వు బ్యాంకులో ఆహార ధాన్యాల

క్రింద రూపాయి నాణ్యాల రూపంలో అమెరికాపేరుమీద వుందనేది గుర్తించు కోవాలి. ఆ రు. 1440 కోట్లలో 150 కోట్లు వాళ్ళు Embassy ఖర్చు పెడుతున్న పద్ధతి ఏమిటో కొంచెం పరిశీలించండి. ఈ రు. 1440 కోట్లు దేశంలో ఎక్కడకుపోతున్నాయో ఆలోచించి నట్లయితే మనదేశంయొక్క, ప్రజాస్వామ్యంయొక్క లక్ష్యాలకు ఎటువంటి ప్రమాదం కలుగుతుందో గుర్తించుకోవాలని కోరుతున్నాను. పంచదార మన దేశంలో 115 నయా పైసలు అమ్మినప్పుడు అమెరికాకు 55 న. పై. లకు ఇచ్చారు. 1965 లో 2.7 లక్షల టన్నులు ఎగుమతి చేశారట. ఇది 1965 నవంబరు 15 వ తేదీన కేంద్ర డిప్యూటీ ఆహారమంత్రి రాజ్య సభలో ఇచ్చిన లెక్క. దీనివల్ల Foreign exchange earning 11 కోట్లట. Export చేసినవారికి మన ప్రభుత్వం pay చేసిన subsidy రు. 17 కోట్లట. తెలివి తేటలుగల ఆర్థిక విధానం! చాలా సమర్థవంతమైనది, 11 కోట్ల Foreign Exchange కొరకు ఇక్కడ 115 న. పై.లు కిలో ఒక్కంటికి అమ్మి 55 న.పై.ల చొప్పున అమెరికా వాళ్లకు ఎగుమతిచేసి, మిల్లు యజమానులకు 17 కోట్ల రూపాయిలు subsidy క్రింద ఇచ్చే దుర్గతి ఈనాడు దేశానికి పట్టింది. అలాగే సహకార పంచదార మిల్లులు ఎందుకు దివాళా తీసినాయి అని అడిగితే రైతులకు చెరకుకు ఎక్కువధర ఇచ్చాము అని సమాధానం చెప్పారు. బ్రజిరాసింగు అనే కాంగ్రెసు ఎం.పి. 1958 లో చెప్పాడు.— Private sugar factory వాళ్ళు 70 కోట్ల పెట్టుబడితో 4 సంవత్సరాలలో 80 కోట్లు సంపాదించారట. మరి మనకు నష్టాలు ఎంచేత వస్తున్నాయి? తణుకు ఆంధ్రా షుగర్స్ యజమాని మీ వెనక కూర్చొని వున్నాడు. మీ రాజకీయాలను అటూ ఇటూ ఊపగలిగిన వ్యక్తి ఇన్ కంటాక్సు లెక్కల ప్రకారం ఆయనకు వచ్చిన లాభం, దొంగ మార్కెట్టుకు పోయింది విడిచి పెట్టగా 12 లక్షల 35 వేలు రూపాయలు. అలాంటి లాభాలు వాళ్ళకు వస్తూవుంటే, కోటి రూపాయలు పెట్టుబడిపెట్టి, కోటి 20 లక్షలు దండగ వచ్చినట్లు ఇక్కడ లెక్కలుచెప్పేట్లయితే దానిని గురించి ఏమనుకోవాలో నాకు అర్థం కావడం లేదు. ఇవన్నీ చాలా దారుణమైన విధానాలు వాటిని సరిచేసుకోకపోతే దేశం చాలా నష్టపడిపోతుందని నేను చెబుతున్నాను.

ఇక Co-operative spinning mills వున్నాయి. నిన్న ప్రగడ కోటయ్య ఒక స్టేటుమెంటు ఇచ్చాడు. నష్టం ఎందుకు వచ్చిందంటే పాతవాళ్లు లాభాలు తింటున్నారు. వాళ్ల competition కు తట్టుకోలేక పోతున్నాం, అని. పాత వాళ్లు ఏమంటున్నారంటే మెషనరీ అంతా పాత మోడలుది క్రొత్త మెషనరీ వస్తే economy ఎక్కువ; లాభాలు ఎక్కువ అని కొత్త మెషనరీ తెచ్చి పెట్టుకుంటున్నారు. కాని ప్రగడ కోటయ్యగారు చెడిపోయిన తుక్కు సరుకు తీసుకు వచ్చాడు చీరాల ఫ్యాక్టరీకి తన్ను సమర్థించుకోవడానికి ఆయన ఏదో అంటే దాన్ని మీరు కూడా సమర్థిస్తున్నారు.

గుంతకల్లులో వున్న spinning mill విషయం చూస్తే మన ఆంధ్ర దేశంలో పండే లోకల్ ప్రత్తి క్వింటాల్ ఖరీదు 275 రూపాయలు. అందులో 15% మాత్రమే వేస్టు వుంటుంది. కాని బొంబాయినుంచి 335 రూపాయలకు కొని తీసుకవస్తున్నారు: 55% waste వుంటుంది. అమిల్లు Transformer చెడి 10, 15 frames 10 మాసాల నుంచి మూలపడి వుంటే దానికి దిక్కు మొక్కూలేదు. అక్కడవున్న [illegible]

contractors షరీకై టాక్సులు ఎగవేయడానికి రైతుల పేరుతో వ్రాయించు కొని contractors ఎక్కువ లాభాలు సంపాదించడం చేస్తూ దాదాపు 4½ సంవత్సరాలలో 6½ లక్షలు దిగమింగిన మేనేజరును ఇప్పుడు suspension లో పెట్టారు.

Republic Forge Company గురించి, లేక Jayanthi Shipping Corporationగురించి సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు ఇచ్చిన సమాధానం ఏమిటి? " మేము పెళ్లి చూపులకు వెళ్ళాం, వరుడు చాలా అంద చందాలు గలవాడు, పిల్ల నచ్చి పెళ్లి చేశాం " అని సర్టిఫికేట్ను ఇచ్చినాయన ఈనాడు కురీపిలా కనబడుతూంటే దిక్కు దివాణం లేకుండా పోయింది. ఇప్పటికైనా జ్ఞానం తెచ్చుకుని defence కు సంబంధించినవి చాలా కీలకమైనవీ అయిన ఫ్యాక్టరీలు ప్రయివేటు వాళ్లకు కట్టబెట్టవద్దని కోరుతున్నాను. ఇలాంటివి రాజమండ్రి పేపరు మిల్లు విషయంలో చేశారు. ఆర్విను ఫ్యాక్టరీని మన చేతుల్లోంచి బిర్లాకు ఇచ్చి 1967 వరకూ ఆయనకు దఖలు పరిచారు. 1967 లో నైనా తీసుకునే ధైర్యం వుందా మీకు? మీ లోపాలను మీరు సరిచేసుకోకుండా దేశం కోసం మీరు ఏమీ చేయలేరని నేను చెప్పదలచుకున్నాను. దొంగ వ్యాపారం చేసేవాళ్లను ఎలక్ట్రిక్ స్తంభాలకు కట్టి ఉరితీయమని నెహ్రూగారు చెప్పారు. సింద్రి ఫ్యాక్టరీలో 3 లక్షల టన్నుల ఎరువులు తయారవు తున్నాయి. బస్తా రు. 39-20 పై.లకు లమ్మాలన్నారు. ఆ ఫ్యాక్టరీ గవర్నమెంటుది. పెట్టుబడి గవర్నమెంటుది. అసరకు దొంగమార్కెటులో రూ. 110,115 లకు అమ్ముతూ వుంటే దానికి బాధ్యులు ఎవరు? ఆ ఎరువులను రైతులకు పంచవలసినవారు ఎవరు? మీ జిల్లా పరిషత్తులా, మీరేగా! ప్రభుత్వ ఫ్యాక్టరీలో తయారయ్యే ఎరువులు బ్లాకు మార్కెటులో అమ్మబడుతూ వుంటే దాన్ని అదుపు చేయగల శక్తి మీకులేదు. మీకు C.I.D. సిబ్బంది వుంది. ఆ సిబ్బందికోసం సంవత్సరానికి 75 లక్షల రూపాయలు ఖర్చుపెడుతున్నారు. ఇంత సిబ్బందిని పెట్టుకుని దొంగ మార్కెటున్న అదుపుచేయలేకపోతే ఇక మీరెందుకు వున్నట్లో నాకు అర్థం కావడంలేదు.

నిన్న ఇక్కడ మౌలాలీ విషయం చెప్పారు. అల్లా ఉద్దీన్ అనే ఆయన ఎరువుల్లో నల్లమట్టి కలుపు తున్నాడట. రోజుకు 600,700 రూపాయలు కమీషను సంపాదిస్తున్నాడట. ఈ విషయము మీ కాంగ్రెసు సభ్యులే చెప్పారు. మేము చెబితే మీ మీద ద్వేషంతోనూ, కోపంతోనూ చెప్పామనీ లేక పోతే ఓట్లకోసం చెప్పామనీ మీరు అనుకోవచ్చు. మీ కాంగ్రెసు సభ్యులే చెబుతున్నారు. ఆ మట్టి కలిపిన ఎరువులు తీసుకెళ్లి రైతులకు ఇస్తూవుంటే ఆ పంటలు పాడైపోతే దానికి బాధ్యులు ఎవరు?

4 వ ప్రణాళికలో ఊబిలో కాలుపెట్టి లేవకుండా వుండే దుస్థితిలో పడుతున్నామనే విషయం దృష్టిలో పెట్టుకొంటే ఈ ప్రణాళిక విషయంలో వ్యతిరేక వాతావరణం తీసుకు రావడానికి మీరు చేసే పనులు ఉపయోగపడతాయి. 273 కోట్ల income tax రావాలని చెప్పారు గత బడ్జెట్ సమావేశంలో. డిపార్టుమెంట్సులో వేలకొలది ఉద్యోగస్తులున్నారు. ఎందుకు తొంబ. ఒక శాఖలో 8 Directors, 8 Dy. Directors, 8 Joint Directors వున్నారు. దానిపై Corporation మరొకటి వుంది. సిబ్బంది ఖర్చులు 2 లక్షల 5 వేల రూపాయలు. కాంగ్రెసులో వోడిపోయిన వారికి అందులో posts ఇవ్వడం జరుగుతున్నది. కాంది శీకులకు స్థానాలు అవి. సిబ్బందిని నియమించినా, ఇవ్వ వలసిన దానిని వసూళ్లు చేయకుండా వున్నారు. దానివల్ల కలిగే నష్టాన్ని

గురించి ఆలోచించాలి. Oil Industry nationalise చేస్తే 100 కోట్ల రూపాయలు మిగులుతుంది. ప్రతి చిన్న వస్తువుపైనా పన్ను వేశారు. Imperial Tobacco company భారత దేశంలో వుంది. 1964 మార్చి ఆఖరికి 94 లక్షలు లాభం వుంటే, 1965 మార్చికి ఒక కోటి 54 లక్షలు అయినది. దానిపై పన్ను వేశారా ? పరోక్షపన్ను యేది వేసినా అది consumer పై పడుతుంది. సిమెంటు ధర 16 రూ.లు చేసి కొంతమందిని కుబేరులుగా చేస్తున్నారు. commission లెక్కల ప్రకారం తాతాగారికి 414 కోట్లు, బిర్లాగారికి 290 కోట్లు, మరొకరికి 154 కోట్ల రూపాయలు ఆస్థి వుంది. ఇది కాక దొంగ మార్కెట్‌లో black money 2 వేల కోట్లకు వుందని శ్రీ నందాగారు అంటున్నారు. మరొకరు 3 వేల కోట్లని అంటున్నారు. కోట్లకు దిగమింగినవారిని వదలిపెట్టి, దానిని అజమాయిషి చేసే ప్రయత్నం చేయకుండా ప్రతి వస్తువుపై పన్నువేసే పద్దతి మానుకోవాలి. Elections రాబోతున్నాయి కదా అని పన్నులు వేయవద్దనుకొని కరిమింగిన వెలగపండును తీసుకొనివచ్చి మా ముందు పెట్టారు. 4వ ప్రణాళిక మొదటి సంవత్సరం ఈ స్థితికి తీసుకురాబడింది. డబ్బు రాబట్టుటకు ప్రయత్నము చేయడంలేదు. ప్రభుత్వ బ్యాంకుకు deposits 330 కోట్లనుండి 450 కోట్లకు పెరిగాయి. రు. 2,900 కోట్లకు పైగా షెడ్యూలు బ్యాంకులకు పెరిగాయి. షెడ్యూలు బ్యాంకుల పెట్టుబడి 30 కోట్లు. ఇప్పటికి 24 కోట్లు లాభం తిన్నారు. 20 కోట్లు Security Reserve Funds వున్నాయి. వాటిని వదలివేసి, లాభాలను వదలిపెట్టడం జరుగుతున్నది. L.I.C. వారికిచ్చినట్లుగా compensation ఇస్తే వారు అవతలికి వెళ్లిపోతారు. అలా చేయకుండా ప్రణాళికలను రూపొందించుకుంటే గజేంద్ర మోక్షంలో పడుతారు. చాలా నష్టం వాటిల్లుతుంది. వాసుదేవరావుగారు గవర్నరుగారి ప్రసంగంపై మాట్లాడుతూ రాజమండ్రి పేపరు మిల్లు అమ్మివేసే విషయం కొన్ని విషయాలు చెప్పారు. నష్టం, లాభం అనేవి ఆలోచించకండి. జాతీయ పాలసీలు వున్నాయి. వాటిపై విశ్వాసం లేదని సడలిస్తే ప్రమాదం తటస్థిస్తుందని కాంగ్రెసు సభ్యులు చెప్పారు.—పన్నులు వేస్తామంటే మాకు వోట్లు రావని గున్నయ్యగారు చెబుతూ పన్నులైనా తగ్గించండి లేనిచో 300 రూ. లిచ్చి ఇక్కడయినా కూర్చో పెట్టండని చెప్పారు. R.T.C. బస్సుల గురించి చెబుతూ నష్టం వచ్చిందన్నారు. గుంటూరు జిల్లాకు extend చేసిన సంవత్సరం, క్రిత సంవత్సరం కంటే 60 లక్షలు నష్టం వచ్చిందన్నారు. కారణం చెప్పాలంటే ఆయిల్‌పై కేంద్రం పన్ను వేసిందని చెప్పారు. ప్రతి మైలుకు 3 పైసలు నష్టం వచ్చిందని అన్నారు. అన్నీ అయిన తరువాత బస్సులు నడపాలంటే రేటు పెంచాలన్నారు. రేట్లు పెంచారు. Minimum 20 పైసల నుండి 30 కి పెరిగింది. బస్సు ఎక్కేవారి జేబుకొట్టే కర్తవ్యంగా వుంది. ఈలాంటివి జరుగుతున్నాయి. ఈ పన్నుల విధానంలో ఈ రకమైన పద్దతి తప్పు. గురుప్రసాద్‌గారిని పెడితే దివాలా తీయించారు. వారు ఎవరికో లాభం చేకూర్చారు. కనుక రిటైరు అయిన తరువాత వారికి మంచి ఉద్యోగం వచ్చింది. కమిటీ వేసి అందులోని లొసుగు బయట పెట్టించాలి. Self starter లేదని బస్సులను 10 గంటలు కండిషన్‌లో పెట్టించి, వాటి turn వచ్చేవరకు work చేయించడం వల్ల వాటి life 15 సం.ల నుండి 3 సం.లకు వస్తుంది. కాకాని వెంకటరత్నంగారు చెప్పారు. ఈలాంటి దివాలాకోరు తనంగా ఈరోజున 2 కోట్ల 50 లక్షలు విలువచేసే సరుకు దిక్కు దివాణం లేకుండా పెట్టి వుంచారు. దానికి కోటి రూపాయలను depreciation క్రింద తీసివేసే వారిని ఇందులో కూర్చో

బెట్టారు. ఇటువంటివారికి సౌకర్యాలు కలుగజేస్తూ నష్టం వచ్చిందికదా అని సామాన్య ప్రజలపై పన్ను 4 సంవత్సరములుగా వేసి 5 వ సంవత్సరం మాత్రం వేయుడంలేదని కూర్చున్నారు. ప్రణాళిక మొదటి సంవత్సరం కేటాయింపు 103 కోట్లనుండి 73 కోట్లకు తగ్గించి దివాలా కోరు బడ్జెట్టున్న మాముందు పెడితే సంతృప్తి పడి బలపరుస్తా మనుకోవడంపొరపాటు. ఇది మాత్రం పరిశీలించి సరిచేసుకొనడం అవసరం. రాష్ట్ర వనరులను గురించి కొన్ని విషయాలు మనవి చేయుదలచుకొన్నాను. Prohibition గురించి ఎన్నిసార్లు చెప్పినా ఎట్టించుకొనడం జరగుటలేదు. గాంధీగారి ప్రియశిష్యులంకదా ! వారిమాట కాదనలేము. కనుక చేస్తూన్నామని అన్నారు. గాంధిగారు

I suggest that there is a larger and constructive side to prohition. People drink because of the conditions to which they are reduced. It is the factory labourer and others that drink. They are forlorn and uncared for and they take to drink; they are no more vicious by nature than tea-totallers or saints by nature. The majority of people are controlled by this environment."

అని చెప్పారు. 1947 లో రాజగోపాలాచారిగారు ప్రొహిబిషన్ ప్రవేశపెట్టినప్పుడు కేంద్రం జాగ్రత్త పడమంది, కాని ఆమాట వినలేదు. మద్రాసు రాష్ట్రంలో ప్రొహిబిషన్ పెట్టారు; నష్టం ఎంత? ఆనాడు రామమూర్తి కమిటీని వేసినప్పుడు మన ఆంధ్రప్రాంతం 11 జిల్లాలలో 5 కోట్లు నష్టం వస్తోందని లెక్కవేసి చెప్పారు. వాంచూ కూడ చెప్పాడు—ఆంధ్రప్రాంతం జిల్లాలలో 5 కోట్ల 96 లక్షల నష్టం అని. కొత్తగా ఆంధ్రరాష్ట్ర నిర్మాణం అవబోతోంది కాబట్టి బడ్జెటులో లోటు ఉంటుందని, అభివృద్ధి ప్రణాళికలకు డబ్బు ఉండదని ప్రొహిబిషన్ ఎత్తివేస్తే అదనంగా ఆరు కోట్లు వస్తుంది, ఇంకా ఆదాయం పెరుగుతూ ఉంటుందని, ఆ విధంగా ఆంధ్రరాష్ట్రం ఆర్థిక స్తోమత పెంచమని సలహా ఇచ్చారు. 1951 లో బెంగుళూరు లో ఎ.ఐ.సి.సి. సమావేశంలో నెహ్రూ చెబుతూ ఆర్థిక వనరులు దెబ్బతినేట్లు steps తీసుకోవద్దని, ఆవిధంగా తొందర పడవద్దని ఎన్నికల ప్రణాళికలో ప్రొహిబిషన్ పెట్టుతుంటే దానిని లేకుండా తోసేస్తే, బలవంతంగా రాజగోపాలాచారిగారు ప్రొహిబిషన్ పెట్టారు. ఆ పాపానికి అప్పుడు సేల్సుటాక్సు వేశారు. ఆయన చెప్పారు. ఒక పువ్వుమీద తుమ్మెద వాలితే ఆ పువ్వు వాడిపోకుండ అందులోని పుప్పొడిని పీల్చేస్తుంది, అలాంటిది సేల్సుటాక్సు అని, ఇప్పుడు అది దిద్దుకొనుటకు చేతగాక ఏమి చేస్తున్నారంటే నీరా అని రెండు గంటలదాకా త్రాగమన్నారు మొన్న. ఇప్పుడు అయిదు గంటలదాకా త్రాగమన్నారు. అదీగాక కృష్ణాలో తయారుచేసి ఖమ్మంలో త్రాగమన్నారు. ఇక్కడ చక్కగా ఎంబాసడర్ కారులో వెనక భాగంలో వేసుకుని గుంటూరుకు పోయి త్రాగవచ్చును—త్రాగేవారుంటే. అక్కడ నాగార్జునసాగర్ ఇవతల ప్రక్క త్రాగవచ్చును; అవతల ప్రక్క త్రాగకూడదు (Interruption). ఇప్పుడు అవతలప్రక్కకూడ త్రాగవచ్చును—కలిపేశారు. ఎందుకు ఇది చాదస్తం? ఎవరికోసం? కనీసం ఆ డబ్బు వినియోగించడానికి లేకుండ ఆ వనరును చెడగొట్టి ఇంతకాలం నుంచి చెబుతున్నా తీసివేయకుండ, ఇప్పటికీ మీరు అటువంటి మాటలు చెప్పడం పొరపాటు.

N.G.Os. గురించి చెబుతుంటే మీరు చెప్పే సమాధానం ఏమిటి? ఒక విషయం చెబుతున్నాను. 1961లో—

—at its meeting held on 31-10-61, the State Labour Advisory Board resolved to recommend to the Government for the linking of D A. with cost of living index figures. It is felt that if the recommendation of the Board is accepted it would be difficult for the Government to resist similar demands from other quarters, *viz.*, Government employees and employees in Government Undertakings.

ఎంత సాధు గవర్నమెంటు? లేబర్ అడ్వైజరీబోర్డ్ క్రియేట్ అయి వున్నట్లయితే క్వాసీ గవర్న మెంటల్ బాడీస్‌లో వచ్చే డి. ఏ. అట ; cost of living index తో ఇవ్వమని అడుగులారట. సోషలిజమ్ తెస్తారట. గాని పెరిగే ధరలకు కరువు భత్యం ఇవ్వరట. అంటే స్వరాజ్యం వచ్చిన నాటికంటె వారి జీవితం దిగజారాలని, బుద్ధిపూర్వకంగా మీరు అనుకొని చేసినది కాకపోతే మీరు ఇక ఏమి చేయగలరు? దాసు కమీషన్ రిపోర్టులో చెప్పారు. ఇది దయాధర్మాలతో ఇచ్చేదికాదు, దీనిని గురించి పరిశీలించాల్సిందిలేదు; మీయొక్క generosity కాదు. న్యాయబద్ధంగా, cost of living index పెరిగితే, కనీసం 90% neutralize కావడానికి డి.ఏ. పెంచడం మీ (ప్రభుత్వ) బాధ్యత అని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంప్లాయీస్ కేంద్ర ప్రభుత్వం ఎంప్లాయీస్ ఈ స్వరాజ్యం వచ్చిన నాటికి ఉన్న real జీతాలు, అప్పటి cost of living index ఇవాళ cost of living index కు— జీతాలలో ఆనాటికీ ఈనాటికీ—మీ పుణ్యమా అంటూ అప్పుడప్పుడు కాస్త పారేసింది పెరిగిన ధరలకు సరిపోదు—పోల్చిచూస్తే వారు దిగజారారు. వారి జేబులు కత్తిరించారు గాని మరొకటి కాదు. వారు అడిగిన ప్రకారం తక్షణం డబ్బు ఇచ్చేపని చేయకపోతే; అది బాధ్యతతో కూడిన పని కాదు; దాని పర్యవసానం మీరు అనుభవించక తప్పదు. ఆ talks fail అయినట్లు వార్త వస్తోంది. Pay range—5 రూపాయలు lower range లో ఇస్తామని, వాగ్దానము చేశారు; 5 10; 12; పోనీ ఆ బార్గెన్ చూద్దామానాలుగున్నరకోట్లు అవుతుంది. ఇంకా 60, 79, లక్షలు ఇవ్వాలంటే ఏమినొప్పి? గాని దానికోసం ప్రొహిబిషన్ మానేసేయరు. అసలు N.G.Os. మెమోరాండంలో ఎకానమీ ఎట్లా చూపించాలో concrete suggestions ఇచ్చారు. వారిని ఉత్సాహపరచండి, న్యాయమైన జీతాలు ఇచ్చి డి.ఎ. ఇవ్వడం అలాంటి సౌకర్యాలు కలిగిస్తే దేశంలో పరిపాలనా విధానంలో మంచి చురుకుతనంగా పాల్గొని ప్రణాళికలు జయప్రదంగా దేశభక్తితో నిర్వహించి సంతృప్తి కలిగింది అనే విధంగా పనిచేయగలరు. లేకపోతే ప్రభుత్వాన్ని స్తంభింప జేసుకునే ప్రయత్నం తప్పితే, చీటికీ మాటికీ నష్టం తప్పితే మరొకటికాదు. ఇతర రంగాలలో ఎలెక్ట్రిసిటీ అటువంటి డిపార్టుమెంట్సులో వారి వేతనాలు ఆలోచించాలి. ` cost of living index గురించి కూడ బొంబాయిలో Experts committee చెప్పారు—దగా మోసం, fraud -7% fraud ఉందని చెప్పారు. 1947 లో 100 ఉంటే, 1963 లో 190 కి పెరిగింది. ఇప్పటికి 200 పైన 210 ఉంటుంది. దానికి 7% కలిపితే ఆదామాషాలో వేతనాలు పెరిగాయా అంటే లేదు. కార్మికుల విషయంలో చట్టాలు చేస్తున్నారు. Bonus Act వచ్చింది. కాని, అవి అమలు జరుపని వారిని ఏమీ చేయలేదు. co-operative sector లో చూస్తే కో ఆపరేటివ్ మంత్రిగారు డబ్బు ఇవ్వాలి. మీరు అప్పాయింట్‌చేసిన డైరెక్టర్సే; అట్లాంటివారు కూడ ధిక్కరించి,

మీవద్దకు రకుండ ఏమీ ఖాతరు చేయుటలేదు. ఉద్యోగస్తులను తీసేసి పనివారి రిట్రెంచ్ చేసిన ఫ్యాక్టరీస్ ఉంటే మీరు ఏమీ మాట్లాడలేదు. ఈపరిశ్రమలవారు wage board ను ఖాతరు చేయకుండ raw materials దొరకడం లేదని, దొంగలెక్కలు వ్రాసిన నష్టమని, చూపించి lockout చేసి చేస్తుంటే ఆకార్మికులను, ఉద్యోగులను కాపాడటానికి మీకు చేతకాదు. హరిశ్చంద్ర ప్రసాద్‌గారి పెమ్మలత టెక్స్‌టైల్స్ ఇతర మిల్లులలో పోలిస్తే wage bill తక్కువ. spindles ఎక్కువ. ఆయన M.L.A. ని వెనక ఉండి పరువు ప్రతిష్ట కలిగిన వ్యక్తి. ఆయన మిల్లులోని కార్మికులు దిక్కు దివాణం లేకుండ ఉన్నారు. కాకినాడలో Sarvaraya Textiles లో అందరినీ తీసేసి కార్మికులను అనేక రకాలుగా అణచివేయడానికి ప్రయత్నిస్తున్నారు. కాని వారిని ఉద్యోగాలలోంచి తీసివేయడం ఎందుకు అని అడగడం ప్రభుత్వానికి చేతకాదు, ఇలాంటివి జరుగుతుంటె సోషలిజం ఎట్లా స్థాపించగలరు? పరిశ్రమలను తాకలేరు. దేశంలో కార్మికులయొక్క మధ్య తరగతి ఉద్యోగులయొక్క హక్కులు కాపాడలేరు. రైతాంగంయొక్క హక్కులు కాపాడి రైతులకు న్యాయంగా ఎరువులు పంపిణీ చేయండి. మా జిల్లా పరిషత్తు అఖిలపక్ష కమిటీవారు జిల్లా అంతా తిరిగి ఏకగ్రీవంగ సంయుక్తంగా రిపోర్టు పంపారు. అందులో కాను వెంగళరెడ్డి యమ్. పి.యన్. వెంకట్రావు, యమ్. ఎల్.ఏ; ప్రగడ కోటయ్య, పి. సత్యనారాయణ, నేను, శివయ్య, ఇండిపెండెంట్ మెంబరు వావిలాల గోపాలకృష్ణయ్య, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు నారపరెడ్డి, జిల్లా పరిషత్తు చైర్మెన్ మేడూరి నాగేశ్వరరావుగార్లు —, అందరు కలసి చేసిన సూచనలున్నవి. అందులో చెప్పారు. దేశంలో తీవ్ర అసంతృప్తి, నిస్పృహ, ఎందుకు వ్యాపించింది. అంటే రైతాంగానికి ఎరువులు సప్లయి చేయడం కోర్కెలు పరిష్కారం చేయుటంలో ప్రభుత్వ రంగంలో జాప్యం ప్రధాన కారణమని ఏకగ్రీవంగా చేసిన తీర్మానం ఉన్నది. ఇది మీకు పెట్టను; చర్యలు తీసుకోవాలనేది పట్టదు. మేము బాధతో చెప్పాల్సి వస్తోంది. ఇది గమనించి ఆలోచించాలి.

వందేమాతరం రామచంద్రరావుగారు భాషా సమస్య తీసుకువచ్చారు. పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గారు మాట్లాడిన సందర్భాన్ని పురస్కరించుకొని చెప్పారు. పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు నేను కూడ సెలక్ట్ కమిటీలో ఉన్నాము. ఇప్పుడు టైమ్‌లేదు కాబట్టిదానిని గురించి వివరంగా మాట్లాడదలచలేదు. మొన్న జరిగిన యుద్ధములో మహమ్మదీయులంతా మతోన్మాదులని అనుకో నక్కరలేదు. ఎందుకంటె దేశంలో రుజువు చేశారు. ఎవరైనా దేశంలో మతోన్మాదన్ని రెచ్చగొట్టేవారు దేశానికి నష్ట జాతకులు. ఇవ్వాళ వారు చదివిన ఉపన్యాసాలు చదువుతుంటే, రక్తం ఉడికెత్తుతుంది. ఎందుకంటె మహమ్మదీయ ప్రజల పేరుతో వాళ్ల గొంతులు కోయటానికి, రెచ్చగొట్టేటటువంటి మతోన్మాద ఉపన్యాసాలు వారికి మేలు చేసేవి కాదని, ఆ ఉపన్యాసాలు మేము ఎప్పుడూ కూడ సుతరాము అంగీకరించమనే విషయాన్ని చెబుతున్నాము. అదే విధంగా మహమ్మదీయులకు వ్యతిరేక ఉపన్యాసాలు చెప్పినా, దానిని అంగీకరించము. మతసామరస్యం కావాలి. మనం భారత పౌరులుగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలి. లౌకిక రాజ్యంగా మన ప్రజా స్వామ్యం చిరకాలం వర్ధిల్లాలి; అని అనుకొనవలసిన పరిస్థితిలో దానిని మాత్రం అట్లా జరగ నివ్వము. వారు 22 లక్షలమంది ఉన్నారు. వారి భాషకు 1962 లో ప్రభుత్వం ఒక జి.ఓ. ద్వారా కొన్ని గ్యారంటీలు ఇచ్చి, కొన్ని వసతులు కల్పించింది. దానికి స్టాట్యుటరీ ఇవ్వటానికి మన మందరం పరిశీలించి దానికి తగినటువంటి హామీ ఇవ్వవలసిన అవసరం ఉంది. మా తరఫున గిరి ప్రసాదరావుగారు

డిటెన్యూన్ విషయం వివరంగా చెప్పారు. అది పరిశీలనలో ఉంది అన్నారు. కొన్ని రాష్ట్రాలు విడుదల చేస్తున్నాయి. మనం కూడ వీలైతే వారు ఈ సమావేశంలో పాల్గొనటానికి వీలుగా వెంటనే వారిని విడుదలచేసి, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించటానికి, దేశంలో పౌరసత్వ హక్కులు కాపాడటానికి మరింత సౌకర్యాలు కలుగజేయాలని చెబుతున్నాను. ఈ బడ్జెట్ మాత్రం చాలా ఆశాభంగం కలిగించింది. ఇది కరిమింగిన వెలగపండువలె ఉంది. ఇది మాత్రం చాలా ప్రమాదము. మంత్రిగారు దీనిని సమర్థించటానికి ప్రయత్నం చేయటం కాకుండా, నాలుగవ ప్రణాళికను మనమంతా ఉత్సాహప్రదంగా ముందుకు తీసుకు వెళ్లటానికి ప్రయత్నం చేయాలి. ఇతర దేశాలవారు ఆకాశానికి చంద్రమండలానికి ఎగురుతుంటే, మనం అధోలోకానికి వెళ్లే పని మాత్రం చేయవద్దని మళ్లీ మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

✓ఆర్థికమంత్రి (డాక్టర్ ఎం. చెన్నారెడ్డి) :—అధ్యక్షా, గత ఐదు రోజులనుండి సుమారు 62 మంది సభ్యులు ఈ చర్చలలో పాల్గొని, అనేకమైన అభిప్రాయాలు, విమర్శలు చేసినందుకు వారికి నా కృతజ్ఞత తెలుపుతున్నాను. గంట 40 ని. గంటన్నర మాట్లాడినవారు, కొద్దిసేపు మాట్లాడినవారు నారందరు కలిపి లేవదీసిన మాటలు గురించి క్లుప్తంగానైనా మనవిచేయాలంటే ఎంత కష్టసాధ్యమో, ఎటువంటి అయోమయ పరిస్థితిలో నేను ఉన్నానో, గౌ. సభ్యులు ఊహించుకో గలుగుతారని ఆశిస్తున్నాను. అందుచేత అన్ని విషయాలపట్లా ఈ పూట వివరాలు చెప్పటం సాధ్యం కాకపోవచ్చును. దీనితర్వాత వస్తున్న ఈ డిమాండ్స్‌పై చర్చల సందర్భంలో ఈ విషయాలన్నీ మళ్లీ రావటానికి అవకాశం ఉంది. నేను కొన్ని విషయాలు చెప్పజాలకపోతే, నేను ఏదో ఉపేక్షించినానని గాని, నిర్లక్ష్యం చేసినాననిగాని గౌరవ సభ్యులు కోపగించుకోకుండా తిరిగి డిమాండ్స్ చర్చకు వచ్చినప్పుడు అందులోని విషయాలపట్ల మరీ వివరంగా చెప్పే అవకాశం ఉంటుందని నేను మనవిచేస్తున్నాను. ఈ ఉపన్యాసం చాలా పొడుగుగాఉంది అన్నారు. నిజమే నేను చాలా తగ్గించాలని ప్రయత్నం చేశాను. రెండు సంవత్సరాలు నాకు ఈ అనుభవము. ఈ రెండు సంవత్సరాలలో మొదటిసారి కొన్ని మార్పులు తేవటానికి ప్రయత్నం చేశాము. ఇప్పుడు కొన్ని మార్పులు చేశాము. కొన్ని తప్పనిసరిగా ఈరిపోర్టులో రాకపోతే అందులో ప్రత్యేకించి గౌ. సభ్యులకు మిగతా వివరాలన్నీ అందజేయబడతాయి. బడ్జెట్ ప్రసంగం గౌ. సభ్యులందరు చదువుతారని కూడ నాకు తెలుసు. మనకు ఐదు రోజులు సెలవుకూడ ఉంది. కేవలం బడ్జెట్ స్పీచ్ చదివినప్పుడు చిన్నదైనా గౌ. సభ్యులకు ఒక చిత్రమువస్తే బాగుంటుందనే ఆలోచన తప్ప, దీర్ఘమైన ఉపన్యాసం చేయాలనే కోరిక గాని, గౌరవ సభ్యులకు అధికంగా శ్రమ కలిగించాలనే ఉద్దేశ్యం గాని, ఏమీ కాదని నేను మనవి చేస్తున్నాను. దానిలో వాడిన భాషను చాలామంది పొగిడినారు; కొందరు విమర్శించారు. కొందరు కోప్పడ్డారు. కొందరు సంతోషించారు. అన్ని రకాల అభిప్రాయాలు చెప్పడం జరిగింది. సహజమే. ఇంతమంది అనుభవజ్ఞులు. సమర్థులు ఉన్నటువంటి హౌవుస్‌లో ఇన్ని రకాల అభిప్రాయాలు సహజము. ఇన్ని రకాల అభిప్రాయాలు రాకుండా పోతే పొరపాటు కాని వచ్చిందంటే ఆశ్చర్యంలేదు. ఆ ఉపన్యాసంలో సాధారణంగా అంకెలే ఇస్తే బాగుండదేమోనని, కొన్ని రాజకీయపు, ఆర్థికపు ఆలోచనలు, మనకందరికి సంబంధించిన విషయాలు దేశ ఆర్థిక వ్యవస్థ స్వరూపాన్ని ఇచ్చే సమయమున మనం అవలంబించటానికి ప్రయత్నం చేస్తున్నటువంటి పద్ధతులలో అవకాశాల పట్ల అక్కడక్కడ చెప్పటం జరిగింది. అది ఏదో తమాషాకని చెప్పిందికాదు. కొందరు ఇది ఎన్నికల కోసం ఉపయోగపడటానికి చేసినదని అన్నారు. కొందరు కొన్ని మెరుగులు చూపించి, అలంకారప్రదంగాచేసి, లోపల ఉన్న మరుగును, బలహీనతలను కప్పిపుచ్చటానికి, బడ్జెట్‌ను సమర్థించటానికి చేసిన ప్రయత్నమని కోప్పడ్డారు. వారు

అట్లా కోపపడ కూడదని నేను సవినయంగా మనవిచేస్తున్నాను. ఇందులో ఈ బడ్జెట్ ఉపన్యాసంలో, రాజకీయ విషయాలను చెప్పి, ఒక ఆలోచన తేవటం తప్పు అని ఎవరైనా అనుకొంటే, దానిని నేను అంగీకరించటానికి సాధ్యపడటం లేదు. రాజకీయంగా ఒక ఆలోచన చెప్పటం, ఆలోచన చెప్పి ఆ ప్రకారాన దానిని సంపూర్ణంగా ఆచరణలో పెట్టడం, పెట్టకపోతే ఒకమాట కూడ మాట్లాడకుండా ఉండడం అనే మాట చెపితే అది సరైనదికాదు. ఎప్పటికైనా ఒక ఆలోచన ప్రపంచాన్ని నిర్మాణం చేయవలసి యున్నది. అవసరం అట్టిదని సమాజంలో నిర్మాణం కావడానికి కొన్ని సంవత్సరాలు పట్టిన పట్టవచ్చు. దానికి సిగ్గు పడవలసిన ఆగత్యం మాకేమిలేదు. ప్రయత్నం చేస్తున్నాము, అన్నీ అంతా సాధిస్తున్నాము, అని చెపితే ఏ రాజకీయ పార్టీవారు అన్నీ సాధించినారో ఏవిధంగా చేయగలిగినారో నేను ఆ ప్రకారం ఆచరణలో పెట్టడానికి ప్రయత్నం చేయడంలేదు. ఒకటి మాత్రం పెద్దలు శ్రీ రంగనాథంగారు అన్నారు. ఇది సెక్రటరీ report అన్నారు. నాకు చాల సంతృప్తి కలిగించింది. ఇంత పెద్దలు ఒక certificate ఇచ్చిన తరువాత ఈ రాజకీయ బాటల మీద ఇంతమందికి ఎందుకు కోపం వచ్చినది అని నాకు అని పించింది. వారు నిజంగా పెద్ద రక్షణ కలిగించారు. House లో ఎప్పుడు మాట్లాడినా చాల ఓర్పుగా మాట్లాడి మంచి మాటలు చెప్పుతూ ఉండే అలవాటు వారికి ఉన్నది. దానిని secretary report అని పత్రికలలో వారు అన్నప్పుడు నాకు మహా సంతృప్తి కలిగింది. ఇంక దీని మీద విమర్శలు రావు అనుకున్నాను. కాని వారు చెప్పిన మాటలు వినకుండా ఉండి, లెక్కపెట్టకుండా ఎంతో వాళ్ళు చాల మంది కోపంగా రాజకీయాల మీదనే చెప్పారు. నిజానికి ఈనాడు సమాజ్యం వచ్చేసిందా, తెచ్చేసినారా అని చెపితేనేను చెప్పలేను. అది వచ్చేయలేదు. తేలేదండి. తేవడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. మాకు ఉండే సంపత్తి, మాకు ఉండే అవకాశాలు, మాకు ఉండే మార్గాలు దృష్టిలో పెట్టుకొని చేయడం మాత్రం జరుగుతూ ఉన్నది. Consumer goods లో మీరు కాలు పెడతారు అంటున్నారు. ఎక్కడ పెట్టినారు? కామరాజునాడర్ గారి ఉపన్యాసాని మీరు చెప్పినారు. ఇది వర్ణించడం మోసం చేయడం చివరకు ప్రతి పక్ష నాయకులు చెప్పారు. ఇద్ది ఇందిరా గాంధి గారికి దత్తంచేసి మళ్లీ accounts audit లోనే పడ్డారు budget speech అంతా అన్నారు. వారు కోపంగా అంత కన్న ఎక్కువ ఏమి అంటారు? పోనీ ఇందిరా గాంధిగారి కైనా మేము దత్తం చేసినాము. సమర్పించుకున్నాము. ఈనాడు దేశంలో ప్రధాన మంత్రిగా, నాయకురాలిగా ఉండి, దేశం యొక్క ఆర్థిక వ్యవస్థకు, సాంఘిక వ్యవస్థకు స్వరూపం ఇచ్చే దానిలో, క్రొత్తదనం తెస్తూ ఉన్నదనే విశ్వాసం గల జన సామాన్యం, వారి హృదయాలలో ప్రతి బింబించేఅభిప్రాయాలను ఈనాడు ఇందిరాగాంధిగారిపట్ల చూపిస్తూ ఉండడం ఆశాజనకంగా చూడడం తప్పు ఏమి కాదని నేను మనవిచేస్తున్నాను. consumer goods లోకి ఎందుకు పోతారు, ఏమిచేస్తూ ఉన్నారు. అని మీరు అనేది నిజమే. 1956 లో industries resolution అని ఒకటి పెట్టి కొన్ని స్థూలమైన విషయాలపైన మనం కొన్ని ఆలోచనలు పెట్టుకొన్నాము. దానిలో కొన్ని మార్పులను అనుభవాలను బట్టి, అవసరాలను బట్టి పరిస్థితులను బట్టి చేస్తున్నాము. ఉదాహరణకు ఈనాడు consumers goods ను లేకపోతే monopolise అనేది develop కాకుండా break చేయాలనే ఆలోచనను తప్పకుండా ముందుకు పోయి దార్ని తీయడానికి సమాజం ప్రయత్నం చేస్తూ ఉన్నది. ప్రభుత్వాలు ప్రయత్నం చేస్తూ ఉన్నాయి. లేక నేను

చెందినటువంటి, ప్రభుత్వం చెందినటువంటి రాజకీయపార్టీ కాంగ్రెసుపార్టీ చేస్తున్నదని చెప్పడంలో తప్పు ఏమిలేదు. ఉదాహరణకు cement corporation కేంద్రప్రభుత్వం ఈ మధ్య పెట్టి, 8 cement factories public sector లో పెట్టడం, ఒక్కొక్కటి 2 లక్షల టన్నుల capacity తో పెట్టడం, అందులో ఒక ఫ్యాక్టరీ మన రాష్ట్రంలో కడప జిల్లాలోని ఎర్రగుంట్ల దగ్గర పెట్టడం జరుగుతోంది. Cement is a consumer good private sector లో పని చేస్తూ ఉన్నది. Centre రావడం వారు చేస్తున్న దానికి పోటీ అనండి లేక డబ్బును కలిగించడం అనండి ఆవిధంగా చేయడం వల్ల తప్పు ఏమిలేదు. ఇప్పుడే శ్రీకృష్ణ గారు వారికి సహజంగా ఉండే ధోరణిలో చెప్పారు. ఆ ధోరణి గురించి ఈసారి నేను చెప్పదలచుకోలేదు. పోయినసారి చెప్పితే లాభం కాలేదు అని నేను అర్థం చేసుకొన్నాను. కోపంగా గదిరించి, బెదరిస్తే చివరకు ప్రక్కన ఉండే పెద్దలు ఏమిటిరా ఇంత గదిరిస్తున్నారు అని అడిగి పోయినారు నన్ను. మొత్తానికి వారు కూడ చెప్పారు. 7 సంవత్సరాలుగా ఎందుకు fertilizers లో monopoly ఇస్తున్నారు ఇష్టం వచ్చిన ధరకు అమ్ముకోవాలని అన్నారు. నిజమే అది స్థూలంగా చూస్తే పొరపాటే అది. రైతులకు రక్షణ లేదా? fertilizer వంటి consumer goodపైన రక్షణ లేకుండా చేయడం మంచిదికాదు. అని కోపం అంతేకాదు. production పెరగడం అనేది public sector లో కూడ మనం production చేస్తున్నాము. ఆ quantities ను మనం కూడ సర్దుకుంటాము అనేటటు వంటిది అదే ఈనాడు monopolists ను continue గా develop కాకుండా నిరోధించాలిఅని ఈరకంగా consumer goods లోpublic sectorకూడ ప్రవేశించడం అవసరంగా ఉన్నదనే ఆలోచనతోనే ఈవిషయాన్ని నేను మనవి చేస్తున్నాను. నేను చెప్పినటువంటి విషయాలలో ఈరకంగా చాల విషయాలు చెప్పినారు. అన్నిటిలో ఈరాష్ట్రం వెనకబడి పోయిందని గౌరవ సభ్యులు, ఉత్సాహం గలవాడు, యువకుడు, కార్మిక నాయకుడు, అంజయ్య గారు చెప్పారు. ఇంత వైరాశ్యం ఎందుకు కలిగిందో— వేరే కారణాలు ఏమైన ఉన్నాగేమో నేను చెప్పలేను గాని వివరాలు చూచి దేశం యొక్క పరిస్థితులు చూచి దేశంలోని ఇతర రాష్ట్రాల సంగతులను చూచి ఈ మాటలు చెపితే సాహసమేమోననిపిస్తున్నదన్ని నేను మనవి చేస్తున్నాను. మనం అన్నిటిలో వెనక బడిపోయినామని చెప్పడానికి లేదు. అన్నిటిలో బాగా ఉన్నాము అని చెప్పడం మా అభిమతంకాదు. కాని ఇంత వైరాశ్యంగా చెప్పకొనడం, ఈవైరాశ్యం ఎంత పెద్ద ఎత్తున చెపితే అంత మంచిది అనుకొనే అలవాటు మంచిది కాదు. అది నిస్పృహకు దారి తీస్తుందని నేను మనవి చేస్తున్నాను. మనకు మన ప్రక్కన ఉండే రాష్ట్రలకు కొన్ని సందర్భాలలో ఏరకంగా సామ్యాలు ఉన్నాయో per capita consumption మొదలైన వాటిని గూర్చి ఉన్నది ఉన్నట్టుగా మనవి చేస్తాను. మనం కొన్నిటిలో తక్కువ ఉన్నాము. కొన్నిటిలో బాగా ఉన్నాము. ఆరకంగా సమగ్రమైన చిత్రం ముందు పెట్టుకొని మాట్లాడాలి గాని అంతా అయిపోయిందని అయిపోయిందని అంటే ఒకవేళ అయిపోకున్నా కర్మం జాలక అయిపోతుందేమోనని కూడ నేను మనవి చేస్తున్నాను. Andhra Pradesh per capita consump. tion—26 in order of serial No. 12—ఇది నిజంగా చాల తక్కువ ఉన్నది. అందుకనే మనం దెబ్బలాడాలి, ప్రయత్నం చేయాలి. దానిపైన attention ఇవ్వాలి. మిగతాది బాగున్నాయి. ఉదహారణకు annual indent of medical colleges 1965 మనం highest, 40 seats. Second Mysore state-900 seats. Maharastra-866 seats. ఈరకంగా చూసుకుంటే కొన్నిటిలో మనం బాగా ఉన్నాము

percentage of literacy విషయంలో 10th number లో ఉన్నాము. Consumption of fertilizers per acre—first Kerala 4.05 kilograms per acre. Second, 3.73 kilograms per acre in Madras while we are third in this. 3.14 kilograms ఈమూడు states కేరళ మద్రాసు, ఆంధ్ర కలుపుకొని చూస్తే కేరళ చాల చిన్న state area చాల తక్కువ ఉన్నది. మద్రాసు కూడ comparatively మనకన్న చాల తక్కువ విస్తీర్ణం గల ప్రాంతం. ఆంధ్ర ప్రదేశ్ మొత్తం ఆదిలాబాద్ వంటి పెద్ద జిల్లా కర్నూలువంటి పెద్దజిల్లా, విశాఖపట్టణం వంటి పెద్దజిల్లా విశాలంగా ఉండే ప్రాంతాలన్నీ కలుపు కున్నా. 3.14 kilograms performance, I think, is a thing which we would be proud of ఆదేరకంగా total gross irrigated area 3.496 thousand లెక్కచూస్తే. hectors that we have while the State which is the highest is U.P.—5,358. 3,358 hectors state ఎంత పెద్దదోవూహించు కోవచ్చు. మనం దేనిలోను బాగులేము అనే నిరాశ నిస్పృహ కలగడం మంచిది కాదని మనవి చేస్తున్నాను. ధరల గురించి చెప్పతూ ఉంటారు. ధరలు చాల విపరీతంగా పెరిగి పోతూ ఉన్నాయి. రోజూ పెరిగి పోతున్నాయి. గత రెండు సంవత్సరాలని పోయిన రెండు మూడు మాసాల నేను స్పష్టంగా మనవి చేస్తాను. Food గురించి నేను ఎక్కువగా చెప్పను కొన్ని క్షణాల తరువాత food discussion మొదలు అవుతుంది. ఇప్పుడే నేను మాట్లాడితే అంత ఉపయోగంగా ఉండదు. అనవసరం కూడ మిగతావి మాట్లాడ వలసినవి ఉన్నాయి. కాబట్టి స్పష్టంగా చెప్పతాను. లేకపోతే ఆర్థికమంత్రిగారు food కు importance ఇవ్వలేదనే వ్యాఖ్య అసందర్భంగా ఉంటుందని మనవి చేస్తున్నాను. Food గురించి ఇంకొకమాట కూడ మనవి చేయవలసి యున్నది. కొందరు అన్నారు. You must tell the centre that we cannot give them rice. అది అంత మంచి పద్ధతి అని నేను అనుకోను. తనకు మాలిన ధర్మం ఉన్నదా అనేమాట. పోయిన సంవత్సరం సుమారు 6 లక్షల టన్నుల బియ్యం ఇచ్చినాము. ఈసారి ఒక్కగింజ కూడ ఇవ్వము అని కష్టంలో ఉన్నా habits of food change చేసుకోవాలని ఇందిరా గాంధిగారు చెప్పేది కేవలం డిల్లీలో ఉత్తర ప్రదేశ్‌లో ఉండే ప్రజలకే కాదు. మన అందరికీ కూడ అనే సంపూర్ణ విశ్వాసం ఈరాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నది. మేముకూడ మార్చుకోవాలి. కొంత ఇస్తాము. 6 లక్షలు ఇవ్వము అది మాత్రం స్పష్టం మనకు ఉండే పరిస్థితులలో ఏకొద్ది అయినా ఇవ్వాలంటే ప్రక్కన ఉండే రాష్ట్రాలు—కేరళ రాష్ట్రానికి గాని మైసూరు మహారాష్ట్రకు గాని ముఖ్యమంత్రిగారు ఆముఖ్య మంత్రులతో మాట్లాడినప్పుడు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడినప్పుడు ఆవిధంగా ఇవ్వడం జరుగుతూ ఉన్నది. Rigid attitude తీసుకునే పద్ధతి మంచిదికాదు. After all it is a national affair and let us take a national view. ధరలు పెరగడం విషయంలో నేను ఉదహరణకు మనవి చేస్తున్నాను. Annual averages January to December in 1964 45·68, in 1965–45·41 percent of variation minus 6% paddy (2) minus 3·4% ఉన్నది కొన్ని పెరిగినవి కూడ ఉన్నాయి.

అది కూడ మనవిచేస్తున్నాను. నేను చెప్పేది—ప్రత్యేకంగా ఒక rosy picture ఇవ్వడానికి, మరేదైనా point సాధించుకోడానికో కాదు, for example—Jawar white 1964, 1965 average లో plus 26·1% variation ఉన్నది. అలాగే పీక్–13.2% వున్నది ఈవిధంగా ప్రైసెస్ వివిధ స్థాయిలలో వివిధ రకాలుగా వున్నాయి. ఎంతో మార్పు వస్తున్నది. అందువలన, ఈ విషయాలను అన్నింటినీ దృష్టిలో పెట్టుకుని ఈ సమస్యనుగూర్చి ఆలోచించవలసి వుంటుందని నేను మీద్వారా గౌరవ సభ్యులకు మనవి జేస్తున్నాను. ఈ సందర్భంలోనే ఇంకొక మాట కూడా చెప్పబడింది. ఎమర్జెన్సీ పేరుతో రాజకీయ బేదాభిప్రాయాలను దృష్టిలోవుంచి అరెస్టులను చేయడం జరిగింది అన్నారు. సరిగ్గా పోయిన సంవత్సరం బడ్జెటు సమయంలో కూడా ఈ సమస్య వచ్చింది. సందర్భాలు వచ్చినప్పుడల్లా ఆ విషయమై గౌరవ సభ్యులు మాట్లాడడం కూడా జరిగింది. మిత్రులు గిరి ప్రసాదరావుగారికి ఇది స్పెషలైజ్డ్ సబ్జెక్టు. వారికి ఇందులో నిండైన విశ్వాసం వున్నది. అందుకు సంతోషం. అయితే వారు ఆ విషయమై వారి అభిప్రాయాలను ఇక్కడ వ్యక్తం చేయడం తప్పు అని నేను ఎప్పుడూ చెప్పను. ఇవి రాజకీయాభిప్రాయాలను దృష్టిలో పెట్టుకుని చేయడం జరగలేదని మొదటినుండి చెబుతున్నాం. కేంద్ర ప్రభుత్వానికి తెలిసినంతవరకు, రాష్ట్ర ప్రభుత్వానికి తెలిసినంతవరకు ఇప్పుడు పరిస్థితులలో మార్పేమీ రాలేదు. చైనాతో యుద్ధంలేదు. కాబట్టి వారిని ఇంకా నిర్బంధంలో వుంచడం సరికాదు అనడం సమంజసమైన విషయం కాదని మీ ద్వారా వారికి సవినయంగా మనవి చేస్తున్నాను. పోయిన వారం పార్లమెంటులో చర్చ జరిగినది. ఇందిరాగాంధిగారు ఈ విషయమై ఆలోచిస్తామన్నారు. ఇంతకంటే మంచిది మరొకటి ఏమి వుంటుంది చెప్పండి. వారు ఆలోచిస్తామన్నారు. అందుకు వెల్‌కం చేయాలిగాని, ఇప్పుడు వారు విమర్శించిన దోరణిలో ఈ విషయమై ఆలోచించడం సరియైనదికాదని నాకు అనిపిస్తున్నది. ఈ బడ్జెటు సెషన్‌లో వారు కూడా పాల్గొనవలయునని వీరికెంత అదుర్దా వున్నదో ప్రభుత్వానికి కూడా అంతే అదుర్దా వున్నదని మనవి జేస్తున్నాను.

చైనాతో యుద్ధం లేదు కాబట్టి అని చెబితే దానికేమీ జవాబు ఇవ్వాలి? చైనా ఎటువంటిది? ఏవిధంగా వారు కార్యకలాపాలు సాగిస్తున్నారు? దానిని గూర్చి ఇంకేమి చెప్పాలి. పాకిస్తాన్ వారిని రెచ్చగొట్టి చిక్కుల్లో పడేసినది. వియత్నాంలో ఏమి జరుగుతున్నదో మీకు తెలియనిది కాదు. ఆఫ్రికా దేశాలలో...........ఎక్కడకు వెళ్లినప్పటికి, ఎక్కడ చెయ్యిపెట్టినప్పటికి ధ్వంసం తప్పమరొకటి కాదు. మనం మిగులగలిగామంటే జవహర్లాల్ నెహ్రూగారి నాయకత్వ బలంవలన, లేకపోతే ఈ దేశంలో ఇన్నేళ్ళుగా బలపడిన ప్రజా స్వామ్యం వలన అని అర్థం చేసుకోవాలి. మనం ప్రజాస్వామ్యంలో నిండైన విశ్వాసం కలిగి ముందుకు పోతున్నాం. ఆ విధమైన వాతావరణమును ఆయన కలిగించడానికి అహర్నిశలూ కృషి చేశారు. ఈనాడు ఘనా విషయం పత్రికలలో మీరు చూశారు. 70 మందిని సేనుకుని బయల్దేరాడు. ఏమైనది? ప్రక్కన వుండే రాజ్యానికి రాజు అయినాడు. ఇండోనీషియాలో ఏమి జరుగుతున్నదో మీకు ప్రత్యేకంగా చెప్పవలసిన పనిలేదు. ఇవన్నీ చూస్తూ కూడా చైనాతో యుద్ధం లేదుగదా అని దానికి దీనికి లంకె పెట్టడడం సరియైనది కాదేమోనని నేను మనవి చేస్తున్నాను.

సెంట్రల్ గవర్నమెంటు గురించి చెప్పారు. నిజమే సెంట్రల్ గవర్నమెంటుకు, మనకు వుండే సంబంధాలలో, ముఖ్యంగా ఫైనాన్షియల్ రిలేషన్‌షిప్‌కు సంబంధించి విమర్శచేసే ఉద్దేశంతో చెప్పినప్పటికి దానిలో కొంత యదార్థం వున్నది. దీని స్వరూపం ఏమిటి ? ఎట్లా వుండాలనే విషయా

లున్నాయి ఎలాకేషన్స్, కాన్‌స్టిట్యూషనల్ ప్రొవిజన్స్, టాక్సేషన్ ఈ విషయాలలో ఏ రకమైన మార్పులు చేసుకోవాలి? ప్రజల యాస్పిరేషన్స్ కనుగుణంగా ఏ రకంగా కార్యక్రమాలను రూపొందించుకుని సరిపెట్టుకుందామన్నా సరిపోవడం లేదే అని బాధ కలుగుతూ వుంటుంది. అయితే సెంటర్ కూడా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నది. సెంటర్, స్టేట్ యుద్ధం చేయాలనే ఉద్దేశంతో నాను ఈ విషయాలను చెప్పలేదని నాకు తెలుసు. అయితే సమయం వచ్చినప్పుడల్లా, ముఖ్య మంత్రుల సమావేశం జరిగినప్పుడు గాని, నేషనల్ డెవలప్‌మెంటు కౌన్సిల్ సమావేశాలలోగాని, ఆయా పోర్టు పోలియోలకు చెందిన మంత్రులు కలిసి మాట్లాడుకునేటప్పుడు గాని, ఈ విషయాలపై మేము చెప్పడం జరుగుతూనే వస్తున్నది. అయితే ఇది ఒక స్టాటిక్ సంగతి కాదు. మన రాష్ట్రంలో ప్రత్యేకంగా కొన్ని ఆర్థిక సంబంధమైన ఇబ్బందులున్నవనే విషయంపై గత శాసనసభ సమావేశంలో పెద్దలు చర్చించారు. వాటిలో కొన్నింటిని గూర్చి ఈ సమయంలో క్లుప్తంగా చెప్పడం ధర్మంగా నేను భావిస్తున్నాను. సెంటర్‌కు మనకు సంబంధించి కొన్ని సమస్యలు వున్నవి. ఉదాహరణకు మైనర్ ఇర్రిగేషన్ మనం 10 కోట్ల రూపాయిలు పెట్టుకుంటే మూడవ ప్రణాళికలో, 'ఇది సరిపోదయ్యా, మీ రాష్ట్రంలో అవకాశాలున్నావి పొటెన్షియాలిటీస్ వున్నాయి. దీనిని మీరు పెంచండి, ఇంకో మూడు కోట్లకు పెంచండి. మేము ఏడు కోట్లు ఇస్తాము' అన్నారు. తథాస్తు అన్నాము. నాలుగు సంవత్సరాల నుండి పనినడుస్తున్నది. మూడవ ప్రణాళిక ఈ నాలుగు సంవత్సరాలలోను 21 కోట్ల రూపాయిలు ఖర్చు పెట్టాము. ఐయిదవ సంవత్సరంలో ఏడు కోట్ల రూపాయిలు ఖర్చు పెడుతూ వుంటే ఇంకా డబ్బు లేదనే బాధ మాకు బాగా వున్నది. సెంటర్‌కు చెప్పాము. అక్కడ కొన్ని చిక్కులు వచ్చాయి. డబ్బు లేదు. ఖర్చు తగ్గించండి, ఏమిచేయడం అంటే, ఏమైనాసరే, కావాలి అనిచెబితే కష్టంమీద నాలుగు కోట్లు ఇవ్వడానికి అంగీకరించారు. ఇది సరియైనది కాదని దానిపై మళ్లీ కేంద్రంతో చర్చించడం జరిగింది. దానికి సంబంధించి ఒక ఏర్పాటు కూడా జరిగినదని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను. అట్లాగే నాగార్జునసాగర్‌యొక్క ఇంటరెస్టు విషయం చాలా సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వాన్ని బాధిస్తున్నది. మన మింకా ఒక్క నీటి చుక్క కూడా తీసుకుని వినియోగించుకునే పరిస్థితి లేకపోయినప్పటికి ఇంటరెస్టు చెల్లించవలసి వస్తున్నదనే విషయం కూడా లేకపోలేదు. దానినట్లాగే అట్టి పెట్టి, మారిటోరియం ఇవ్వండి అని అంటే చివరకు ఈ సంవత్సరం, పోయిన నెలలో ఈ విషయమై కూడా ఒక ఏర్పాటు జరిగినదని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను. మొత్తం డబ్బును అయిదు సంవత్సరాలలో సంవత్సరానికి ఇంత అని అక్రెడిట్‌ను ఇన్‌స్టాల్‌మెంట్సువారీగా తీసుకోవడానికి అంగీకరించి నందుకు, ఆ సిరమైన వర్కబుల్ ఆరేంజుమెంటు జరిగినదని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను. శ్రీకృష్ణగారు మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలలో మంత్రులు రాజీనామాలుపెట్టి పనులు సాధించుకున్నారన్నారు. రాజీనామాలు ఇచ్చి సాధించుకోవలసినంత పరిస్థితి ఇప్పుడు లేదని, అందువలన, ఇప్పుడు ఆ విషయమై వారిని సలహాదారుగా పెట్టుకోడానికి అవకాశం లేదని మనవి జేస్తున్నాను. నాగార్జునసాగర్‌ను సెంటర్ తీసుకోవాలని, మేము మొదటినుండి చెబుతున్నాం. ఇండస్ట్రీస్‌లో సెంట్రల్ సెక్టర్ వుంటుంది: ఇర్రిగేషన్‌లో కూడా సెంట్రల్ సెక్టర్‌వచ్చినప్పటికి, ఆ వాటర్‌ను మేనేజి చేసుకోవడం, ఆ లాండ్‌ను మేనేజి చేసుకోవడం మొదలైన విషయాలన్నీకూడా వున్నాయి. అందువలన పూర్తిగా వారికి ఇచ్చేసి ఇర్రిగేషన్ విషయం మనం తప్పుకోవడం అనేదికాదు. మా ప్రణాళిక యొక్క సీలింగులో కాకుండా అడిషనల్‌గా డబ్బు ఇవ్వండి అనేది స్పష్టమైన విషయం తప్ప మరొకటికాదు. ఏమైనప్పటికీ, అది సంతృప్తికరంగా లేదనే విషయమును నేను కూడా అంగీకరిస్తున్నాను.

రాష్ట్ర ప్రభుత్వం ఆవిషయంలో బాధపడుతున్నది. పోయిన రెండు సంవత్సరాలలో సుమారు 13 కోట్ల రూపాయిలు అదనంగా ఇవ్వడానికి వెనకటి యూనియన్ ఫినాన్స్ మినిస్టరుగారు అంగీకరించడం, దానిపై కొంత కార్యక్రమం ముందుకు వెళ్ళడం జరిగింది. పోయిన సంవత్సరం నాలుగు కోట్ల రూపాయిలు ఇచ్చారు. తరువాత, పది మాసాల క్రిందట, అయిదు కోట్ల రూపాయిలు, అదనంగా ఇవ్వడానికి కూడా అంగీకరించారు. ఆవిధంగా ఒవర్ అండ్ ఎబౌ ది ప్లాన్ సీలింగ్ 14 కోట్లు నాగార్జున సాగరుకు సంబంధించి వచ్చినది. ఇది సరిపోయిందని చెప్పడం కాదు. ధోరణి ఏవిధంగా వున్నదో తమకు మనవి జేస్తున్నాను. అదిగాక, నాలుగవ ప్రణాళికలో 66–67 కొరకు కొంత డబ్బు ఇస్తామన్నారు. గౌరవ సభ్యులు మాట్లాడుతూ సెంటర్ మన రాష్ట్రంపై చిన్నచూపు చూస్తున్నదని, మనకు అక్కడ పలుకుబడిలేదని, మన బలం తగ్గిపోయిందని అన్నారు. మనం విషయాలను అన్నింటినీ దృష్టి లో పెట్టుకుని చూడవలసి వుంటుంది. ఇది వరకు నేను ఈ వేదికపై చెప్పినట్లు, నాలుగవ ప్రణాళికలో దీనికి 50 కోట్ల రూపాయిలు సెంట్రల్ ఆసిస్టెన్స్ వున్నది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—అధ్యక్షా, సెంటరు నుంచి వచ్చేది ఇన్ రూపీస్ మూడవ ప్లానులో 35 వుండేది ఇప్పుడు 50 వచ్చింది అని కాదు. ప్రపోర్షన్సు చూచుకుంటే తగ్గిందనే విషయం మంత్రిగారు యాక్సెప్ట్ చేస్తారా, చేయరా? తగ్గితే ఎందువల్ల తగ్గిందో ఎక్స్‌ప్లయిన్ చేయ వలసిన అవసరం వుంది. బడ్జటు స్పీచ్‌లో గాని మరొక సందర్భంలో గాని ఎందువల్ల తగ్గాయో రివ్లయిరాలేదు.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—వారు ఏమి ప్రపోర్షన్సు అంటున్నారో నాకు అర్థం కాలేదు. సెంట్రల్ అసిస్టెన్స్ ఇప్పుడు ఇచ్చినది మిగతా స్టేట్సుకు ఇచ్చినది లెక్కలు చూస్తే

*Sri Pillalamarri Venkateswarlu.*—Will the hon. Minister compare with the Third Five-Year Plan and reply?

*Dr. M. Channa Reddy.*—Compared with the Five-Year Plan what is reduced is the total amount but definitely not the percentage. We have not yet got the Fourth Plan allocation. What we have got in the Third Plan I can give the figures if the hon. member is so very particular.

The percentage of central assistance in the Third Plan outlay we stand at eighth number and what we got is 63.9 per cent and the first State that has got 93.8 per cent is the State of Jammu and Kashmir. Second is Rajasthan which has got 80 per cent. Third one is Madhya Pradesh 77.7 per cent, while Maharashtra got 40 per cent and it is 15th in number. I would like the hon. Leader of the Opposition to properly appreciate that. As against this we got in the Fourth Plan first year—it is not the Fourth Plan as such but in the first year of the Fourth Plan what we got is......... we cannot now work out the percentages. The time has not come.

U.P. 79.5 crores and the second State is Andhra Pradesh 50 crores. Third that has got is Bihar 42.5 crores. Madhya Pradesh 39.6, Madras 33.3 and Mysore 34. ఏమైనా సరే ఈ మాటలు ప్రతిపక్ష నాయకులు మాట్లాడి వారికి ఈవిధంగా చెప్పడంతో మాకు అంతా సంతృప్తి కలిగిందనే మాటలేదు. వారి నారు చెప్పినట్లుగా తగ్గలేదు అని మనవి చేస్తున్నాను. అదనంగా మాకు రావాలి, సెంట్రలు గవర్నమెంటు ఇంకా ఎక్కువ డబ్బు ఇవ్వాలనే మాట వుంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు వుంది. ఈ సంవత్సరానికి $8\frac{1}{2}$ కోట్లు పెట్టాము, డబ్బు తొందరలో ఖర్చు అయిపోయింది. 66–67 లోనే కేంద్ర ప్రభుత్వం అదనంగా ఫండ్సు ఇవ్వాలనే మాట రాష్ట్ర ప్రభుత్వం చాల గట్టిగా పట్టుదలతో చెబుతోంది. ఈనాడు వుండే ఆహార సమస్యను దృష్టిలో పెట్టుకొని, రిక్వయిర్‌మెంట్స్ దృష్టిలో పెట్టుకొని వచ్చే రెండు సంవత్సరాలలోకూడ—In 1967-68 if the Central Government can somehow manage and provide at least 40 crores, I think the project will be completed. It will be in the interests of Andhra Pradesh and the entire country. ఈ ఫిగర్సు చెబితే అంతా అయిపోయింది, సెంటరు నుంచి ఇంక రావలసిన అవసరం లేదని సంతృప్తి పకటించారు అని వ్యాఖ్యానం రాకూడదని మనవి చేస్తున్నాను. చిన్న చిన్నవి తుంగభద్రకు ఎక్కువ ప్రొవిజను కావాలంటే అది కూడ దొరికింది మైనరు ఇరిగేషనుకు దొరికింది. ఫర్టిలైజర్సుకు దొరుకుతోంది. డ్రాట్ కండిషన్స్‌కు టీవ్‌వచ్చి చూస్తోంది. డి.ఎ. గురించి ఈ స్టేటుకే కాదు, అన్ని రాష్ట్రాల వారు డిమాండు చేస్తున్నది వుంది. ఆ సంగతులు ఇంకా ప్రాబ్లమ్స్ వున్నాయి. Our problems are getting solved to a satisfactory extent but still there are many more problems. We only hope and we will try to see how best we can solve to the mutual interest. After all State Government and Central Government, we do not make any distinction but to certain practical purposes it will be necessary on our part to insist on that to give us something more.

ఈ సందర్భంలో పబ్లిక్ లోను గురించి చెప్పబడింది. ప్రతి సంవత్సరం చాల తీవ్రంగా చెబుతున్నారు, ఈ సంవత్సరంకూడ చాల చెప్పారు. 462 కోట్ల రూపాయలు వుందని రామగోపాలరెడ్డి గారు అయితే లెక్కపెట్టి మనిషి ఒక్కంటికి 125 , 155 అవుతుంది, ఈ బరువు ఎట్లా మోయాలి అన్నారు. ప్రతిపక్ష నాయకులు అన్నారు. అప్పు చేస్తే తప్పు ఏమిటి, ఎంతైనా చేయవచ్చు కాని కన్‌స్ట్రక్టివ్‌గా వుండాలి, డెవలప్‌మెంట్ యాక్టివిటీస్‌కు ఖర్చు చేయాలి అన్నారు. ఈ రెండూ ఒక విధంగా ఎక్స్‌ట్రీమ్ వ్యూస్ కావచ్చు. పబ్లిక్ డెట్ తెచ్చి ఉపయోగించాలి. రాజగోపాలనాయుడు గారు లయబిలిటీస్ అప్పు—ఇంతగా పెంచార్రు కాని అసెట్స్ వున్నాయా అని చక్కగా అడిగారు. ప్రశ్నోత్తరాల సందర్భంలో కూడ నేను వివరాలు చెప్పాను. లేటెస్ట్ పొజిషన్ ఇప్పుడు మనవి చేస్తున్నాను. 31–3–67 వరకు పబ్లిక్ లోన్ 462 కోట్లు, కాపిటల్ అసెట్స్ ఐటమ్ వైజు చెబుతున్నాను.

462 crores up to 31-3-1967 is our expected public loan amount.

| | Crores |
|---|---|
| Capital assets:— | |
| Nagarjunasagar Project ... ... ... | 130 |
| Irrigation Projects (Tungabhadra Project *etc*) ... | 141 |
| Power schemes ... ... ... ... | 108 |
| Buildings and communications ... ... | 67 |
| Investments in industrial undertakings, including shares, co-operative institutions, *etc.* ... ... | 36 |
| Investment in other capital assets *viz.*, public health, agriculture, forests, *etc.* ... ... ... | 45 |
| Total capital assets ... ... ... | 510 |

* Apart from the above assets the following investments, securities, loans and advances are expected up to the end of March 1967:—

Investments and loans and advances outstanding up to the end of March 1967—135 crores.

Investments in securities—8 crores.

That makes a total of 653 crores of assets.

462 కోట్ల్ను అప్పుపెట్టి వచ్చే తరానికి అధికంగా మోయలేని బరువు నష్టం కలిగించే పాపం చేస్తే అది నిజంగా పాపమే అవుతుంది. కాని, అట్లాకాకుండా పొదుపుగాచేసి అసెట్స్ క్రియేట్‌చేసి అప్పుచెప్పి పోవటం పుణ్యం మాత్రమే కాదు. ధర్మంకూడ. ఇది చేయవలసిన అవసరమైన చర్య కాబట్టి అప్రిషియేట్ చేస్తారని మనవి చేస్తున్నాను. పబ్లిక్ లోన్సులో ఇంటరెస్ట్సు వుంటాయి, అవి పెరుగుతాయి. ఎవరూ కాదనలేరు, ఇంటరెస్ట్సు తీవ్రంగా పెరిగిపోవడానికి అవకాశాలు వున్నాయి. 66–67 బడ్జటు ఎస్టిమేటు ఇంటరెస్ట్సు 19.58 కోట్ల్ను, ఒక సంవత్సరానికి పెరగడానికి అవకాశాలున్నాయి. ఇతర రాష్ట్రాలు కూడ ఇట్లా చేస్తున్నాయి. ఈ తప్పు అంతా మనమే చేస్తున్నామని కాదు. కాని, నర్సుకొనే పరిస్థితులుకూడ వున్నాయి. ఇది ఉపయోగానికి ఖర్చు అవుతోంది. అసెట్స్ కూడ డెవలప్ అవుతున్నాయని మనవి చేస్తున్నాను. డెవలప్‌మెంటల్ అండ్ నాన్ డెవలప్‌మెంటల్ ఎక్స్‌పెండిచర్ అన్నారు. నాన్ డెవలప్‌మెంటల్ ఎక్స్‌పెండిచర్ కంటే డెవలప్‌మెంటల్ ఎక్స్‌పెండిచర్ పర్సంటేజి కన్సిడరబుల్‌గా వుంది. క్రిందటిసారి ఇది మనవి చేశాను, ఈసారి కూడ గౌరవ సభ్యులకు వివరాలు ఇవ్వడానికి సిద్ధంగా వున్నాము.

I have included scientific development, education, medical, public health, agriculture, animal husbandry, co-operation, industries, community development projects and labour.

The percentage to total expenditure is 45 per cent.

Kerala is 53 per cent, Madras 50, Mysore 46 and Maharashtra 58.

Even in last year 1965-66, as it evolves, I will put it at 45 per cent in Andhra, 41 per cent in Maharashtra and 49 per cent in Madras and Kerala.

డెవలప్‌మెంటల్ ఎక్స్‌పెండిచర్ ఏమీలేదు, దెబ్బ తింటున్నాము. వేస్ట్ అవుతోంది అని చెప్ప డానికి వీలులేదు. అడ్మినిస్ట్రేషనులో ఇంకా కొన్ని మార్పులు కాని, ఇప్పుడు వుండే స్కోపులో ప్రొడక్షన్ ఒరియంటేషన్ తత్వం కలిగించేది కాని చేయడానికి వ్యవస్థలలో మార్పులు చేయడంకాని, ఆ ప్రొసెస్‌లో మార్పులు చేయడంగాని నేనిప్పుడు ఆ వివరాలలోకి పోదలచుకోలేదు. బడ్జటు స్పీచ్‌లో మనవి చేసినట్లు గౌరవ సభ్యులు చెప్పిన అభిప్రాయాలు రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తుంది, ఆలోచనచేసి ఒక నిర్ణయం తీసుకునేటప్పుడు దృష్టిలో పెట్టుకుంటుందని మనవి చేస్తున్నాను. డెవలప్‌మెంటల్ ఎక్స్‌పెండిచర్ సరిగా లేదనేమాట చెప్పడానికి వీలులేదు. సిమెంటు ఫ్యాక్టరీ సైట్ గురించి గౌరవ ప్రతిపక్ష నాయకులు కోపంగా చెప్పారు.

I cannot pursuade myself to work up so much emotion on that, because I can tell you facts and the facts are simple.

మేము జగ్గయ్యపేటలో పెడతామన్న ఫ్యాక్టరీ ఏరియా ఎంత వుంది. ఎంత అదనంగా వుంటే ఎంత తీసుకోవాలి అనేది వారు సబ్జక్టివ్‌గాకూడ బాధ పడతారు స్థానికంగా వారు అక్కడివారు కాబటి సబ్జక్టివ్ ఇన్‌ఫ్లుయన్సెస్ వారిలో పనిచేస్తాయి. ఏమైనా వారు ప్రపోజు చేసినది 83 ఎకరాలు, పైనల్ కాలేదు. ఆ ప్రొసీజరు ప్రతిపక్ష నాయకులు, విశ్వనాధంగారు—పెద్దలతో కూర్చుని మాట్లాడాము. సైట్ చూచి కలెక్టరు రిపోర్టు తెప్పించాలని నిర్ణయం చేశాము. కలెక్టరు రిపోర్టు ఈ నాటివరకు రాలేదు. అది రాకుండానే ఫ్యాక్టరీ కట్టేస్తారని ఒక చిన్న ఉద్యోగి చెబితే అది వారు నమ్మకూడదు. దానివల్ల వారు బాధ పడకూడదని మనవి చేస్తున్నాను. Tractors for agricultural purposes గురించి మిత్రులు, గౌరవసభ్యులు జి.సి. కొండయ్యగారు చెప్పారు. నెలూరుకు సంబంధించిన రైతులు ఒక మెమొరాండం ఇచ్చారు. Transport Department వారు examine చేసారు. గౌరవనీయులైన Transport Minister గారు అంగీకరించారు. ఆ సౌకర్యాలు కలిగించి distance limit పెట్ట కుండా వారికి ఉండే procedural difficulties తగ్గించ డానికి అవకాశం ఉంది. పైలు సర్క్యులేషన్‌లో ఉంది. తొందర లోనే నిర్ణయం చేయడం సాధ్య మవుతుందని మనవి చేస్తున్నాను. హైదరాబాదు city లోని రోడ్లు విశాలంగా చేసే కార్య క్రమం జరుగుతోంది. water supply గురించి చెప్పారు. గౌరవనీయులైన టి. అంజయ్యగారు మంత్రు లందరు ఒకే locality లో ఉంటే బాగుంటుందని అన్నారు. మనం మంజీరా స్కీమును పెట్టు కున్నాము. 20 మిలియను గ్యాలన్ల capacity తో తయారు చేసుకున్నాము. Commission కూడా అయినది. పూర్తి కాలేదు. అక్కడక్కడ leakages బాగు చేసు కుంటున్నారు అది కూడా ఉండ కూడదనే మేము అనుకుంటున్నాము. అయినప్పటికి అటువంటివి జరుగుతుంటాయి

I do not propose to defend any lapse that has been by the concerned officers But, all the same let us take a realistic view of the scheme and the things that happen. Whatever it is, it has been commissioned.

ఇప్పుడు కావలసినంత వస్తుంది. కోత్వాల్ సీతయ్య గుప్తగారు బేగం బజారులోను ఫీలుఖానాలోను నీరు సరిపోవడం లేదని చెప్పారు 40 సంవత్సరాల క్రితం వేసిన pumps వీటికు కూడా సంబంధించిన నియోజకవర్గమే. మీకు కూడా appeal చేశారు. అది కూడా దృష్టిలో పెట్టుకుని వాటి వివరాలు తెప్పించి చూచాను, 14 వేల జనాభాకు సరిపోయిన పద్ధతిన హైదరాబాదులో 5, 6 లక్షల జనాభా ఉన్నప్పుడు ఏర్పడినది అది. ఇప్పుడు బాగా పెరిగిపోయింది ఆ locality విపరీతంగా పెరిగిపోయింది. అక్కడ రు. 100, 150లు అన్నా ఒక్క గజం దొరకదు. ఆ ఏరియాలో pressure పెరగడంవల్ల సికిందరాబాదు ఏరియాలోని water supply divert చేసి బేగం బజారులో మొత్తం system నే change చేయవలసి ఉంటుందేమో. 40, 50 సంవత్సరాలై పోయింది సికిందరాబాద ఏరియాలోను మిగతాఏరియాలలోను work let out చేశారు. మిగతా మెట్టుగుడా సీతాఫల్‌మండి మొదలైన ప్రాంతాలకు canal lay out చేశారు. అక్కడనుంచి మరొకటి లాలాగుడా, లాలాపేట ప్రాంతాలకు పోతుంది. ఈరకంగా స్కీములు జరుగుతున్నాయి By the end of 1966 సికింద్రాబాదు ఏరియా లోనికి రావడం, హైదరాబాదు ఏరియాకు అధికంగా దొరకడం జరుగుతుంది. అన్ని industries కు water supply ఇప్పుడే చేస్తున్నాము. అది జరిగి పోతుంది. ఇక backward classes గురించి వారికి ప్రొవిజన్ సరిగా పెట్టడంలేదని ఖర్చు సరిగా చేయడంలేదని ఒకమాట చెబుతున్నారు, backward classes గురించి చెప్పినప్పుడు లచ్చన్న గారికి కోపం వస్తూంటుంది. హృదయానికి సంబంధించిన విషయాలు మాట్లాడినప్పుడు వారు చాలా కోపంతో బాధతో మాట్లాడుతారు. దానిని నేను అర్థం చేసుకుంటున్నాను. ఇదివరకే చెప్పాను, ఇప్పుడు మరల మనవిచేస్తున్నాను, cabinet sub-committee report ను పూర్తి చేసినది. కేబినట్‌కు పంపబడింది. నేను సబ్ కమిటీలో ఏమైనది ఇక్కడ చెప్పడం కేబినెట్‌లో Final decision కాకుండా, సరిగా ఉండదని వివరాలలోనికి పోవడంలేదు కాని ఏమైనా సరే ఆపాలనే ఉద్దేశంలేదని మనవి చేస్తున్నాను. Backward classes కు ఏమి చేస్తున్నారు, సరియైన పద్ధతులలో వారికి ఏమీ కలిగించడంలేదని చెప్పారు. ప్రతిపక్ష నాయకులు చెప్పారు. చాలామంది చెప్పారు. అన్ని వివరాలలోనికి పోకుండా, for example షెడ్యూల్డు తరగతులను షెడ్యూల్డు ట్రైబ్సుకు economically backward classes కు 1963-64 నుంచి 1966–67 వరకు ఎట్ల స్కాలర్ షిప్పులకు ఇస్తూవచ్చామో అంకెలు మనవి చేస్తాను. Itemwise చెప్పకుండా total చెబుతాను. 1963–64 లో Rs. 83,15,000 లు, 1964–65 లో Rs. 82,84,000 లు. But in 1965-66 it has been enhanced to 129.45 lakhs and in 1966-67 we have still further enhanced to 145.24 lakhs. కోపంగా చెబితే నేను చెప్పలేను. కాని Figures మాత్రం ఇట్లా ఉన్నాయి. ఇది సరిపోవడం లేదనేమాట ప్రభుత్వం ఒప్పుకోడానికి సిద్ధంగా ఉంది. Unlimited గా ఎంత చేయాలనేమాట జాగ్రత్తగా చూడవలసి ఉంటుంది. కొన్ని సార్లు పదేపదే తప్పుడు ఆదాయాలు

చూపించి కొంతమంది పస్తూండడం వల్ల economically backward వారికి కొన్ని ఇబ్బందులు కలుగుతున్నమాట నిజమే కాని రాష్ట్ర ప్రభుత్వం exactly double కాకపోయినా 88 లక్షలనుంచి 145 లక్షలవరకు వచ్చాము, పెరిగింది, పెరుగలేదని కాదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—కోపగించడంవల్లనే హెచ్చుచేశారు.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—ఇంకా కొన్ని చిన్న విషయాలున్నాయి. క్లుప్తంగా మనవి చేస్తాను, official diary గురించి ఒవాసీగారు చెప్పారు, వారి శైలిధోరణి బాగా ఉంటుంది. official diary ని నేను అప్పుడే మొదటిసారి చూచాను. వారు చెప్పిన బొమ్మను చూచాను. అందులో అనేక బొమ్మలున్నాయి. Bangles in Hyderabad అని వ్రాసి ఒక అమ్మాయి బొమ్మవేసారు, ఆమె సంగతి నాకే మీ తెలియదు, అధ్యక్షా, ఈ house లో ఆ విధంగా refer చేయడం మాత్రం న్యాయం, ధర్మంకాదని బాధపడుతున్నాను, After all, we have certain legislation There is no prostitution that has been allowed. I am sorry for this. It is not very dignified for us. పాపం, ఆమె ఎవరో? ఆవిధంగా ఆమెను గురించి ఈ house లో refer చేయడం మంచిదికాదు. అనేకమంది లంబాడీల ఫోటోలు వస్తూంటాయి. వారిని గురించి మనకు తెలియదు. అంత మాత్రంచేత ఆ లంబాడి ఇట్లా, ఈలంబాడి అట్లా అని చెప్పడం మంచిది కాదు. We are all legislators. When there is anything of that kind, it is for the police or somebody else to deal with the case. Sir, I was pained because it does not speak high of us to say that this is something of that kind. సామాన్యంగా డాక్టర్లకు కోపం ఉండదని నేను అనుకుంటాను, నేను డాక్టరును అయినా నాకు కోపం ఉంది అనుకోండి, అట్లాగె డాక్టరు నారాయణగారు కోపంతో యూనివరిసిటీ బిల్సు గురించి shameful affair అంటూ చెప్పారు, అది మంచిదికాదు, వివరాలలోనికిపోను, ఇదివరకు అనేక చర్చలు జరిగాయి. ఎంతోమంది బెదిరింపులు చేసారు, వాటిని అమలుచేస్తే ఏమి చేస్తారో మాట్లాడవలసిన అగత్యంలేదు. Shameful అనేది తరువాత withdraw చేశారు అనుకోండి, అంత బాధ పడవలసినదిలేదు. House ముందుకు మరొక రూపంగా ఈబిల్లు వస్తుంది కాబట్టి దానిపై వ్యాఖ్యానం చేయదలచలేదు. ఒవాసీగారు city లోని employment schemes గురించి చెప్పారు. ప్రతి సంవత్సరం 10 లక్షలు ఖర్చు చేయాలని అనుకుంటే, ముఖ్యమంత్రిగారు ఈ డబ్బేకాకుండా ఇంకా కావాలన్నా ఇస్తామని చెబుతూన్నప్పటికి అందులో రెండు మూడు లక్షలుకూడా ఖర్చు కాకుండా ఉంటున్నది, దానిపై వివిధమైన organisations ను F.C.I, F.I.C. Social Welfare Organisation, Indian Conference of Social Work, ముస్లిం వక్ఫ్, Federation of Industrial Co-operatives ఇటువంటి సంస్థల ప్రతి నిధులను తీసుకుని అందరితోను city శాసన సభ్యులతోను కలిపి ఒక supervisory Committee ని పెట్టాము. Home Minister గారు old city లో ఉంటారు. వారికి తెలును తమకు కూడా తెలుసు. మంచి అనుభవంతో 10 లక్షలు ఖర్చుచేసి I am proud —26 సెంట్లర్లు పని

చేయిస్తున్నాము. వారు రెండు సెంటర్లు లన్నారు. పాపం, వారికి ఆసెంటర్లకు పోయిచూచేఒపిక ఎక్కడ?

It is a wrong statement that has been made. I am sorry for it. It is one of the good schemes. Even now I say, and what the Chief Minister has said earlier, we have come to the State and next year it will be possible to spend much more than Rs. 10 lakhs. We have created an organization, and we will certainly make the necessary arrangements and provide more funds.

ఆ విధముగా నిజామాబాదుకి assistance గురించి చెప్పినారు. నిజామాబాదుకి ఏమీ యివ్వలేదని చెప్పినారు. ఈమధ్య ముఖ్యమంత్రిగారు నేను వెళ్లినప్పుడు కలెక్టరుతో మాట్లాడినాము. వారు సహాయం చేసినారు. ముస్లిములకే కాదు ఏ వ్యక్తికైనా అల్లకల్లోలం జరిగినప్పుడు నష్టం జరిగి నపుడు రూల్సు ప్రకారం జరగవలసి ఉంటుంది. ముఖ్యమంత్రిగారు చెప్పారు "లిబరల్‌గా సహాయం చేయడానికి అవకాశం ఉంటే చెయ్యచ్చు. డబ్బు కావలసిస్తే పంపిస్తాము" అని చెప్పారు. కాబట్టి ఆ point మీద కూడా clear చేయడం అవసరమని భావిస్తున్నాను. శ్రీమతి కమలా దేవిగారు చాలా కోపంగా చెప్పారు food situation గురించి ఇది shame, సిగ్గు అన్నారు. శ్రీకృష్ణగారు అంటారు గాని శ్రీమతి కమలాదేవిగారు అట్లాఅనరు. కాని కోపానికి వచ్చినారు. Food ఎందుకు బయటనుంచి తెప్పించు కుంటున్నారు. అమెరికా నుంచి తెప్పించు కుంటున్నార్స అన్నారు. నేను అట్ల కోపంగా అనను. శ్రీకృశ్చేవ్‌గారు ఎన్నోసార్లు ఈ food బాగులేదని బ్రహ్మండంగా విజృంభిస్తున్న దేశం. ఆ దేశంపై నాకు కోపంలేదు, ఇంటర్ నేషనల్‌గా మనకు చాలా సన్నిహితముగా అభిమానంగా ఉండే దేశం. మేము అందుకు కాదు చెప్పేది. పెద్ద పెద్ద దేశాలు బ్రహ్మండంగా బుల్‌డోజరు స్పీడుతో పోతున్న దేశాలు కూడా పోయిన సంవత్సరం wheat ను import చేసుకోవలసి వచ్చింది అమెరికా నుంచి.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—బుల్‌డోజర్ స్పీడేనా ?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి :—నేల మట్టం చేసుకొని పోవడమని కాదు. Shame అనేది కాదు. Unprecedented గా వర్షాలులేని కాలం అని ఒప్పుకొని మన రాష్ట్రంలోనే 41 లక్షల్స మాత్రమే పండించినాము. మన పంటలు మొదలు 65–66 లక్షల టన్నులు పండించే ఈ రాష్ట్రం 41 లక్షల టన్నుల బియ్యం పండించింది. మిల్లెట్లు తగ్గినాయి. I am not protecting anybody. There is something wrong and we want to improve it and we will create the necessary tempo. ఇరిగేషన్స జరిగి Manures capacity పెరిగి యివన్నీ చేస్తుంటే పెరుగుతోందిగాని అంత కోపంగాలేదు. ఇంకొక విషయం చెప్పారు. తెలంగాణా ఆంధ్ర బడ్జెటు figures లో తారతమ్యంఉందని చెప్పారు, నిజమే అంగీకరిస్తున్నాను. Income of Telangana and expenditure అంతలేదు. నేను ఆ విధముగా ఫిగర్లు వివరాలు అన్నీ ప్రతి డిపార్టుమెంటు చూడడం కష్టమైనది అనేది ఒప్పుకుంటున్నాము. ఇచ్చిన provision ఖర్చుకాకుండా lapse కావడం ఎలా జరుగ

తున్నది ఏమయినా మార్గాలున్నాయా అని రీజియనల్ సబ్‌కమిటీ ప్రత్యేకంగా ఒక సబ్ కమిటీ పెడితే Finance Secretary, Planning Secretary సంపూర్ణంగా కమిటీలో ఉండి సహాయం చేస్తామని చెప్పినారు. మేము కూడా, రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రయత్నం చేస్తాయి. ఈ విధముగా divert కా కూడదు అనే దానిలో బేధాభిప్రాయం లేదు. ముఖ్యమంత్రి గారికి గాని తెలంగాణా మంత్రులకు గాని responsible officers కు గాని అది ఏమిగాలేదు కాని జనరల్‌గా ఈ మధ్య United Nations వారి రిపోర్టు చదివాను. వారు ఒకటి చెప్పారు.

"10 per cent of the population of the worl dis enjoying 70 per cent of the wealth of this world, while 70 per cent of the population in the world are having only 10 per cent of the wealth for themselves. The rest 20 per cent of the people are having the balance of 20 per cent of the wealth".

The rich people are becoming richer అనేది గోపాలకృష్ణయ్యగారు Point out చేయడమేకాదు ఇది world లో జరుగుతోంది.

The country which has developed will develop better The society which has developed will develop better It is not merely a regional affair; it is not merely a country's affair. ఇప్పుడుకూడా మనవి చేశాను. రీజియనల్ సబ్‌కమిటీ మెంబర్సుతో ఆ రిపోర్టు వ్రాసినపుడు శ్రీమతి కమలా దేవిగారు చెప్పిన మాటలలో వారి ఉద్దేశ్యము లేకపోవచ్చు. నేను opposition లో ఉన్నప్పుడు వ్రాశానని మహాప్రభో, అయిదు సంవత్సరాలలో 55 రిపోర్టులు వ్రాశాను. నేను ఖర్మంజాలో జాలకో మంచికో చెడ్డకో నాకు యిష్టంతోనో యిష్టంలేకనో opposition లోకి పోయింది సంవత్సరానికి కొన్నిదినాలు తక్కువే, అధ్యక్షా. కాబట్టి opposition లో ఉంటేనే వ్రాస్తారని కాదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—ఖర్మం చాలక ఏమిటంటే, insulting the opposition.

*Dr. M. Chenna Reddy.*—Let the hon. Member not take it as insult. ఈ విధముగా opposition లో ఉన్నారనే వచ్చిందికాదు. పోచంపాడు గురించి మాట్లాడుతూ ఎంతసేపు నాగార్జునసాగర్ శ్రీశైలం విషయమే మాట్లాడారుగాని పోచంపాడు విషయం మాట్లాడరు అన్నారు. 65–66 ప్రణాళిక వేసేటప్పుడు immediate result ఏమి వస్తాయో వాటిని వేయండి మిగతావి మానుకోండి అన్నారు. నాగార్జున సాగర్ కొరకు 18 crores. Rs. 18 crores has been allotted for the Nagarjunasagar Project in the Fourth Plan for 1966-67.

శ్రీశైలంకూడా ఆపాలని ఉద్దేశ్యం ఉంటే శ్రీశైలం coffer dam యిప్పుడే కట్టకపోతే సాధ్యంకాదు. Upper Sileru, Lower Sileru కి priority కావాలి power కోసం, పోచంపాడు వదిలేశామనిగాని తక్కువ చూపుగాని లేకపోతే సవతి తల్లి ప్రేమ అన్నారే అవన్నీ ఏమికావు. Immediate result లేకుండా ఉన్నందుకు ఇది జరుగుతూ ఉంది అనే మాట

ఉంది. అందుకని చాల మంది గౌరవ సభ్యులు మాట్లాడినారు. ముఖ్యమంత్రిగారితో మాట్లాడినారు. ఇపుడు మేము డబ్బు అదనంగా యిస్తామన్నాము. డివిజన్సు తగ్గించి ఎట్లా యిస్తారని అడిగినారు. అది కూడా నేను కనుక్కున్నాను. 8 డివిజన్లు పని చేస్తున్నాయి. రెండు డివిజన్లు first December, 1965 న disband అయిన మాట నిజము. 6 ఆరు డివిజన్లు పని చేస్తున్నాయి. వారికి అదనంగా డబ్బు యిస్తే ఈ ఆరు డివిజన్సుతో పని చేయిస్తాము. కొంచెం అధికంగా యివ్వగలిగితే కొన్ని డివిజన్సు పెడతామని నేను బాధ్యతతో మనవి చేస్తున్నాను. ఆ మాట అనుకుని చెప్పిన తరువాతనే బడ్జెటు స్పీచులో వ్రాయడం జరిగిందిగాని మరేదో తమాషా కొరకుకాదు. నిజాంసాగర్ గురించి కూడా గౌరవ సభ్యులు చెప్పినారు. నిజమే చాల పెద్ద ప్రాజెక్టు. రామగోపాలరెడ్డిగారు చెప్పినారు. కె. వి. రెడ్డిగారు చెప్పినారు చాలమంది చెప్పినారు. వారందరు చెప్పినవుడు దీనిపైన ఆలోచన చేస్తున్నామని సెమినార్‌లో మనవి చేశాను. ఈ నాడు తూర్పు గోదావరిలో గోదావరి బ్యారేజి ఎట్లా ఉందో నిజాంసాగర్ అట్లా ఉంది ఎస్టిమేట్సు తయారై ఉన్నవి. Dam యొక్క లెవెలు లేపాలి అన్నప్పుడు $4\frac{1}{2}$ అటడుగులు లేపాలి అన్నపుడు ఒకకోటి ఎనభై లక్షలు ఎస్టిమేటు తయారు చేయడమైనది. ఒకవేళ కెనాల్సు యొక్క ఎత్తును లేపాలంటే ఒక కోటి తొంభై లక్షలు ఎస్టిమేటు తయారైనది. కెనాల్ lining చేయాలంటే నాలుగు కోట్ల డెబ్బయి లక్షలు ఎస్టిమేటు తయారుగా ఉంది. ఇవన్నీ వివరాలు పరిశీలన చేస్తున్నారు. ఈ మధ్య సెమినారు జరిగింది. దానికి మంత్రులు, చీఫ్ ఇంజనీరు వారంతా వెళ్లి వివరాలు పరిశీస్తున్నారు రిపోర్టు తయారవుతోంది. ఎట్లా స్కీములోకి తీసుకోవాలి, గోదావరి రైతులు కొంత భాగం యిస్తామని ముందుకు వచ్చినారు. ఆరకంగా ఆ ప్రాంతంలో ఉండే రైతులు ముందుకు వస్తారని చెప్పడానికి నాకు అనుమానం లేదు. అక్కడ సెమినార్‌లో సూచించాను. యిక్కడ కూడా మనవి చేస్తున్నాను. ఆ రకంగా చూసినప్పుడు యిక్కడ గోదావరి బ్యారేజి సంగతి కూడా ఎందుకు చెప్పలేదని చాలమంది తూర్పు గోదావరి మంత్రులు చెప్పినారు. గోదావరి బ్యారేజి కాదు, లెక్కలేదు గోదావరి బ్రిడ్జి సంబంధం లేదనే ఉద్దేశ్యంతో చెప్పకుండా ఉండడం కాదు. గోదావరి బ్యారేజి గురించి స్కీమ్సు డిటేల్సు workout అవుతున్నాయి. మిత్రా కమిటీ ఏర్పాటైన సంగతి కూడా తెలుసును. వారి రిపోర్టులో ధవళశ్వరం దగ్గరే చేస్తే బాగుంటుందని వివరాలు యిచ్చినారు. ఆ basis మీద details జరుగు తున్నాయి. ఎస్టిమేట్సు ప్రిపేర్ అవుతున్నాయి. అవి అయిన తరువాత సెంట్రల్ గవర్నమెంటుకి పంపించి Water Power Commission వారు clearance యిచ్చిన తరువాత అప్పుడు ప్రొవిజను చూసుకోవాలి. Draft Fourth Plan లో token grant గా 100 లక్షలు యిదివరకు కూడా పెట్టినాము. అందువల్ల we are committed to that అయితే immediate గా అనేక పర్యాయములు అక్కడ రైతులు డబ్బు యిస్తాము అప్పగానా గ్రాంటుగానా ఏ రకంగానని ఆలోచన చేస్తున్నాం. అది చేసేటప్పుడు సరియైన ఆక్టు కూడా చేస్కోవలసి వస్తుంది. నిజాంసాగర్ ప్రాజెక్టు గురించి ఆరకంగా చేసుకోవలసిన అవసరముంటుందని నేను మనవి చేస్తున్నాను. గోదావరి రోడ్ కం రైలు బ్రిడ్జి గురించి 18 అడుగులు ఉండాలా, మొదలు 15 అడుగులని తరువాత 18 అడుగులు చేస్తే కోటి రూపాయలు డబ్బు అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. కేంద్రం కాదంటే చివరకు ఎట్లా అంగీకరించ బడినదో అదంతా గౌరవ సభ్యులకు తెలుసును. ఇది కూడా ఉంది. 18 అడుగులకు బదులు 20 అడుగులు చేస్తే బాగుంటుందని సలహాకూడా ఉంది. కేంద్రానికి పంపించినారు. ఏమైనా వివరాలు పట్టించు కొవడం లేదనే మాట

మాత్రం కాదు. అనవసరంగా repeat ఎందుకు చేయాలి అని వ్రాయలేదు. ఇంకొక పేజీ చేర్చడం ప్రభుత్వానికి ఆక్షేపణ లేదు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం లేదని మనవి చేస్తున్నాను. ఈ రకంగా డ్రెయినేజి స్కీమ్ను గురించి వెనుకటి సారి బడ్జెటుపైనే ఈ మాట చెప్పాను. దాని తరువాత మిత్ర కమిటీ వారు డ్రెయినేజి గురించి ప్రత్యేకమైన ఏర్పాటు చేస్తారని ఆలోచన చేస్తూ నిరీక్షించాము. కాని వారు చేసే ధోరణి వారి రిపోర్టులో వివరంగా కనిపించడం లేదు. ఏమైనా డబ్బు తీసుకువచ్చి రాష్ట్ర ప్రభుత్వం కూడా డబ్బు పెట్టి రైతుల దగ్గర ఎట్లా collect చేయడం అనేదానికి తగిన సరియైన legislative measures తీసుకోవలసి ఉంటుంది. అది కూడా రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలో ఉందని నేను మనవి చేస్తున్నాను. ఇక, power గురించి చెప్పారు. Power చాలా cut అయినాదని చెప్పారు. సమయం ఎక్కువ లేదు కనుక ఆ వివరాల్లోకి పోదలచు కోలేదు. దీని గురించి క్లుప్తంగా మనవి చేస్తాను. Pilferages దేః నష్టాలు ఎక్కువ వుంటే—నేను కావాలంటే comparative figures ఇస్తాను. కొన్ని రాష్ట్రాలు మనలను బీట్ చేస్తున్నాయి. That is not a consolation. We are taking necessary steps. 220 K.W. line కాకుండా వున్నందుకు మనకు వుండే waste చాలావుంది. వేరే రాష్ట్రాల్లో 220 K.W. ఎక్కడైతే కమిషన్ చేయబడిందో—ఇంచుమించు 50%, 20, 25, 26% వరకు లీకేజివుంటే 220 K.W. కమీషన్ కాగానే ట్రాన్స్మిషన్ 2 line వెంబడే కాగానే 13, 14% వరకు ఈ లీకేజి తగ్గి పోయింది. అట్లాగే మన రాష్ట్రంలో—

ఈ సారి వర్షాలు బాగా తక్కువ బడి—మనకు మొత్తం మాచ్ఖండ్లో 2·1 మిలియన్ యూనిట్స్ వర్డె కావలసినచోట 1·1 మిలియన్ యూనిట్స్ వాటర్ యూనిట్స్ తగ్గటం వల్ల—అట్లాగే తుంగభద్రలో 50% of the power available during the flood season ఇదివరకు 50 MW వున్నచోట 24 MW capacityతగ్గి పోయింది. నిజాంసాగరులో చాలా తగ్గింది. పంట చెడుతున్నది. 51 రోజులు నడిపిస్తే 40 రోజులు ఏమీ చేయటానికి వీలు లేకుండా వుంది. Water level తగ్గి పోవటంవల్ల ఈ పరిస్థితులు వచ్చాయి. Power cut వల్ల ఇండస్ట్రీలిస్ట్సు, మిగిలిన వర్గాలవారు బాధ పడుతున్నారు. గౌరవ సభ్యులు ఎందుకు తగ్గిస్తున్నారు ఎట్లా తగ్గిస్తున్నారు అని అడిగారు. ఎక్కడెక్కడ cut చేయాలి, అనేది రేషనల్గా ఏవివాటికి ఎగ్జెమ్ప్షన్స్ ఇవ్వాలనేది Electricity Department detailed గా చేసింది.

All external illumination should be cut down, consumption of electricity for street lighting is reduced to 50 per cent. The power cut does not apply to the following categories—agricultural pump sets, industries engaged in the production of the following—cement, fertilisers, oxygeu. ఈరకంగాచాలా detailsవున్నాయి. మనకు power cut వచ్చిందని బాధ పడుతున్నాము. కాని మద్రాసులో ప్రతి సంవత్సరం విపరీతంగా power cut వస్తుందని, 90% పోయిన సమయాలుకూడా వున్నాయని నాకు జ్ఞాపకం. మన రాష్ట్రంలో Power demand పెరగటం, unprecedented గా drought conditions

రావటం, వర్షాలు తగ్గి పోవటం——ఇవి కారణాలు. అయితే మన కోమెరుగు అయిన విషయం కూడా వుంది. Coal reserves. Thermal power generation యొక్క Potentialities మనకు వున్నాయి. ఇప్పుడు మనం అదనంగా తీసుకు వచ్చే మొత్తం 291 మాత్రమే the present installed capacity 291. That is a very very small and low figure. దానికి బదులుగా మనం with a capacity of 2.50 M W S only ముందు ఏమైనా పెరుగుతుందంటే ౘః వచ్చే సంవత్సరం నేను time table ప్రకారంగా మనవి చేస్తాను. కొత్తగూడెం First stage—all thermal stations, vrst unit 1966—Second unit August 1966, first unit 60 M.Ws., second unit 60 M.Ws., Kothagudem second stage first unit 60 M.Ws., November 1966 first unit 60 M.Ws. March 1967. Of course this is not thermal lest nobody should question that. 300 M.Ws. is the programme that we have before us. We did not have much all these yeais, may be about 50 to 100 years in the composite Madras State and the erstwhile Hyderabad State. All the capacity was only of the order of 291 M.Ws. Now in this year we hope and we are confident that we will be able to commission about 300 M.Ws. before the end of the next financial year.

అధ్యక్షా, దీనివల్ల మన పరిస్థితులు మెరుగు పడటానికి అవకాశాలు వున్నాయి. ఇవన్నీ ధర్మల్ కాబట్టి—దురదృష్టవశాత్తు సమయానికి వర్షాలు రాకపోయినా అవస్థలు పడి ఇటువంటి వాటికి దొరికే అవకాశాలు వున్నాయి. మనకు ఇబ్బంది లేకుండా పనులు జరిపించు కోటానికి అవకాశాలు వున్నాయి. కోల్ రిజర్వ్సన్ను దృష్టిలో పెట్టుకొని నాల్గవ ప్రణాళికలో 1000 MWS అయినా మనం చేసుకోవాలని గౌరవ సభ్యులు చెప్పారు. ఇవన్నీ ఆలోచనలో వున్నాయి.

శ్రీ వి. శ్రీకృష్ణ :—మూడవ ప్రణాళిక చివరకు మన రిక్వైర్మెంట్ 440 మెగావాట్స్?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—మన రిక్వైర్మెంట్స్ తక్కువగావుంటే మూడవ ప్రణాళికలోనే కమీషన్‌కు రావలసివుంది. దానికి అనేక ఇబ్బందులు వచ్చాయి. వరల్డ్ బ్యాంకులో నెగోషియేషన్స్‌లో డిలే కావటం, కొన్ని సప్లయిస్ import కావటంలో డిలే కావటం, 'మనకు పాకిస్థానుతో వచ్చిన కాన్‌ఫ్లిక్ట్‌వల్ల కొన్ని ఇబ్బందులు రావటం, మనకు వుండే కొద్ది సామాను—కొత్తగూడెంకు కావలసిన సామాను కరాచిలో మిగిలి పోవటం జరిగినది. ఈ పరిస్థితుల్లో మనకు థర్మల్స్ వున్నాయి కాబట్టి ఇబ్బంది లేకుండా పోతున్నది. డాక్టరు ధర్మతేజగారు చేస్తామన్న రామగుండం ప్రాజెక్టు గురించి వారు చేసేదానికి అనేకమైన చిక్కులు కలుగుతున్నందుకు విచారంగావుంది. ఆ విషయాలన్నీ విశ్వనాధంగారు, ఇతరులు అనేక సార్లు ప్రశ్నల రూపంలో లేవదీశారు. వారు జపాన్ ప్రభుత్వం నుండి తేవాలిన ఉత్తరాన్ని ఇంతవరకు తేలేకుండా వున్నారు. ఈ పరిస్థితిలో దీనికి ఆల్టర్‌నేటివ్‌గా ఏదైనా కొత్త స్కీము పెట్టాలా, ఇది వస్తుందా అనేది చిక్కుల్లో వున్నట్లు కన్పిస్తుంది.

ఇక C.S.P.D. గురించి కొందరు సభ్యులు చెప్పారు. దానిని తీసేశాము. కేవలం delay అవుతుందనే కాదు. హాషింగారు అన్నట్లు responsibility to every department concerned పెట్టాలని, తొందరగాపనులు జరగటానికి అవకాశాలువుంటాయి.' రిట్రెంచ్‌మెంట్

జరగకూడదు అన్నారు. రిట్రెంచ్‌మెంట్ జరగదు. ప్రొహిబిషన్ తగ్గించాము కాని రిట్రెంచ్‌మెంటు జరగలేదు. అలాగే ఇక్కడ తీసేయటం అన్న ప్రశ్నరాదు. C.S.P.D. వున్నందువల్ల లోకల్ మాన్యుఫాక్చరర్సు ఇక్కడ మాన్యుఫాక్చరు అయ్యే గుడ్స్‌పైన మార్జిన్ ఇచ్చి తీసికొనే అవకాశం వుండేది, ఇప్పుడు ఏ డిపార్టుమెంటుకు ఆ డిపార్టుమెంటు చేసుకొంటుందంటే లోకల్ మాన్యుఫాక్చరర్సును ఇగ్నోర్ చేస్తారనే భయం కొందరు వెలిబుచ్చారు. అది కాకుండా రాష్ట్ర ప్రభుత్వం department heads కు తగిన instruction ఇవ్వటానికి ఆలోచిస్తుందని, ఈ డెసిషన్‌తీసికొన్న తరువాత consequential arrangements, consequential details యింకా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదని మనవి చేస్తున్నాను. తెలుగు మీడియం కాలేజి గురించి చెప్పారు. చాలా మంది సంతోష పడ్డారు. కాని ఒక ఎప్రహెన్‌సన్—దాని వల్ల లాభంగా వుంటుందా అనే మాట కూడా వుంది. మామూలుగా వుంటే ఎప్రహెన్‌సన్ కూడా వుంటుందని మనని చేయటానికి సిద్ధంగా వున్నాను. తెలుగును అఫిషియల్ లాంగ్వేజుగా సెక్రటేరియట్‌లో అన్నిచోట్ల వచ్చినప్పుడు తెలుగులో ఉత్తీర్ణులై పని బాగా చేసి చక్కగా వ్యవహారం చేసుకొనే అవకాశం కల్గుతుందనే దానికి ఈ కాలేజి నాందిగా వుంటుంది. తమిళ నాడులో ఫయిల్ అయిన మాట వుంది. హైదరాబాదులో ముందు ఒక తెలుగు కళాశాల మొదలు పెట్టి అది గోయిల్ అయినదన్న సంగతి కూడ గౌరవ సభ్యులను మనవి చేస్తున్నాను. అఫిషియల్ తెలుగును పెట్టుకొని పని చేస్తున్న సమయంలో ప్రత్యేకంగా సివిక్స్, పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్ ఎకనమిక్స్ ఇలా సెక్రటేరియట్‌లో ఉపయోగించుకొనే భాషను చేర్చుకోవటం మంచిదని మనవి చేస్తున్నాను.

లక్ష్మణస్వామిగారికి press గురించి భయంగా వుంది. విజయవాడకు యూనివర్సిటీ రాలేదు. Capital రాలేదు, ఆస్పటల్‌రాలేదు అని చెప్పారు. మొదటి రెండు నిజమైనా మూడవది మాత్రం సరైనదికాదు. 91 ఎకరాలు తీసికొన్నారు. ఇప్పుడు E.S.I.S. వారు 21 ఎకరాలు తీసికొని కట్టారు. ఈమధ్య మళ్లీ ఇవన్నీ పరిశీలన చేయబడ్డాయి. 200 బెడ్స్‌లో ఒక హాస్పటల్ తయారైనది. అదే పెద్ద చోటుకు పంపించి పాత హాస్పటల్ E.S.I.Sకు ఇవ్వాలని ఆలోచన చేయబడింది. చలపతిరావుగారు ట్రాపికల్ మెడికల్ స్కూల్ ఎందుకు పెట్టకూడదు. అని అడిగారు. గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఈస్కీము విజయవాడలో పెడితే మెడికల్ మినిస్టరుగారికి అభ్యంతరం వుండదని నేను చెప్పగలను. విజయవాడలో ఏమీరాదని నిరాశ నిస్పృహలో వుండవలసిన అవసరంలేదని మనవి చేస్తున్నాను. హాషింగారు మాట్లాడుతు officers ఒక ప్రాంతం పేరులో, ఒకమతం పేరులో నువ్వు తెలంగాణావాడివి, నీవు ఆంధ్రప్రాంతం వాడివి. నీవు తురకవు, నీవు హిందువు అన్న ధోరణిలో మాట్లడుతున్నారని బాధతో చెప్పారు. వారు చేసేది తప్పు అటువంటి ఏ విషయమైనా వుంటే బాధ్యతగల వారిదృష్టికి తీసుకువస్తే బాగుంటుంది.

కొత్తూరి సీతయ్య గుప్తగారు మాట్లాడుతూ కోల్డ్‌స్టోరేజు ప్లాంటు మార్కెట్ కమిటినుండి పెడదామంటే టెండర్సు పిలచిన తరువాత టెండర్లు అంగీకరించిన తరువాత ఇది కాదంటున్నారేమిటి అని అడిగారు నేను ఆవివరాలు కనుక్కొన్నాను. 200 టన్స్ కెపాసిటి కోల్డ్ స్టోరేజ్ ప్లాంట్ పెట్టాలనుకొన్నారు. ఇప్పుడు వుండే మార్కెటింగ్ కార్పొరేషన్‌లేదు, అక్కడి మేనేజింగ్ డైరెక్టరు 600 టన్స్ కెపాసిటిది పెట్టలనే ప్రపోజల్ డిపార్టుమెంటుకు పంపటంవల్ల ఇది వద్దని ఆలోచిస్తున్న

సమయంలో డిపార్టుమెంటువారికి 1000 టన్నులది కావాలనిచెప్పి పోటిలో జరుగుతున్నట్లుగా అనిపించి చివరకు డిపార్టుమెంటువారినుండి నాకు వచ్చిన సమాచారంబట్టి 1000 టన్నులది అక్కర లేదు, 600 అది ఒప్పకొంటున్నాము. కనుక 200 అది అక్కరలేదని అంటున్నాను. కనుక 600 అది పెట్టి 200 టన్నులది మరొకచోట పెట్టటం సాధ్యమవుతుందా లేదా అన్నది డిపార్టు మెంటు పరిశీలించాలనే ఆలోచన ఈరిపోర్టు చూస్తుంటే నాకు అనిపిస్తున్నదని మనవి చేస్తున్నాను ఇది కావాలని తీసేసింది మాత్రం కాదని మనవిచేస్తున్నాను.

ఎగ్రికల్చరల్ ఇన్‌కమ్‌టాక్స్ పెట్టండి దానికి అవకాశాలు బాగా వున్నాయని చెప్పారు హైదరాబాదు స్టేటులో ఎగ్రికల్చరల్ ఇన్‌కమ్‌టాక్సు వుండేది దానివల్ల ఫలితాలు అంత సంతృప్తికరంగాలేదు. ఫలితాలు రానందుకు, మెషినరీమీద ఖర్చు ఎక్కువ పెట్టవలసి వస్తోంది. 1950లో ఒక లక్ష ఏడువేలు లెవిచేస్తే, 80 వేలు వసూలు అయింది. 1955-56 లో 681,771 రూపాయలు లేవీ చేస్తే 80,654 రూపాయలు collect అయింది. Staff మీద ఖర్చు చూస్తే 51,124 రూపాయలు అయింది.

The Land Revenue Reforms Committee of 1958-59 was constituted after Andhra Pradesh was formed: The estimated yield on account of agricultural income-tax is about Rs. 6 lakhs in Andhra area. The size of holdings is bound to go down with the impending land reforms and the fixation of ceilings on agricultural income. The levy of agricultural income-tax, therefore, will not bring in any sizeable revenue. On the other hand, there will be many administrative difficulties and also some harassment. Besides, there would be difficulty in ascertaining the correct incomes. In the absence of proper accounts from the ryots, the Subramaniam Committee did not consider it worthwhile to levy agricultural income-tax in complete replacement of the existing land revenue. For all these considerations, we consider it is neither feasible nor pracitcable to levy agricultural income-tax either as an alternative to the existing system of land revenue or in addition to it.

రైతును బాగా అర్థం చేసుకొన్నవారు, అగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సును విధించమని చెప్పరు. రైతులు లెక్కలు పెట్టలేరు దానిలో ఎంత కష్టం ఉందో Income Tax కట్టే వారికి తెలుసు ఒక కామా, ఫుల్‌స్టాప్ తప్పులు ఉంటే కోర్టుకు పోవలసి వస్తుంది. నేను Income Tax Department ను విమర్శించడంలేదు. ఆరూల్సు ఆపద్దతులు, ఆవిధంగా ఉన్నాయి. రైతులను చిక్కులకు లోను చేయకుండా, లిటిగేషన్‌లో పడకుండా చేయాలంటే, అగ్రికల్చరల్ ఇన్ కంటాక్సు వేయకూడదు. దానివల్ల ఎట్టి ఉపయోగంలేదని ఖచ్చితంగా మనవి చేస్తున్నాను.

Rural electrification గురించి గౌరవ సభ్యులు మనవిచేశారు. రెండుకోట్ల తొంబై ఒక్క లక్షలు మాత్రమే కేటాయించారు, చాలదని చెప్పారు. గ్రామసీమల్లో generation

of power కు మొదట 32 కోట్లు పెట్టాము. ఇంకా అదనంగా కావాలన్న సూచనను ప్రభుత్వం తనదృష్టిలో పెట్టుకొంటుందని మనవి చేస్తున్నాను.

నాగార్జునసాగర్ కాల్వను diversion చేసి, దానివల్ల డాక్టర్ కె. యల్ రావు గారి ఏరియాకు తీసుకొని పోవడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లుగా ఖమ్మం నుంచి వచ్చిన ఒక గౌరవ సభ్యులు చెప్పారు. అటువంటిది ఏమీలేదు. నేను వివరాలు తెప్పించి చూశాను. గౌరవ సభ్యులదగ్గర ఏదైనా information ఉంటే, అందజేయండి. Chief Engineer చేత పరిశీలన చేయిస్తాను. Steel factory గురించి, తప్పక వస్తుందని ధైర్యంతో ఎట్లా చెప్పగలరు అని శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు అడిగారు. లాల్‌బహద్దూర్‌శాస్త్రిగారు చెప్పిన తరువాత పరిస్థితులు మారాయి. నా బడ్జెట్టు ప్రసంగం అయిన తరువాత, మరునాడే కేంద్రంలో మంత్రిగారు శ్రీ T.N. Sing గారు ఒక statement ఇచ్చినట్లుగా చెప్పారు. అందులో రాదు అని ఎక్కడాలేదని మనవి చేస్తున్నాను. లాల్‌బహద్దూర్‌శాస్త్రి గారు ఏ ఉద్దేశ్యంతో ఆమాటలు చెప్పారో మాకు తెలుసు. అందుచేత ఫ్యాక్టరీ రాదు అనడం మంచిదికాదు. అలా అనడం సరియైనది కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు డిపార్టుమెంట్సు విషయం చెప్పారు. దానికి సంబంధించిన files రెండు తెప్పించాను. అవి చాలా పెద్దవిగా ఉన్నవి. అది చదవడానికి చాలా time అవుతుంది. బడ్జెట్టు గురించి సీరియస్‌గా ఆలోచించడం లేదని, "తస్మాత్ జాగ్రత్త" అని కొందరు అన్నారు. నిజంగా మేము తప్పులు చేస్తున్నామా ? బడ్జెట్టు గురించి సరిగా ఆలోచించడం లేదా అని ప్రక్క రాష్ట్రాలనుంచికూడ information తెప్పించుకొని చూచాను. అక్కడకూడ ఇటు వంటి variations ఉన్నాయి. అందుచేత ఒక రకమైన variations తప్పవు అనుకొంటాను. సామాన్యంగా మన ఇంట్లో ఖర్చులకే ఒక బడ్జెట్టు వేసుకొంటాము. అందులోనే మార్పులు వస్తూ వస్తుంటాయి. అందుచేత అసెంబ్లీని ఏదో నిర్లక్ష్యం చేస్తున్నారని, గౌరవ సభ్యులు భావించవద్దని మనవి చేస్తున్నాను. మనప్రక్కన ఉన్న మదరాసు రాష్ట్రంతోకూడ వేరి యేషన్సు జరుగుతున్నాయని మనవి చేస్తున్నాను. అవి చదవమంటే చదువుతాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—వద్దులెండి వారికి కోపం వస్తుంది.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—శ్రీ విశ్వనాథంగారు "ఎక్కువ ఖర్చు పెడుతున్నారు" అని అన్నారు. నిజమే 12 కోట్లు ఖర్చు పెడుతున్నాము. ఇంత ఖర్చు పెట్టడానికి ప్రభుత్వానికి, ఆఫీసర్లకు ఎక్కడినుంచి ధైర్యం వచ్చింది? During 1963-64 excess estimate 13.46 crores; ఇందుతోపాటు there will be underspending to the extent of 22·56 crores. Adjustment of supplementary demands తీసుకొని వచ్చినప్పుడు, కొన్ని ఖర్చుకానివి ఉంటాయి. అది ఇంకోదగ్గర adjust అవుతుంటాయి. Underspending గురించి ప్రతి పక్షనాయకులు ఏమీ మాట్లాడలేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ఇంకొక మాట అన్నారు. Drawal of extra contingent bills without proper spent receipts

గురించి చెప్పారు. వారు చెప్పిన దానితో నేను ఏకీభవిస్తున్నాను. డబ్బు తీసుకొంటారు, లెక్కలు ఇవ్వరు. పోనీ unspent అయితే balance అయినా ఇవ్వరు ఖర్చుకాకపోతే డిపార్టుమెంటులో, ఇంకో దానికి ఉపయోగిస్తుందనే ఉద్దేశ్యంతో అలా ఉంచుకోవడం జరుగుతోంది. దాని గురించి అనేక పర్యాయాలు కట్టుదిట్టాలు చేశాము.

In Finance Department No., dated 30th October 1965, the Government directed that no amount should be drawn on abstract contingent bills in the month of March, 1966, and that bills should be countersigned and sent to the Accountant-General by the controlling officer within a period not exceeding 15 days. The Accountant-General, Andhra Pradesh, has also been requested not to act upon any orders permitting the drawal of amounts on abstract contingent bills if they are issued in the month of March, 1966, in contravention of the above instructions.

ఇప్పుడు clear instruction ఇవ్వడం జరిగింది. అక్కౌంటెంటు జనరలుతోకూడ చెప్పడం జరిగింది. అందుచేత ఇటువంటి irregularities తప్పకుండా ఆపు చేస్తామని మనవి చేస్తున్నాను. టిరనీ ఆఫ్ పైనాన్సు అని ఆంథోని రెడ్డిగారు చెప్పారు. Administrative Reforms Committee వారి సిఫారసులు ఉన్నాయి. రెడ్ టేపిజమ్ అండ్ టిరని ఆఫ్ పైనాన్సు గురించి కమిటి సిఫారసులలో ఉన్నాయి. ఒక finance cell ను ప్రతి డిపార్టుమెంటులో పెట్టే ఆలోచన ఒకటి ఉంది. అందుచేత specific గా వారు ఏదైనా చెబితే as a Finance Minister గా దానిని విచారణ చేయిస్తాను. Administration లో Finance cells పెట్టి organise చేయాలనే ఒక ఆలోచనకూడ ఉన్నదని మనవి చేస్తాను.

చివరకు N.Go. లకు సంబంధించిన సమస్య ఉంది. ఇది చాల ముఖ్యమైనది; చాల పెద్దసమస్య కూడ ఈసందర్భంలో వారి సంఖ్య ఎంత మొదలైన కొన్ని వివరాలు తమకు మనవి చేస్తాను. ఇది కొత్తగా వచ్చిన సమస్యకాదు. మొదటినుంచి వస్తున్న సమస్య నిజమే ఖర్చులు పెరిగాయి. Cost of living index పెరిగి పోయింది. దీని విషయం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం కూడ ముందుకు వచ్చింది దానికి సంబంధించిన కొన్ని వివరాలు తమకు తెలియచేస్తున్నాను. 1658-59 సంవత్సరంలో D.A. లు పెంచడం salaries అంటే grade ను రివైజు చేయడం జరిగింది. ఈ సందర్భంలో ఎంతెంత డబ్బు పెరిగిందో నేను మనవి చేస్తాను.

అధ్యక్షా, ఇవన్నీచదవడంలో నాఉద్దేశ్యం ఒక్కటే. Fourth Finance Commission ముందు.....

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—అది print అయిందాండి.

*Dr. M. Chenna Reddy.*—I think, it it already printed. I will check up.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—ఆ మిగిలిందికూడా Table మీద పెట్టించండి.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—నేను correspondence లో కొంత భాగం మాత్రమే చదివాను.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :—అంచేతనే మిగిలింది కూడా Table మీద పెట్టిస్తే బాగుంటుంది.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—ఆలోచిస్తామండి.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :—ఆలోచించ నక్కరలేదు. రూల్సు ప్రకారం కూడా పెట్టించాలి. అలా పెట్టించడంలో తప్పులేదు కనుక అది Table మీద పెట్టించండి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—మీరు ఆలోచిస్తామంటున్నారు. ఆలోచించి దయదలచి పెట్టడంకాదు. మీరు ఏదైనా ఒకటి చదివి నట్టయితే దాన్ని పూర్తిగా తెలుసుకునే హక్కు సభ్యులకు వున్నది. కనుక అది Table పై పెట్టించమని కోరుతున్నాను.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—అలాగేనండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—కేంద్ర ప్రభుత్వంవారు ఈ పైనాన్సు కమిషనుయొక్క రికమెండిషన్సు మీద అవార్డు అనండి, లేక, సజషన్ ( suggestion ) అనండి ఒకటి Publish చేశారు. దాంట్లో ఏమి చెప్పారంటే ఆంధ్రప్రదేశ గవర్నమెంటు లెక్కలు ఇవ్వలేదు కనుక మేము ఒక special officer ను వేసి ఆయన ఇచ్చిన లెక్కల ప్రకారంగా మేము ఈవిధంగా ఇస్తున్నాం అని చెప్పారు. ఎందుకు చెప్పారు ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—అది చాలా చిన్న విషయం. వారు పెట్టుకున్న end of June అనే date అది ఏవిధమైన technical basis యో మనకు తెలీదు. ఈ report వారు ఆగస్టులో కాని ఇవ్వలేదు. వారు ఆ date ఎందుకు పెట్టు కున్నారనే విషయంలోకి నేను పోవడంలేదు. Finance Commission ఈ details చూచినప్పుడు ఆంధ్రప్రదేశ్ ఉత్తర ప్రదేశ్, మైసూరు స్టేట్సు యొక్క recommendations పోయినాయి. Finance Commission వారు ప్రొఫెసరు కార్వే అనే ఒక మెంబరునుపెట్టి, అసలు ఇవ్వాలనే Principle ను ఒప్పుకుని, ఎంత ఇవ్వాలి అనే విషయమై విచారణ చేయమన్నారు. అది వేరేమాట. నేను మనవి చేసేదేమిటంటే ఇది Central and State Governments వ్యవహారం. ఈమధ్యనే 2nd January నాడు States Chief Ministers అంతా ముఖ్యంగా మన ముఖ్యమంత్రిగారు, మైసూరు ముఖ్యమంత్రిగారు Telegram ఇచ్చి, ఇది National Policy క్రింద మీరు చూడాలని చెప్పినారు. Central Government Employees కు ఇవ్వడంలో ఏ State Chief Minister కు కష్టంగాని కోపంగాని లేదు. ముఖ్యమంత్రులు అంతాపోయి కేంద్ర ఉద్యోగులకు తగ్గించారనుకుంటే అది పొరపాటు. 1st January నాడు Central Government decision తీసుకుంటే వీరు 2nd January నాడు meeting జరుపు కున్నారు. ఏమైనా అటువంటిది జరిగేటప్పుడు ఒక National policy గా వుండేట్లు చూడాలి. అనేమాట మాత్రం చెప్పినారు. ఇప్పుడు కనబడే దోరణినిబట్టి We are happy to the extent

that they have recognised it as a national affair, national policy and national principle and they are going to examine this how that is going to be done. చీఫ్ మినిస్టర్లు అంతా చెప్పిన సలహా ఏమిటంటే మీరు experts ను అయినా పెట్టి వారిని పరిశీలన చేయమనండి. అలా చేస్తే ఒక మార్గం ఏర్పడుతుంది కాని మరొకవిధంగాకాదు అని చెప్పారు. ఇవన్నీ జరుగుతూ we have already taken it up with the Centre, Sir, to how best we could increase the allowances here and also take the assistance from the Centre. అలవెన్సు ఏవిధంగా వుండాలి అనే విషయమై మేము చాలా కాలంగా ఆలోచన చేస్తున్నా, N.G.Os. కూడా చాలా జాగ్రత్తగా ఆలోచన చేస్తున్నా ఒక ప్రత్యేకమైన Ration అనేది పెట్టడం మహాకష్టంగా వుంది. ఏమైనా ఒక రకంగా వారికి relief కలిగించాలనే విషయంలో గౌరవ సభ్యులందరికీ anxiety వున్నట్టుగానే, గవర్నమెంటుకు కూడా వుంది. ఆరకంగా మేము సెంట్రలు గవర్నమెంటుతో సమానంగా ఇవ్వాలని చేస్తున్న ప్రయత్నంలో దాని continuation లో వారికి తాత్కాలికంగా కొంత సహాయం చేయాలనే ప్రయత్నం మేము చేసినాం. గత రెండుమూడు వారాలలో అనేక సమావేశాలు జరిపి చర్చలు జరపడం జరిగింది. ఈ ఉద్యోగస్తుల సంఖ్య విషయంలో సామాన్యంగా తగాదా వస్తుంది. ఈ Number of employees ను గురించి సరైన impression లేక, దానియొక్క commitment ఏమౌతుందనే విషయం సరిగ్గా అర్థంకాక ఒకరకమైన పొరపాటు అప్పుడప్పుడు లేక అనేక పర్యాయాలు కలగడం జరుగుతోంది. ఇక్కడ కొంత కొంత మంది గౌరవ సభ్యులు call attention motion ఇచ్చినప్పుడు ఉద్యోగులసంఖ్య 10,12 లక్షలు అని చెప్పినారు. కౌన్సిలులో కూడా ఒక గౌరవ సభ్యుడు 10 లక్షలు అని అన్నారు. N.G.O. లకు general impression 3 లక్షల 81 వేలు అని వుంది కాని local bodies, aided school teachers, contingent charges, work charges అటువంటి అందరినీ తీసుకున్నప్పుడు మాలెక్కల ప్రకారం 4,78,750 మంది వున్నారు. ఈరకంగా చూచినప్పుడు మేము ఏమి ఇవ్వగలుగుతాము అనే ఆలోచన చేయడానికి రెండే మార్గాలు కనబడుతున్నాయి ఒకటి national basis స్పష్టమైన రేషనల్ బెసిక్ లేనప్పుడు. వున్నప్పటికీ కూడా మన శక్తి సామర్థ్యాలు కూడా మనం చూడాలి. ఈనాడు 24 కోట్ల over draft తో రాష్ట్రం వుంది. Plan తక్కువ వుంది అని గౌరవ సభ్యులు ఆక్షేపణ చేసినారు. ఇతరత్రాకూడా మనం ఎన్నో కార్యక్రమాలు చూచుకో వలసివుంది. ఇటువంటి పరిస్థితులలో మనం ఏమైనా కొంత ఇవ్వగలగడానికి ఏమి చేయాలని, ఒక పద్ధతి evolve చేసి discuss చేసి నిన్నరాత్రి 9–30 గంటల వరకూకూడ N.G.Os ల ప్రతి నిధులతో మాట్లాడినా, ఆ చర్చలలోని వివరాలను కూడా నేను మనవిచేస్తాను. ఈ గవర్నమెంటు employees లో ఏడు కేటగరీలు వున్నాయి. మేము చేసిన category లో మొదటి category రు. 50 నుండి 89 వరకు వారి సంఖ్య మొత్తం 3,02000 వీరికి ప్రస్తుతం 28 రూపాయలు అలవెన్సు ఇస్తున్నారు. దానికి

మేము ఆలోచనచేసి ఆర్థిక వ్యవహారాలను దృష్టిలో పెట్టుకొని మరొక 5 రూపాయలు పెంచాలని నిర్ణయం చేసినాం మొత్తం 33 రూపాయలు అవుతుంది. దీనియొక్క Commitment ఒక కోటి 81 లక్షలు అని నేను మనవి చేస్తున్నాను.

రెండవ కేటగిరీ; రు. 90 నుండి 149 వరకూ వీరి సంఖ్య 1,09,529. వీరికి ప్రస్తుతం వున్న అలవెన్సు 35 రూపాయలు 10 రూపాయలు పెంచి మొత్తం 45 రూపాయలు చేయాలని అనుకున్నాం. దీనివల్ల ఒక కోటి 35 లక్షల రూపాయిలు commitment అవుతుంది.

మూడవ కేటగిరీ, రు. 150 నుండి 209 వరకు వీరి సంఖ్య 44,288. ప్రస్తుతం వారికి ఇస్తున్న అలవెన్సు 47 రూపాయిలు వీరికి 12 రూపాయిలు అదనంగా ఇవ్వాలని అనుకున్నాం మొత్తం 59 రూపాయిలు అవుతుంది. దీనివల్ల commitment 63 లక్షలు.

నాలుగవ కేటగిరీ, రూ. 210 నుండి 320 వీరిసంఖ్య 10,439 ఇప్పుడు వారికి ఇస్తున్న అలవెన్సు 51 రూపాయలు మరో 15 రూపాయలు పెంచాలని అనుకున్నాం. మొత్తం 66 రూపాయలు అవుతుంది. దీని commitment 19 లక్షలు.

ఐదవ కేటగిరీ, రు. 321 నుండి 399 ఈ కేటగిరీ లో 1,900 మంది మాత్రమే వున్నారు. వీరికి ఇంతవరకూ 31 రూపాయిలు వుంది. అదనంగా 20 రూపాయలు ఇచ్చి మొత్తం 51 రూపాయలు చేయాలని అనుకున్నాం. దీని commitment 4 లక్షల రూపాయలు.

ఆరవ కేటగిరీ; రు. 400 నుండి 600 వారి సంఖ్య 6,494 వీరికి ఇంతవరకు 31 రూపాయలు మాత్రమే వుండేది. వారికి 24 రూపాయలు పెంచి మొత్తం 55 రూపాయలు చేసినాం. దీనివల్ల commitment 78 లక్షలు.

ఏడవ కేటగిరీ రు. 600 నుండి వెయ్యి, కొన్ని 12 వందల వరకూ కూడా వున్నాయి. వారిక ప్రస్తుతం ఏమీ ఇవ్వడం లేదు. వారి representations ను కూడ దృష్టిలో పెట్టుకొని వారికి 35 రూపాయలు ఇవ్వాలని అనుకున్నాం. దీనివల్ల 15 లక్షలు అవుతుంది.

ఈ రకంగా మొత్తం 4,78,750 మందికీ ఒక సంవత్సరానికీ అదనంగా ఇచ్చే డబ్బు 4 కోట్ల 30 లక్షల రూపాయలు. ఈవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేసింది. అయితే దురదృష్ట వశాత్తు N. G. O.'s Association representatives ఇది వారికి తృప్తికరంగా లేదు అన్న impression ఇచ్చినారు. ఈ మాటను దృష్టిలో పెట్టుకొని దానిపైన మేము ఏ విధమైన చర్య తీసుకోవాలనేది ఆలోచించ వలసి వుంటుంది. మన రాష్ట్రంలో కొన్ని సౌకర్యాలు మనకు వున్నాయి. ఇది నేను defence కు గాని, లేక మరోరకంగా గాని చెప్పడం కాదు. ఏమైనా మనం National policy అయిన ఒక plan అయినా evolve కావాలి. లేదూ విడిగా ఏస్టేటువారు ఆ స్టేటుకు ఇవ్వనైనా ఇవ్వాలి. ఏ స్టేటుకు ఆ స్టేటు అర్థం చేసుకునే formative stage లో దేశం వున్నదనేటటు వంటి విషయం వేరుగా చెప్పవలసిన అవసరం లేదు. నాలుగు కోట్ల 30 లక్షల రూపాయిల వరకూ ఇచ్చి ఒక్క N.G.O. లకేకాక మిగతా వారికి కూడా ఈవిధంగా

చేస్తేబాగుంటుందనే అభిప్రాయానికి ప్రభుత్వం వచ్చింది. కాని N.G.O. లు తృప్తిపడలేదు. ఇప్పుడు దీనిపైన మేము ఏమిచేయాలనేది ఆలోచించ వలసివుంది. వారు దీనికి అంగీకరిస్తే చాలా మంచిదని నేను తిరిగి ఈ వేదికనుంచి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ D.A. Increase విషయంలో ఏమి చేయాల్సి వుంటుందనేమాట రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుందని మనవిచేస్తూ చాలా దీర్ఘంగా ఉపన్యాసం చేసినందుకు క్షమాపణ కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

*Mr. Deputy Speaker.*—There may be a number of clarifications which members seek. The hon. Minister for Finance has said after his speech he could clarify points. Such of the points raised by members which were not covered in the speech of the Minister if they are important can be clarified.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— మూడవ Finance Commission రిపోర్టులో కూడా N. G. O. లకు ఇచ్చినటు వంటిది ఏదైనా వుంటే ఆ gap ను దృష్టిలో పెట్టుకొని దానిని meet కావడానికి రికమెండు చేయాలని వున్నది. మిగిలిన రాష్ట్రాలవారు పొందారు 4 వ Finance Commission లో వుంది. మంత్రిగారుకూడా చదివారు మన ప్రభుత్వం జూన్ 30 నాటికి పంపిస్తే ఆమేరకు రావడానికి వీలుంటుంది. అది చేయడంలో ప్రభుత్వం విఫలమైనది. వారు కోరినది ఇచ్చివుంటే అది తప్పకుండా కేంద్ర ప్రభుత్వంనుండి మనకు వస్తుంది. రాజమన్నారుగారు వ్రాసిన దానిలో కూడావుంది. ఏదైనా వుంటే అది కూడా కేంద్ర ప్రభుత్వం consideration లోకి తీసుకోవాలని రికమండేషన్సు వున్నాయి. కాని మనరాష్ట్ర ప్రభుత్వమే భరిస్తున్నదని ఆర్థికశాఖామంత్రిగారు చెప్పారు. గతంలో ఇచ్చినది కూడా వారిదగ్గరనుండి వస్తుందనే ఆశవుంది.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—ఆశ కాదండి, అది అంగీకరించబడ్డది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—అదే విధంగా మన ప్రభుత్వం D. A. enhance చేస్తే కేంద్ర ప్రభుత్వం అంగీకరిస్తుంది.

Before 30th June you could have increased it to the level of...

*Dr. M. Channa Reddy.*—Before 30th June, we have appointed a Commission.

*Sri Pillalamarri Venkateswarlu.*—Even before appointing a commission you could have done that. Where is the need for a Commission. Will he say that? He would not say that. Of course, that is a mistake. We can condone that.

కమీషన్ అవసరం ఏమివుంది. కమీషన్ లేకుండా మనం చేసివుంటే ఆ మేరకు కేంద్రప్రభుత్వం ఇచ్చివుండేదే. ఇప్పుడైనా ఇచ్చేస్తే కేంద్ర ప్రభుత్వం దగ్గర నుండి రాబట్టుకోడానికి వీలుంటుంది. ఆ విషయం ఎందుకు చెప్పరు. ముఖ్యమంత్రిగారు కాని ఆర్థికమంత్రిగారు ఇదంతా మన developmental works ఆపుకొని చేస్తున్నారని అంటున్నారు. అది కాదు

విషయం. న్యూట్రలైజేషన్ చేయాలనే సిద్ధాంతం పై కేంద్ర ప్రభుత్వం నడుస్తున్నది. మిగిలిన రాష్ట్రప్రభుత్వాలు ఇస్తున్నాయి. అలాంటి మొత్తం పెంచితే that we will have the centre and get it back from the centre. మిగిలిన రాష్ట్రాలకు ఇచ్చారు. మన కెందుకు ఇవ్వరు. దానిని clarify చేయకుండా overdraft గురించి భయపడ వలసిన అవుసరంలేదు. Enhance చేస్తే కేంద్రం నుండి తెచ్చుకోవడానికి వీలుంటుంది. ఎందుకు గాను చేయరు? ఇస్తారనే ధైర్యంతో చేయాలి. అలా చేయడానికి అంగీకరిస్తారా ?

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—N.G.O. లకు సంతృప్తిలేకపోతే ఆలోచిస్తాం ఏమిచేయడం అన్నారు. అంతేకదా final గా.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అది misunderstanding కివస్తుందని మనవి చేస్తున్నాను. ఇది మేము ఇవ్వడానికి అంగీకరించాము. వారు refuse చేస్తున్నారు. ఇది ఇవ్వకుండా ఏమిచేయాలనే విషయం ఆలోచించాలనే విషయం చెప్పారు. This is not an announcement. This is contingent on their acceptance. That is what I said. ఇంతకంటే ఇవ్వలేమని చెప్పాము కేంద్రప్రభుత్వం ఇస్తే, ప్రక్కరాష్ట్రాలతో పాటు ఇవ్వడానికి ఆక్షేపణలేదు. We shall make up that also. If the Central Government, as Sri Pillalamarri Venkateswarlu says, tomorrow helps us to some extent, then certainly we are prepared to make up. This expenditure is entirely going to be borne by the State. పరిస్థితి ఇది కాబట్టి kindly accept అని చెప్పాం. "But we are not prepared" that is what the leader says: We hope better counsels will prevail. We had very friendly talks and we have discussed it. The Finance Minister had discussions with them twice. We shall certainly make persistent efforts to convince the Centre that the State employees also deserve their assistance, if it is going to come from them, certainly we shall give it.

శ్రీ జి. లచ్చన్న :—ముఖ్యమంత్రిగారు చెప్పిన దానిపై మరొక ప్రశ్న ఉద్భవిస్తున్నది. వారు అంగీకరించలేదు కాబట్టి ఇదికూడా ఇవ్వమనే భావం అందులో వున్నదనేది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అది వేరే సంగతి. This is not an announcement ఏపద్ధతి చేయాలి. సాధ్యమవుతుందా కాదా లేనిచో ఏమి చేయాలనేది ఆలోచించాలి.

శ్రీ జి. లచ్చన్న :—ముఖ్యమంత్రిగారు clarify చేశారు. ఎడ్యుకేషన్ శాఖామాత్యులు Backward class scholarships మొత్తం 80 లక్షలని figure ఇచ్చారు. ఇది అందరికోసం సంబంధించిన విషయమని

భావిస్తున్నాను. నా భావం right అయితే ఈ Backward class వారు ఎంతమంది భోజనం చేయడానికి అవకాశం కలిగింది. ఎంతమంది దరఖాస్తులు పెట్టుకొన్నారు. అందు ఏవి అంగీకరించబడినవి. దయచేసి ఆవివరాలు table పై పెడుతారా అని మనవి చేస్తున్నాను. లెవీ రద్దు చేశాము. Notices జప్తులు జబర్దస్తీలు జరుగుతున్నాయి. వాటిని గురించి మనవిచేశాము. వారి సమాధానంలేదు. ఆవిషయం clarify చేస్తారా ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—N.G.Os. ల గురించి చెప్పారు. వారు ధరలు ఎక్కువగా వున్నాయి కనుక వాటిని తగ్గించడానికి ఆలోచించమన్నారు. దాని విషయం ఆలోచించారా? ఇది ముఖ్యమంత్రిగారు చెబుతారు. చెన్నారెడ్డిగారు planning సంగతి చెప్పారు. అక్కడ నుండి 50 కోట్లు, వస్తుందా. ఇది 4 వ ప్రణాళికమొదటి సంవత్సరమునకా? లేక ఇంకా పెంచే అవకాశంవుందా ? 4 వ ప్రణాళిక ఈపద్ధతిలో వుంటుందా లేక expand అవుతుందా ?

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి :—ప్రతి పక్షనాయకులు మాట్లాడితే అపోహ కలిగేట్లుగా వున్నవి. జూన్ 30 లోపుగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పైనాన్సుక మిషన్‌కు సమాచారం పంపించలేదు కనుక రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయినట్లుగా భావం ఏర్పడుతున్నది. పోచంపాడు ప్రాజెక్టు divisions తగ్గించలేదన్నారు. Officers ను transfer చేస్తున్నారు. అలా transfer చేయకుండా ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎన్. వెంకటరావు (పొన్నూరు) :— ఆర్థికశాఖా మంత్రిగారు N.G.O ల విషయం చెబుతూ contingent workers విషయం తెలియజేయలేదు. వారికి 40 రూాలు. జీతం, 8 రూ.లు ఎలవెన్సులు ఇస్తున్నారు. వారిని గురించి కూడా తెలియ జేస్తారా ?

శ్రీ పి. సుబ్బయ్య :—కరువుతో బాధపడే ప్రజలకు తక్షణం ఇస్తున్న ఆర్థిక సహాయం ఏమిటి ? చాలామంది సభ్యులు కరువు పనులు, పశువుల మేత, రైతుల అప్పుల గురించి వివరించారు. అయినప్పటికి దానిని గురించి ప్రస్తావించడం జరుగలేదు.

శ్రీ వంకా సత్యనారాయణ :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి వివరణ అయిన తరువాత అది threat లా కనబడుతోంది.—ఎందుకంటే announce చేయండి—Central Pay Commission ఇస్తానన్నది.

*Sri K. Brahmananda Reddy.*—No, no. Certainly I am protesting against it. I am trying to impress upon him and on others also to see that the employees appreciate the difficulties and take it I want them to take it. I am not trying to give a threat at all Don't try to confuse.

శ్రీ వంకా సత్యనారాయణ :—అయితే చాల సౌమ్యంగా చెప్పారు. Central Government Pay Commission ఇవ్వబోతున్నదీ మేము ఇస్తామని అది accept చేస్తామని, announce చేయండి, తరువాత ఆలోచించవచ్చు.

గోదావరి బెరేజి గురించి రైతాంగం ముందుకు వచ్చి పే చేస్తామని చెప్పారు. కాని ఇక్కడ వార్త చెప్పడంలో ఉభయ గోదావరి రైతులు ముందుకు వస్తామన్నారు, ఇక్కడ కూడ వస్తే బాగుంటుందని సూచించారు గాని అసలు అది mention చేయులేదు. బెరేజు ఈ సంవత్సరం ప్రారంభిస్తారా లేదా దాని కోసం రైతాంగం ముందుకు వచ్చింది, ప్రభుత్వమే రాలేదు. ఇప్పుడు గోదావరి మేటలు వేసుకు వచ్చింది; Scarcity of water ఉభయ గోదావరి జిల్లాల డెల్టాకు వచ్చింది అన్నమాట. ఈ సంవత్సరం బెరేజి నిర్మాణం కోసం ప్రభుత్వం, మిత్రాకమిటీ రిపోర్టు ప్రకారం, సెంట్రల్ గవర్నమెంటు aid, మీ aid, రైతాంగం aid తో, పూనుకొంటుందా— అనేది స్పెసిఫిక్‌గా మంత్రిగారు చెప్పాలి. ఇది non-plan లో accept చేసిన విషయం. ప్లానులో అయినా చేర్చండి. ఏమి చేస్తున్నారో స్పష్టంగా చెప్పకుండ ఉంటే గాలికి కొట్టుకు పోతుంది, నీరుకూడ ఉండదు, ప్రమాద పరిస్థితికి వస్తుందని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను.

శ్రీ డి. సీతారామయ్య :—అధ్యక్షా, రాయలసీమ కరువు గురించిపూర్తిగా మరిచి పోయినట్లున్నది. మంత్రిగారి బడ్జెటు ఉపన్యాసంలో అవైఖరి ప్రదర్శించారు. రాయలసీమలో ఎంతో కరువు వ్యాపించి యుండె. దానిని గురించి ఎంతోమంది సభ్యులు మాట్లాడినప్పటికీ దానికి ఎలాంటి సమాధానం ఇవ్వకుండ, తక్షణం చేయవలసిన కార్యక్రమాలేమిటో దీర్ఘ కాలకార్యక్రమా లేమిటో తెలియజేయకుండా వుండటం శోచనీయం. డిటెన్యూస్ విషయంలో కూడా ఏమి తెలియలేదు. D. I. R. రూల్సు సడలిస్తూ సెంట్రల్ గవర్నమెంటు ఇదివరకే ప్రకటన చేసింది. దానిని గురించి ప్రభుత్వ వైఖరి తెలియ జేయకుండ కమ్యూనిస్టు డిటిన్యూస్‌ను విడుదల చేసే విషయంలో ఏమీ చెప్పకుండ ఉండటం సరైనదికాదు. I want the Government to reply to these points.

శ్రీ పి. రాజగోపాల్ నాయుడు :—ఖాదీ బోర్డులో 100 మందిని తీసేస్తున్నామని నోటీసు ఇచ్చారు. మంత్రిగారు ఇంటర్‌ఫియర్ కావాలని కోరారు.

شری ۔یم ۔ یم ۔ ھاشم ۔ میں نے کل اپنی تقریر میں اس بات پر توجه دلائی تهی که بہت سے ضعیف لوگ ایسے ھیں جنکے وظیفه کے متعلق تمام فارمیالیٹیز کمپلیٹ ھو گئی ھیں ۔ ان کولیٹرس بهی آچکے ھیں که وظیفه منظور ھوچکا ھے مگر اب تک رقم نہیں ملی اس لئے اون کے بارے میں براہ کرم اطلاع دیجا ئے ۔

శ్రీ ఎన్. ప్రసాదరావు :—ఈ 4 కోట్ల 30 లక్షలు అదనంగా ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించింది; వారు వప్పుకోలేదని చెబుతున్నారు. ఇది అడిషనల్‌గా ఇచ్చేది అనే ఇంప్రెషన్ ఆర్థిక మంత్రిగారు గాని ముఖ్యమంత్రిగారుగాని, చెప్పిన దానిలో ఉన్నది. కాని 4వ ఫైనాన్సు కమీషన్ చెప్పిన ప్రకారం 6·8 కోట్లు ఇదివరకే వారు అంగీకరించారు. ఇదివరకు అందచేసింది కలిపితే రెండు మూడు కోట్లకంటే ఎక్కువ కాదని నిన్నకూడ చెప్పాము. ఈ స్కేల్సు ప్రకారం చూచినా దాదాపు అదే కనబడుతోంది. దాదాపు వారు చెప్పిన దానినే గవర్నమెంటు ఇచ్చింది తప్ప అదనంగా ఇవ్వడం అనేది మన ఫైనాన్సెస్‌ను adverse గా effect చేసే పొజిషన్ కనబడుటలేదు. అందు వల్ల more reasonable గా ఆలోచించి వారి డిమాండ్ ఎందుకు మీట్‌కాకూడదు ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—ప్రసాదరావుగారు నిన్నకూడ వారి ఉపన్యాసంలో అదే పొరపాటు చేశారు. రెండుకోట్లు అని వారి ఎస్టిమేట్ ఎక్కడిదో అది పొరపాటని మనవిచేస్తున్నాను. 6·8 కోట్లు ప్రొపెసర్ కార్వే అసెస్‌చేసి అది అవుతుందని తేల్చినటువంటిది. ఇదివరలో ఇవ్వబడింది. $1\frac{1}{2}$ కోట్లు, మిగిలినది ఇప్పుడు $4\frac{1}{2}$ కోట్లు ఇస్తున్నామనికాదు; ముఖ్యమంత్రిగారు కూడ clarify చేసినట్లు ఇది అడిషనల్‌గా State resources నుంచి ఇస్తున్నటు వంటిది అనేమాట మళ్లీ స్పష్ట పరుస్తున్నాను.

గోదావరి బెరేజి గురించి డిటైల్సు ఎస్టిమేట్సు తయారవుతున్నవి. సెంట్రల్ వాటర్ కమీషన్ వారు క్లియర్ చేయాలి. మొదలు పెడతారా లేదా అనేది లేదు. మొదలు పెట్టకుండా ఉండాలనే ప్రశ్నేలేదు. ఈ ప్రొసీజర్సు అన్ని కంప్లీట్ చేసుకొనవలసియున్నదనేది గుర్తించాలని మనవిచేస్తున్నాను.

పోచంపాడు ప్రాజెక్టు గురించి నేను చెప్పాను. రెండు డివిజన్సు 1 డిసెంబరు 65 న disband అయినవి. ఎన్నిమిదింటిలో ఇప్పుడు ఆరున్నవి. పని జరుగుతోంది. ఇప్పుడు ఇచ్చిన 1 కోటి 20 లక్షలకన్న అదనంగా ఖర్చు పెట్టగలుగుతారు. మన అవసరాలనుబట్టి అదనంగా డబ్బు ఇచ్చి నప్పుడు అడిషనల్ డివిజన్సు పెట్టడానికి వీలుంటుంది.

Contingency staff అనేది పంచాయితీరాజ్‌లో ఉన్నదివారివద్ద ఆ problem ఉన్నది. ఇప్పుడు ఈసమస్యలో దానిని link చేయడం సాధ్యంగాదు.

రాయలసీమ కరువు రిలీఫ్‌వర్క్సు గురించి దీని తరువాత వెంటనే Food and Agriculture Demands వస్తున్నవి. అప్పుడు వివరంగా చూడవచ్చును. ఇప్పుడు నావద్ద వివరాలు వున్నవి. గుంతకల్ కెనాల్‌కు ఎంత ఇచ్చారు? 10 లక్షలు శాంక్షన్ అయినది $5\frac{1}{2}$ లక్షలు రిలీజు అయినది. మిగతా డబ్బు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నది. రాయలసీమ గురించి నిర్లక్ష్యం చేయడంకాదు. ఇప్పుడు టైము లేక చెప్పలేదు. ప్లాను అసిస్టెన్సు విషయంలో గోపాలకృష్ణయ్యగారు చెప్పారు. 79.6 కోట్లకు ప్లాను మొదటి సంవత్సరంలో 50 కోట్లు ఇచ్చారు. ఇదే proportion ఉంటుందని అంటే ఇదే ఉంటే నాలుగవ ప్లాను తేలినట్లే, కాని నాలుగవ ప్లాను తేల్చే పరిస్థితి రాలేదు; టైము పట్టుతుంది; పోస్టు పోన్ చేశారు. Pattern of assistance ఎట్లా ఉంటుందో తేలాలి. ఇది 1st year of 4th plan. మిగతా 4 years ఎట్లా ఉండాలనేది దీర్ఘంగా National Development Council ఆలోచిస్తారు.

Backward classes గురించి లచ్చన్నగారు అడిగారు. నేను స్థూలంగా చెప్పాను. సోషల్ వెల్‌ఫేర్ డిమాండు వచ్చినప్పుడు ఆ details పంపిస్తే ఆ మినిస్టరుగారు సమాధానం ఇస్తారు.

ఖాదీబోర్డు గురించి నిన్న రాజా గోపాల్‌నాయుడుగారు నాకు ఒక కాగితం ఇచ్చారు. Examine చేయించాలి; చేసి ఏమి చేయడానికి వీలుంటుందో చూస్తాము.

Old age pension గురించి irregularities ఉంటే పరిశీలనచేసి డిపార్టు మెంటువారు డబ్బు రిలీజు చేస్తున్నారు. ఇర్రెగ్యులారిటీస్ లేకుండ వుండే కేసెలో Director of Social Welfare వెంటనే చర్య తీసుకుంటారు.

అచ్చన్నగారు అడిగిన లేవీ వసూలు విషయమై Food Minister ఆ డిమాండులో చెబుతారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— N.G.Os. అంగీకరించినట్లయితే 4 కోట్ల 30లక్షల మేరకు ఇవ్వడానికి వీలు వుంటుందని చెప్పారు. వారు అడిగింది ఎంత? దీనికి దానికీవార ఎంత ఉంటుంది?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—వారు మొత్తము అన్నది ఇస్తే 6 కోట్ల 80 లక్షలివ్వాలి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—ఇంతేనా;

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఇంతే, ఏముంది ? (నవ్వు).

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—N.G.Os. నోటుగురించి అడుగుతున్నారుగదా? ఏమైనా సబ్సిడిస్ ఇచ్చే ఏర్పాటు ఉన్నదా ?

*Sri K. Brahmananda Reddy.*—That is one of the alternative schemes we have got to consider.

[The House then adjourned till Half-past Eight of the clock on Saturday the 5th March 1966.]